Pubilshed from Kadapa

PRGI NO : APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కడప KADAPA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 167 Issue No : 167 | గురువారం Thursday | ఏప్రిల్ 16, 2026 16 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## కన్యాకుమారి రోడ్ షోలో పాల్గొన్న మోడీ

కన్యాకుమారి : ఏప్రిల్ 23న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగున్నాయి. ఈ నేపథ్యంలో కన్యాకుమారి జిల్లాలో నాగర్‌కోయిల్‌లో బుధవారం జరిగిన రోడ్ షోలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఆయన వెంట తమిళనాడు బిజెపి అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్, ఎఐఎడిఎంకె ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి కె. పళనిస్వామి ఉన్నారు. ఈ సందర్భంగా నాగర్‌కోయిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మోడీ నివాళు లర్పించారు.




## టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : టిడిపి కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మంత్రి లోకేష్ ను తెలుగుదేశం పార్టీ ప్రకటించింది. టిడిపి ఎపి అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ కొనసాగనున్నారు. పొలిటిబ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను ఈ మేరకు పార్టీ ప్రకటించింది.

## గొడ్డలి పార్టీకి ఆకలి గోడు పట్టలేదు

ప్రజాభూమి ప్రతినిధి, ధరణికోట, : పేదల ఆకలి తీరిస్తేనే అభివృద్ధి సాధించినట్టు విశ్వసిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎంత అభివృద్ధి సాధించినా పేదలకు పట్టెడన్నం లేకపోతే అది వృధా అని ఆయన వ్యాఖ్యానించారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా అన్నార్తుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసినట్టు వివరించారు. పలనాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం, ధరణికోటలో కార్మికులతో కలిసి సీఎం చంద్రబాబు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు.



### ఆకలి తీరితేనే నిజమైన అభివృద్ధి

- అన్నార్తులకు అండగా అన్న క్యాంటీన్లు
- ఆహార భద్రత కోసమే ప్రజా ప్రభుత్వం కృషి
- ధరణికోటలో అన్న క్యాంటీన్ ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 62 క్యాంటీన్ల ప్రారంభం
- రాష్ట్రంలో 269కి చేరిన అన్న క్యాంటీన్లు

ధరణికోటలో ఏర్పాటు చేసిన రూరల్ అన్న క్యాంటీన్ ప్రారంభించిన అనంతరం రూ.5 వెచ్చించి టోకెన్ కొనుగోలు చేసిన ముఖ్యమంత్రి కార్మికులతో కలిసి భోజనం చేశారు. అంతకముందు క్యాంటీన్‌కు వచ్చిన పేదలు, కార్మికులకు ఆయన స్వయంగా భోజనం వడ్డించారు. లబ్ధిదారులతో ముచ్చటిస్తూ అన్న క్యాంటీన్‌లోనే సీఎం ఆహారాన్ని తీసుకున్నారు.

2 పేజీలో..



## కాల్పుల విరమణ గడువు పొడిగించే ఛాన్స్ లేదు



- శాశ్వతమైన ఒప్పందం వైపే మొగ్గు చూపుతున్నాం
- ట్రంప్ మరోమారు కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో కొనసాగుతున్న కాల్పుల విరమణను పొడిగించే ఆలోచన తనకు లేదని.. శాశ్వతమైన ఒప్పందం వైపే తాము మొగ్గు చూపుతున్నామని అన్నారు. టెహ్రాన్‌తో చర్చలు కొనసాగుతున్నప్పటికీ.. కాల్పుల విరమణను పునరుద్ధరించకుండానే అవి ముగిసే అవకాశముందని తెలిపారు. చర్చలు ఏవిధంగా ముగిసినప్పటికీ ఇరాన్‌తో ఒప్పందం కుదిరితేనే అందరికీ మంచిదన్నారు.

2 లో..

## కళ్లు మూసుకొని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోంది.. దేవుడు అన్ని చూస్తున్నాడు.. కళ్లు మూసుకుని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది " అని వైసిపి అధినేత వైఎస్.జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నెల్లూరు జిల్లా పర్యటనలో భాగంగా జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌ను వైఎస్ జగన్ పరిశీలించారు.

- రాష్ట్రంలో ప్రస్తుతం పాలన అన్యాయంగా సాగుతోంది
- వైసిపి అధినేత వైఎస్.జగన్



స్థానిక మత్స్యకారులతో ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ ... తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే మత్స్యకారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం హయాంలో రూ.26 వేల కోట్లతో పోర్టుల అభివృద్ధికి అనేక

- మిగతా 2లో..



## బంగ్లా పౌరుల పడవ మునక

### 250 మంది గల్లంతు..ముమ్మర గాలింపు

ప్రజాభూమి ప్రతినిధి, ఢాకా : అండమాన్ తీర సముద్రంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. రోహింగ్యా శరణార్థులు, బంగ్లాదేశ్ పౌరులతో వెళ్తోన్న ఓ పడవ మునిగిపోయింది. ఘటనలో దాదాపు 250 మంది గల్లంతయ్యారు. వారి కోసం సముద్రంలో ముమ్మరంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. గల్లంతైన వారిలో చిన్నారులు కూడా ఉన్నారు. ఈ ప్రమాదంపై ఐక్యరాజ్యసమితి శరణార్థుల హైకమిషనర్, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ సంయుక్త ప్రకటన విడుదల చేసింది. ఈ పడవ దక్షిణ బంగ్లాదేశ్ లో టేక్‌నాఫ్ ప్రాంతం నుంచి బయల్దేరినట్లు ఈ ప్రకటనలో ఐరాస అధికారులు పేర్కొన్నారు.

2 పేజీలో..

## డీలిమిటేషన్ పై సవరణను వ్యతిరేకిస్తూ నల్లజెండాలు ఎగరవేయాలి

### స్టాలిన్ పిలుపు

చెన్నై : నియోజకవర్గాల పునర్విభజనపై ప్రతిపాదిత సవరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన తెలియజేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం రాష్ట్రంలోని ప్రతి ఇంటిలో, బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు నల్ల జెండాలను ఎగరవేయాలని కోరారు. ఈ సవరణను -నల్ల చట్టం', -కుట్ర'గా ఆయన అభివర్ణించారు. "పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నల్ల చట్టాన్ని వ్యతిరేకిస్తూ ఇళ్లలో, బహిరంగ ప్రదేశాల్లో నల్ల జెండాలను ఎగరవేస్తాము.

- మిగతా 2లో..





## ఇంట్లో భారీ పేలుడు

### నలుగురు మృతి

ప్రజాభూమి ప్రతినిధి, కదిరి : శ్రీ సత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మర వాండ్లపల్లిలో బుధవారం భారీ పేలుడు జరిగింది. ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్లు పేలడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు.

2 లో..

## ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి

- నీటి భద్రత కోసం జలధార యాక్షన్ ప్లాన్
- పోలవరం నీటి వినియోగంపై ముందే ప్రణాళిక
- నేరడి బ్యారేజ్, చింతలపూడి మెయిన్ కెనాల్‌కు త్వరలో టెండర్లు
- జూన్ చివరి కల్లా వెలిగొండ స్టేజ్ 1 పనులు పూర్తి కావాలి
- జల వనరుల శాఖ పై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: పోలవరం ప్రాజెక్టు పూర్తి కాగానే గోదావరి జలాలను కుడి, ఎడమ కాలువల ద్వారా తరలించి వాటిని ఏయే అవసరాలకు, ఎంత మేర వినియోగించుకోవాలనే దానిపై ఓ నిర్దుష్టమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కుడి, ఎడమ ప్రధాన కాలువలకు అనుసంధానంగా ఉన్న రిజర్వాయర్లు, చెరువులు నింపేలా ప్రణాళిక చేయాలని సీఎం సూచించారు.



రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై క్యాంపు కార్యాలయంలో జల వనరుల శాఖ అధికారులతో బుధవారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం ప్రాజెక్టు పనులతో పాటు...వెలిగొండ, హంద్రీనీవా సుజల స్రవంతి, పోలవరం- నల్లమల సాగర్ లింక్, చింతలపూడి ఎత్తిపోతల పథకం, వరికెపూడిశిల, ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో భూగర్భజలాల పెంపు, జల ధార, జల హారతి కార్యక్రమాలపైనా సమీక్షించారు.

2 లో

## ఇరాన్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది

### ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్

టెహ్రాన్ : ఇరాన్‌ను బలవంతంగా లొంగదీసుకోవాలని చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది అని బుధవారం ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియన్ హెచ్చరించారు. తాజాగా పాకిస్తాన్‌లో జరిగిన శాంతి చర్చలు విఫలమవ్వడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆగ్రహావేశంతో హార్మూజ్ జలసంధిని దిగ్బంధిస్తామని ప్రకటించాడు. అనుకున్నట్టుగానే ఇరాన్ పోర్టులకి వెళ్లే నౌకల్ని అమెరికా సైన్యం అడ్డుకుంది. ఈ తాజా పరిణామాలపై ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ స్పందించారు. ఇరాన్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుందని ఆయన హెచ్చరించారు.

2 పేజీలో..



'మేము నిర్మాణాత్మక చర్చలకే ప్రాధాన్యత ఇస్తాము. ఇరాన్‌ను లొంగిపోయేలా బలవంతం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది. ప్రజలు అటువంటి విధానాన్ని ఎన్నటికీ అంగీకరించరు. ఇరాన్ యుద్ధాన్ని కోరుకోవడం లేదు అని ఇరాన్ ప్రభుత్వ మీడియా ఐఎస్ఎన్ఎకి ఆయన వెల్లడించారు.

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

- చంద్రబాబుకు షర్మిల బహిరంగ లేఖ
- ఏపీ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోతుందన్న షర్మిల
- డీలిమిటేషన్ ను చంద్రబాబు వ్యతిరేకించాలని విన్నపం
- దీనిపై చర్చించేందుకు ఒకరోజు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పలుడు చేయాలని సూచన



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబుకు మూడు పేజీల బహిరంగ లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 2011 జనాభా లెక్కల ఆధారిత పునర్విభజన

వివరాలు 2లో..

## సంపాదకీయం

# దేశానికి దిశ చూపేలా బిల్లులపై చర్చించాలి !

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై పలు విమర్శలు వస్తున్నాయి. పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ పార్టీలతో పాటు, పౌరసమాజంలోనూ అనుమానాలు ఉన్నాయి. ఈ నెల 16 నుంచి పార్లమెంట్ మూడు రోజుల పాటు ప్రత్యేకంగా సమావేశం కాబోతున్నది. అందువల్ల ఈ విషయంలో అనుమానాలు నివృత్తి చేయాల్సి ఉంది. అనుమానాలు వ్యక్తం చేస్తున్న వారు, ఆందోళనలు చేస్తున్న వారు, విమర్శలు చేస్తున్న వారి అభిప్రయాలకు విలువనివ్వాలి. పార్లమెంట్ వేదికగా సుదీర్ఘంగా చర్చించాలి. విపక్ష, స్వపక్ష నేతలు కూడా పరస్పర వివాదాల జోలికి పోకుండా ప్రజలకు అర్థమయ్యేలా సమగ్రంగా చర్చించాలి. అఖిలపక్ష సమావేశం కన్నా పార్లమెంటులో చర్చించడమే మేలు. ఎందుకంటే ఈ చర్చకు చట్టబద్దత ఉంటుంది. అలాగే సభ్యుల సూచనలు, సలహాలకు విలువ ఉంటుంది. ఎఐ వినియోగం, సాంకేతికత పెరిగిన ప్రస్తుత కాలంలో ఈ విషయాలపై వాటి సాయం కూడా పొందితే మంచిది. పార్లమెంటులో సుదీర్ఘ ఉపన్యాసాలకు తావులేకుండా, పరస్పర విమర్శలకు చోటు లేకుండా ఈ రెండు అంశాలపై సమగ్రంగా చర్చించాలి. దీనివల్ల ప్రజలకు కూడా అవగాహ కలిగేలా ఉండాలి. రాజకీయపార్టీలు స్వార్థ రాజకీయాలను పక్కన పెట్టి, ఈ అంశాలపై ఓ ఏకాభిప్రాయం వచ్చేలా చూడాలి. ఎందుకంటే మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉంది. నిజానికి మొన్నటి సార్వత్రిక ఎన్నికలకు ముందే పార్లమెంట్ ముందుకు వచ్చింది. అప్పడే ఇది చట్టంగా మారివుంటే బాగుండేది. కొత్తగా జనాభా లెక్కల తరవాత దీనిని అమలు చేస్తామని గతంలో బిల్లు ప్రవేశ పెట్టినప్పడు ప్రభుత్వం చెప్పింది. ఇప్పడు 2011 జనాభా లెక్కల ప్రకారం అమలు చేస్తే అన్యాయం చేసినట్లు అవుతుంది. 2029లో సార్వత్రిక ఎన్నికలు జరిగితే ప్రజాస్వామ్యం మరింతగా వికసిస్తుందని, బలోపేతం అవుతుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో మహిళలు ఎప్పడైతే క్రియాశీలంగా వ్యవహరిస్తారో అప్పడు వికసిత్ భారత్ దిశగా ప్రయాణం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళా రిజర్వేషన్ల చట్టాన్ని 2029 ఎన్నికల నుంచి అమలు చేసేందుకు 16వ తేదీ నుంచి 3 రోజులపాటు జరిగే పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో సవరణలను చేపట్టనున్న నేపథ్యంలో దేశంలోని మహిళలకు ప్రధాని ప్రత్యేకంగా లేఖ రాశారు. నిజానికి ఇప్పటికే మహిళల రిజర్వేషన్లు అమలు జరిగివుండాల్సింది. అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నందున చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యం పెరగాల్సిందే. చట్టసభల్లో వారి వాణి బలంగా వినిపిస్తే ప్రజాసామ్యం మరింత బలోపేతం అవుతుంది. అయితే లోక్‌సభ సీట్లు పెరిగితేనే మహిళల రిజర్వేషన్లు అమలు సులువవుతందని ప్రభుత్వ వాదనగా ఉంది. మహిళలకు చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి వీలుగా ఇప్పడున్న లోక్‌సభ స్థానాల గరిష్ఠ సంఖ్య 550ని గరిష్ఠంగా 850 వరకూ పెంచాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2027 జనాభా లెక్కల నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అందుకు సంబంధించి లెక్కలు వెలువడటానికి ఆలస్యమవుతుందన్న ఉద్దేశంతోనే ముందస్తుగా ఈ రాజ్యాంగ సవరణ బిల్లులను తీసుకొస్తున్నట్లు కేంద ప్రభుత్వం పేర్కొంది. దాని ప్రకారం వెళ్తే ప్రజాస్వామ్య పక్రియలో మహిళా భాగస్వామ్యం పెంచడంలో జాప్యం జరుగుతుందని అభిప్రాయపడింది. కేంద్ర ప్రభుత్వం ఏ జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనేదీ ఈ బిల్లులో చెప్పలేదు. అయితే డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదించిన బిల్లులో ఆ కమిషన్ ఏర్పాటయ్యే నాటికి అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గాలను పునర్విభజించనున్నట్లు పేర్కొంది. అంటే దాని ప్రకారం ప్రస్తుతం అందుబాటు లో ఉన్న తాజా జనాభా లెక్కలు 2011వే కాబట్టి వాటి ప్రాతిపదికనే నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశముంది. 850 సీట్లను ఏ ప్రాతిపదికన పెంచబోయేదీ ఈ బిల్లులో స్పష్టత ఇవ్వకున్నా పార్లమెంటులో చర్చ సందర్భంగా ప్రభుత్వం చెప్పే అవకాశం ఉంది. అప్పడు అన్ని రాష్ట్రాల్లో స్థానాలను 50శాతం పెంచుతామని చెబితే ఏయే రాష్ట్రాల్లో అసెంబ్లీ, పార్లమెంటు సీట్లు ఎన్ని పెరుగుతాయన్న దానిపై స్పష్టత వస్తుంది. ఆ రాష్ట్రాలకు వచ్చిన సీట్లను అంతర్గతంగా పునర్విభజించుకోవడానికి 2011 జనాభా లెక్కలు పనికొస్తాయి. అలా కాకుండా దేశం మొత్తాన్ని యూనిట్‌గా తీసుకొని 2011 జనాభా లెక్కల ఆధారంగానే పునర్విభజన చేపట్టాలని నిర్ణయిస్తే డీలిమిటేషన్ కమిషన్ అంతిమంగా నివేదిక ఇచ్చేంత వరకూ ఏ రాష్ట్రం లో ఎన్ని సీట్లు పెరుగుతాయన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కమిషన్‌కు సహాయ పడటానికి ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని నియమిస్తారు. ఇందులో ఐదుగురు ఎంపీలు, ఐదుగురు ఎమ్మెల్యేలుంటారు. లోక్‌సభ సభ్యులను లోక్‌సభ స్పీకర్, ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ నామినేట్ చేస్తారు. నియోజకవర్గాల పునర్విభజన కోసం రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్, సర్వేయర్ జనరల్ ఆఫ్ ఇండియా, వారి నామినీలను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, భౌగోళిక పరిస్థితులపై అవగాహన ఉన్న నిపుణులను, ఇతరత్రా అవసరమైన వారిని పిలిచి మాట్లాడే అధికారం ఈ కమిషన్‌కు ఉంటుంది. కమిషన్ సభ్యుల్లో భిన్నాభిప్రాయాలు ఏర్పడితే మెజారిటీ సభ్యుల అభిప్రాయం చెల్లుబాటవుతుంది. డీలిమిటేషన్ బిల్లులో ఈ కమిషన్ ఏర్పాటు కావడానికి ముందు అందుబాటులో ఉన్న తాజా జనాభా లెక్కల ప్రకారం నియోజక వర్గాల పునర్విభజన జరుగుతుందని చెప్పింది తప్పితే స్పష్టంగా ఫలానా జనాభా లెక్కల ప్రాతిపదికన అని చెప్పలేదు. 2027 జనాభా లెక్కల సేకరణ జరుగుతున్న తరుణంలో 2011 జనాభా లెక్కలను ఎలా ప్రాతిపదికగా తీసుకుంటారని ప్రతిపక్షాలు ప్రశ్నించే వీలుండటంతో ఆ దాడి నుంచి తప్పించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం తెలివిగా కమిషన్ ఏర్పాటయ్యే నాటికి ముందున్న జనాభా లెక్కల ప్రకారం ఈ కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పినట్లు కనిపిస్తోంది. అయితే ఇవన్నీ ఓక పజిల్‌లలాగా కనిపిస్తున్నాయి. అందువల్ల పార్లమెంట్ చర్చకు విలువ ఉంటుంది. అఖిలపక్షం కన్నా పార్లమెంటులో చేస చర్చలకే ప్రాధాన్యం ఉంటుంది. విపక్షాలకు ఉన్న అనుమానాలను తీర్చాల్సిన బాధ్యత అధికార పక్షానిది. అనుమానాలను సహేతుకంగా ప్రస్తావించడం ద్వారా విపక్షాలు తమవంతుగా కృషి చేయాలి. అప్పడే ఈ రెండు బిల్లులపై సమగ్ర చర్చకు అవకాశం ఉంటుంది.

## ప్రతి నీటి బొట్టు ఒడిసి పట్టాలి

మొదటి పేజీ తరువాయి

ఉత్తరాంధ్ర ప్రాజెక్టులైన తారక రామ, మహేంద్ర తనయ, తోటపల్లి బ్యారేజ్, మద్దువలస, జంఝావతి, హీరమండలం లిఫ్ట్ పనుల్లో వేగం పెంచాలని సీఎం సూచించారు. డిసెంబర్ నాటికి వంశధార–నాగావళి అనుసంధానం, జూలై నాటికి నాగావళి–చంపావతి అనుసంధానం పూర్తి చేయాలన్నారు. శ్రీకాకుళం జిల్లా వంశధార నదిపై నిర్మించ తలపెట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు నేరడి బ్యారేజ్‌కు అడ్డంకులు తొలగడంతో త్వరితగతిన టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు.

**పర్యాటక కేంద్రంగా పోలవరం ప్రాజెక్టు :** పోలవరం ప్రాజెక్టును ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని... హోటల్స్, షాపింగ్ ఏరియా ఉండాలని సీఎం అన్నారు. ప్రాజెక్టు సమీప ప్రాంతాల సుందరీకరణకు సంబంధించిన డిజైన్లను సీఎం పరిశీలించారు. పోలవరం–పాపికొండలు–భద్రాచలం వరకు బోటింగ్ సౌకర్యం కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. వాటర్, రాక్, ఫారెస్ట్, స్పోర్ట్స్ థీమ్‌తో పర్యాటకుల్ని ఆకట్టుకోవాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించేలా పనుల్లో వేగం పెంచాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రాజెక్టులో భాగమైన ఈసీఆర్ఎఫ్ డ్యామ్ గ్యాప్ 1, 2 పనులను వచ్చే ఏడాది మార్చి లోగా పూర్తి చేయాలని నిర్దేశించారు. ట్విన్ టన్నెల్స్ లైనింగ్ పనులు 77 శాతం, అప్రోచ్ చానల్ ఎర్త్ వర్క్ పనులు 98 శాతం, హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 71 శాతం, ఇరిగేషన్ టన్నెల్ తవ్వకాలు పూర్తి అయ్యాయని, లైనింగ్ 76 శాతం పూర్తి చేసినట్టు అధికారులు తెలిపారు. కేఎల్ బండ్ ఎర్త్ వర్క్, ఎంబార్క్‌మెంట్ రెండూ 89 శాతం మేర పూర్తి అయ్యిందని.. ఏడాది జూన్ కల్లా అన్ని పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఆర్ అండ్ ఆర్ కి సంబంధించి 95 కాలనీలకు గాను 26 పూర్తి అయ్యాయని, మిగిలిన వాటిలో 49 కాలనీలు ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి, మరో 20 కాలనీలు 2027 ఏప్రిల్ నాటికి పూర్తి కానున్నాయని చెప్పారు. తొలిదశలో 38,060 నిర్వాసిత కుటుంబాలకు గాను, ఇప్పటివరకు 16,763 కుటుంబాలను తరలించినట్టు అధికారులు వివరించారు. ఈ ఏడాది ఆగస్ట్ నాటికి 8,518 కుటుంబాలు, 2027 మార్చి నాటికి 12,779 కుటుంబాల తరలింపు పూర్తి కావాలని సీఎం సూచించారు. ఇప్పటివరకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి రూ.27,089 కోట్లు వ్యయం కాగా, మరో రూ.5,108 కోట్లతో సివిల్, ఆర్ అండ్ ఆర్ పనులు పూర్తి కానున్నాయి.

**శరవేగంగా వెలిగొండ స్టేజ్ 1 పనులు :** వెలిగొండ స్టేజ్ 1కు సంబంధించి హెడ్ రెగ్యులేటర్ కాంక్రీట్ పనులు 74 శాతం, టన్నెల్ 2 బెంచింగ్ 94 శాతం, లైనింగ్ 66 శాతం, ఫీడర్ కెనాల్ రిటైనింగ్ వాల్ కాంక్రీట్ 84 శాతం, లైనింగ్ 8 శాతం పూర్తయ్యాయి. తీగ లేరు కెనాల్ హెడ్ రెగ్యులేటర్ గేట్లు, ఈస్టర్న్ మెయిన్ కెనాల్ హెడ్ రెగ్యులేటర్, డైవర్షన్ రోడ్ పనులు పురోగతిలో ఉన్నాయి. మొత్తం వెలిగొండ పనులు జూన్ చివరి కల్లా పూర్తి చేయాలని లక్ష్యం కాగా, దీనికి రూ.2,042 కోట్లు వ్యయం కానుంది. మల్యాల ఎత్తిపోతల ద్వారా 52 టీఎంసీల శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను ఇప్పటివరకు రాయలసీమకు తరలించినట్టు అధికారులు సీఎంకు తెలిపారు. హంద్రీ నీవా ఫేజ్ 1 కెనాల్ విస్తరణ పనులు 92 శాతం పూర్తికాగా, ఫేజ్ 2 లింకింగ్ కుప్పం, పుంగనూరు కెనాల్స్ 85 శాతం పూర్తయ్యాయి. 618 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు గాను 432 ట్యాంకులను పూర్తిగా నింపగా, 98 ట్యాంకులు పాక్షికంగా నింపినట్టు వివరించారు. మెయిన్ కెనాల్ బ్యాలెన్స్ వర్క్స్ 400.50 కి.మీ నుంచి 490 కి.మీ వరకు ఉంది. వీటి కోసం రూ.577.77 కోట్లు అవసరం కాగా, 490 కి.మీ. నుంచి 554.17 కి.మీ. నీవా బ్రాంచ్ కెనాల్ పనులకు 310.44 కోట్లు అవసరం కానున్నాయి. నీవా బ్రాంచ్ కెనాల్ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా రూ.126.06 కోట్లతో మూల పల్లి ట్యాంక్‌తో పాటు మరో 4 ట్యంకులు, కళ్యాణి డ్యామ్‌కు నీటిని తరలించాల్సి ఉంది. దీనికీ ఏజెన్సీతో ఒప్పందం పూర్తయిందని అధికారులు వివరించారు.

**పోలవరం – నల్లమల సాగర్ లింక్ :** 200 టీఎంసీల గోదావరి వరద నీటిని బొల్లాపల్లి రిజర్వాయర్, నల్లమల సాగర్‌కు తరలించేందుకు రూ.58,700 కోట్లు ఖర్చు కానుందని, దీనికి సంబంధించి సీడబ్ల్యూసీ నుంచి డీపీఆర్ కు అక్టోబర్ 31 కల్లా ఆమోదం లభిస్తుందని అధికారులు తెలిపారు. అటవీ, పర్యావరణ అనుమతులు ఆర్ అండ్ ఆర్ క్లియరెన్స్ సెప్టెంబర్ 30కి పూర్తి కానున్నాయని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. చింతలపూడి లిఫ్ట్‌కు పర్యావరణ అనుమతులు వచ్చాయని, ఈ ప్రాజెక్టుకు రూ.8,075 కోట్ల వ్యయం కానుందని అంచనాలను అధికారులు ముఖ్యమంత్రి ముందుంచారు. ప్రాజెక్టు ప్రధాన కాలువ పనులు చేపట్టి, 2027 జూన్‌కు పూర్తి చేయాల్సి ఉండగా, దీనికి రూ.2,042 కోట్లు అవసరం కానున్నాయి. ప్రధాన కాలువకు అవసరమైన 910 ఎకరాల భూసేకరణకు ప్రభుత్వం రూ.152 కోట్లను కేటాయించింది. అటు వరికెపుడిశెల ఎత్తిపోతల పథకానికి రూ.3,278 కోట్లు ఖర్చు కానుందని, దీని ద్వారా 84,500 ఎకరాలకు సాగునీరు అందించవచ్చని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

**పెరిగిన భూగర్భ జలాలు :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చేపట్టిన చర్యలతో రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగాయి. ఏప్రిల్ 1 నాటికి భూగర్భ జలాలు 625 టీఎంసీల అందుబాటులో ఉన్నాయి. గత ఏడాది కంటే ఈ ఏడాది 12 టీఎంసీల నీరు అదనంగా ఉంది. మొత్తంగా 5,697 గ్రామాల్లో 8 మీటర్‌లకు పైగా భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయి. గ్రౌండ్ వాటర్ 2025 ఏప్రిల్‌కు ఏపీలో 9.47 మీటర్లు ఉండగా కోస్తాంధ్రలో 8.88 మీటర్లు, సీమలో 10.94 మీటర్లు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్‌కు ఆంధ్రప్రదేశ్‌లో 8.68 శాతం ఉండగా, కోస్తాంధ్రలో 8.39 మీటర్లు, రాయలసీమలో 9.41 మీటర్లు ఉన్నాయి. మొత్తంగా గత ఏడాదితో ఏప్రిల్‌తో పోలిస్తే ఈ ఏప్రిల్ నాటికి 0.79 మీటర్ల మేరకు భూగర్భ జలాలు పెరిగాయి. రాష్ట్రంలో జలధార -- జల హారతి 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 13,138 గ్రామాల్లో లక్ష్యం నిర్దేశించుకోగా... 2,664 గ్రామాల్లో కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ గ్రామాల్లో చేపట్టాల్సిన 3,591 పనులను గుర్తించారు. రాష్ట్రంలో మొత్తం 1,002 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు గాను...గత ప్రభుత్వంలో నిర్వహణ లేని కారణంగా 244 పథకాలు పూర్తిగా నిర్వీర్యం అయ్యాయని, మిగిలిన 758 ఎత్తిపోతల పథకాలను థర్డ్ పార్టీ ద్వారా 5 ఏళ్ల పాటు నిర్వహించడానికి రూ.1637.66 కోట్లు ఖర్చు కానుందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనికి సంబంధించి త్వరలోనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్, జల వనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### డీలిమిటేషన్ పై సవరణను వ్యతిరేకిస్తూ

## నల్లజెండాలు ఎగరవేయాలి

భారతదేశాన్ని తిరోగమన దిశగా నడిపిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా నల్లజెండాలు ఎగరవేయండి" అని అన్నారు. పార్టీ ఎంపిలు, జిల్లా కార్యదర్శులతో బుధవారం నిర్వహించిన అత్యవసర సమావేశంలో స్టాలిన్ మాట్లాడారు. ఏప్రిల్ 23న జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు తమిళనాడు, ఢిల్లీల మధ్య పోరేనన్న తన వాదనను బిజెపి రుజువుచేస్తోందని మండిపడ్డారు. తమ ప్రకటనలోని వాస్తవాన్ని బిజెపి గ్రహించిందని, తమిళనాడు అభివృద్ధి చెందడాన్ని గాని, పార్లమెంటులో తమిళనాడు ప్రతినిధుల గొంతుకను వినిపించడాన్ని గానీ బిజెపి కోరుకోవడం లేదని అన్నారు. ఈ కుట్రకు రూపమిచ్చేందుకే సవరణను ప్రవేశపెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుట్రను చట్టంగా తామెలా అంగీకరించగలమని కేంద్రాన్ని ప్రశ్నించారు. డీలిమిటేషన్ కేవలం జనాభా ఆధారంగా జరగకూడదని, ఈ నల్ల చట్టాన్ని అమలు చేయకూడదని పునరుద్ఘాటించారు. ఇది ఎనిమిది కోట్ల తమిళుల ఏకైక డిమాండ్ అని అన్నారు. రాజకీయ అడ్డంకులను అధిగమించి, రాష్ట్ర హక్కుల కోసం గళం విప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. –తమిళనాడు పోరాడి గెలుస్తుంది. మనం ఐక్యంగా గెలుద్దాం ' అని అన్నారు. ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలను , అక్కడి ప్రజలను ద్వితీయ శ్రేణి పౌరులస్థాయికి దిగజార్చారని మండిపడ్డారు. జనాభాను నియంత్రించినందుకు ఇది శిక్షా అని ప్రశ్నించారు. తాము దేశ సంక్షేమం, ఐక్యత కోసం నిలబడ్డామని, తమ రాజకీయ హక్కులను లాక్కుంటున్నారని, ఇంతకంటే క్రూరమైనది మరొకటి లేదని అన్నారు. మోడీ ప్రభుత్వ సవరణ ఉత్తర, దక్షిణాది రాష్ట్రాలకు ప్రాతినిధ్యం వహించే ఎంపిల సంఖ్యలో అసమానతను సృష్టిస్తుందని అన్నారు. డీలిమిటేషన్ పేరుతో మోడీ ప్రభుత్వం హద్దులు దాటి, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలకు ద్రోహం చేస్తోందని మండిపడ్డారు. దక్షిణాది రాష్ట్రాల అధికారాలను తగ్గించి, ఉత్తరాది రాష్ట్రాలకు మరింతగా అధికారాన్ని కట్టబెడితే తమిళనాడు రాష్ట్రం చూస్తూ ఊరుకోదని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబం వీధుల్లోకి వచ్చి నిరసన తెలుపుతుందని అన్నారు.

## డీలిమిటేషన్ ఏపీ ప్రయోజనాలను దెబ్బతీస్తుంది

ప్రక్రియ రాష్ట్ర ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీస్తుందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.ప్రస్తుత ప్రతిపాదనల వల్ల ఆంధ్రప్రదేశ్ తన రాజకీయ ప్రభావాన్ని కోల్పోవడమే కాకుండా, వేల కోట్ల రూపాయల ఆర్థిక అవకాశాలను కూడా నష్టపోతుందని షర్మిల హెచ్చరించారు. ఇది రాష్ట్ర భవిష్యత్తుకు పెద్ద ముప్పుగా మారుతుందని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా ఏపీకి అన్యాయం చేసే ఈ డీలిమిటేషన్ ప్రక్రియను ముఖ్యమంత్రిగా చంద్రబాబు బహిరంగంగా, నిస్సంకోచంగా వ్యతిరేకించాలని ఆమె కోరారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పార్టీలకతీతంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25 మంది లోక్‌సభ సభ్యులు, 11 మంది రాజ్యసభ సభ్యులను ఏకతాటిపైకి తీసుకురావాలని సూచించారు. పార్లమెంటులో ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసేలా అందరినీ ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై చర్చించేందుకు అత్యవసరంగా ఒకరోజు ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని షర్మిల కోరారు. డీలిమిటేషన్ ఫ్రేమ్‌వర్క్‌ను తిరస్కరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి, దానిని కేంద్రానికి పంపాలని సూచించారు.

ఇది కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదని, భావితరాల భవితను కాపాడే రాజ్యాంగ బాధ్యతని ఆమె గుర్తు చేశారు. కేంద్రంలో అధికార కూటమిలో భాగస్వామిగా ఉన్న టీడీపీ, రాష్ట్ర హక్కుల కోసం గట్టిగా నిలబడాలని ఈ లేఖ ద్వారా ఆమె విజ్ఞప్తి చేశారు.

## కళ్లు మూసుకొని తెరిచేలోపు మన ప్రభుత్వం వస్తుంది

కార్యక్రమాలు చేపట్టామని గుర్తుచేశారు. రాష్ట్రంలో నాలుగు కొత్త పోర్టులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. 10 ఫిషింగ్ హార్బర్లు, ఆరు ఫిష్ ల్యాండ్ సెంటర్లతో మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేశామన్నారు. అన్ని రకాల అనుమతులతో పోర్టులను ప్రారంభించామని పేర్కొన్నారు. 2024 మార్చి 12న జువ్వలదిన్నెను వర్చువల్‌గా ప్రారంభించామని జగన్ చెప్పారు. 1250 మెకానైజ్డ్ బోట్లు అందించాలని అనుకున్నామని.. మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ బోట్లు మత్స్యకారులకు అందేవే అని చెప్పారు. మచిలీపట్నం, మూలపేట పోర్టుల పనులు కూడా 35 శాతం పూర్తి చేశామని తెలిపారు. కాకినాడ పోర్టు పనులు కూడా వేగవంతం చేశామని అన్నారు. రామాయపట్నం పోర్టు పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని తెలిపారు. ఏపీ ఎకనామిక్ గ్రోత్‌కు ఊతం ఇచ్చేలా ప్రణాళికలు చేశామని వివరించారు. మరి మిగిలిన పనులను కూటమి సర్కార్ ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పూర్తయ్యి రెండేళ్లు అవుతుందని.. ప్రధాని జాతికి అంకితమిచ్చి ఏడాదిన్నరకు పైగా అవుతుందని.. అయినా మత్స్యకారులు ఎందుకు అప్పగించలేదని నిలదీశారు. మత్స్యకారుల గురించి చంద్రాబు ఏనాడూ ఆలోచించలేదని జగన్ విమర్శించారు. మత్స్యకారులకు మేలు చేయకపోగా.. వారి పొట్టపై కంతున్నారని తెలిపారు. జువ్వలదిన్నె నుంచి మత్స్యకారులను తరిమివేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని మండిపడ్డారు. మార్చి 12న మంత్రి లోకేష్ జువ్వలదిన్నెను సందర్శిస్తే.. 16న సీజ్ చేసిన బోట్లు ఎత్తుకెళ్లిపోయారని తెలిపారు. బోట్లు ఎత్తుకెళ్లిన కేసులో ఒక్కరినైనా అరెస్టు చేశారా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్న పెద్దలే దొంగతనం చేశారు కాబట్టే ఎవర్ని అరెస్టు చేయలేదని ఆరోపించారు. కళ్లు మూసి తెరిచేలోగా మూడేళ్లు గడిచిపోతాయని.. ఆ తర్వాత వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని జగన్ తెలిపారు. అధికారంలోకి రాగానే ప్రైవేట్ డిఫెన్స్ కంపెనీని ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. జువ్వలదిన్నె మాత్రమే కాదు 10 ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల సొంతమని తెలిపారు. ఫిషింగ్ హార్బర్లు మత్స్యకారుల హక్కు అని.. హార్బర్లను మత్స్యకారుల నుంచి ఎవరూ తీయలేరని వైఎస్.జగన్ స్పష్టం చేశారు.

### ఇరాన్‌పై బలప్రయోగం చేసే ఏ ప్రయత్నమైనా విఫలమవుతుంది

**కాగా, ఏ అధికారంతో, ఏ నేరానికి పాల్పడి మా దేశంపై దాడి జరిగింది. అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించి పౌరులను, ఉన్నత వర్గాలను, పిల్లలను లక్ష్యంగా చేసుకోవడం, పాఠశాలలు, ఆసుపత్రులతో సహా కీలక కేంద్రాలను ధ్వంసం చేయడాన్ని అమెరికా ఎలా సమర్థించుకుంటుంది అని ఆయన మీడియా ద్వారా ప్రశ్నించారు. తమ దేశం శాంతిని, దౌత్య సంబంధాలను కోరుకుంటుంది. అయితే దాని సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ఎలాంటి బాహ్య దురాక్రమణనైనా లేదా ఒత్తిడినైనా గట్టిగా ప్రతిఘటిస్తుందని ఇరాన్ అధ్యక్షుడు పునరుద్ఘాటించారు.**

## గొడ్డలి పార్టీకి ఆకలి గోడు పట్టలేదు

అన్న క్యాంటీన్లలో అందిస్తున్న భోజనం రుచి, శుభ్రత, నాణ్యతల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "కడుపు నిండితేనే నిజమైన అభివృద్ధి నేను నమ్ముతాను. అందుకే పేదవాడి ఆకలికి తీర్చడానికి ప్రజాప్రభుత్వం అన్న క్యాంటీన్లు తెచ్చింది. పేదవాడికి పట్టెడన్నం పెట్టడమే నా రాజకీయం అని ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ఇచ్చి ఆహార భద్రత పథకానికి నాంది పలికారు. నిత్యాన్నదాతగా డొక్కా సీతమ్మ పేరు అజరామరం. ఆకలి అన్న వాళ్ల కాదనకుండా అన్నం పెట్టడం మన సంస్కృతిలోనే ఉంది. సంక్షేమం అనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతంలోనే ఉంది. నాటి రెండు రూపాయల కిలో బియ్యం నుంచి నేటి అన్నా క్యాంటీన్ల వరకు ఆహార భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. 2024లో అధికారంలోకి రాగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్నక్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ముందుగా పట్టణ ప్రాంతాల్లో అన్నక్యాంటీన్లు ప్రారంభించాం. ఇవాల్టి నుంచే గ్రామీణ ప్రాంతాల్లో 62 అన్నక్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే పట్టణాల్లో 204, గ్రామాల్లో 65 కలిపి ఈ సంఖ్య 269కి పెరిగింది. త్వరలో మరో 5 క్యాంటీన్లు సిద్ధం అవుతున్నాయని" సీఎం స్పష్టం చేశారు.

**అక్షయ పాత్రకు అభినందనలు**

"అన్న క్యాంటీన్లకు నిరంతరం ఆహార సరఫరా చేస్తున్న అక్షయపాత్ర ఫౌండేషన్‌ను



అభినందిస్తున్నాను. 25 ఏళ్లుగా ఈ ఫౌండేషన్ 500 కోట్ల భోజనాలను సరఫరా చేసింది. అన్న క్యాంటీన్లలో రూ.5కే అందిస్తున్న భోజనం పేద వాళ్లు, ఆటోడ్రైవర్లు, ముఠా కార్మికులు, కూలీలకు ఆసరాగా నిలుస్తోంది. పేదవాళ్లకు వచ్చే కొద్దిపాటి డబ్బులతో బయట హోటల్‌లో తినడం ఆర్థికంగా ఎంత భారమో నాకు తెలుసు. అన్న క్యాంటీన్ల ఏర్పాటుతో వారి డబ్బు ఆదా అయ్యి ఇతర అవసరాలకు ఉపయోగపడుతుంది. అన్నక్యాంటీన్లలో సరఫరా చేసే భోజనానికి రుచి, శుభ్రత, నాణ్యతకే ప్రథమ ప్రాధాన్యం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనాలతో మూడు పూటలా ఆకలి తీర్చుకునే అవకాశం కల్పించాం. ఒక్కో అన్నా క్యాంటీన్‌లో రోజుకు సగటున 1,013 మంది ఆహారాన్ని తీసుకుంటున్నారు. దీని నిర్వహణ కోసం రూ.26,250 ఖర్చు అవుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలోని అన్న క్యాంటీన్ల ద్వారా రోజుకు 2.10 లక్షల మంది భోజనాలు చేస్తున్నారు. దీనికోసం రోజుకు రూ.54 లక్షలకు పైగా వ్యయం అవుతోంది. ఇప్పుడు కొత్తగా పెట్టిన 62 గ్రామీణ అన్న కాంటీన్లలో ఆహార సబ్సిడీకి రోజుకు మరో రూ.18 లక్షలు, ఏడాదికి రూ.58 కోట్లు అవుతుంది. కొత్త క్యాంటీన్ల నిర్మాణానికి రూ.43 కోట్ల వ్యయం అయ్యింది. గడచిన 21 నెలల్లో అన్నక్యాంటీన్లలో 8.80 కోట్ల భోజనాలు చేశారు. ఇప్పటి వరకూ అన్నక్యాంటీన్ సబ్సిడీ కోసం రూ.243 కోట్ల మేర ఖర్చు చేశాం" అని ముఖ్యమంత్రి అన్నారు.

పేదల పొట్టగొట్టిన గత పాలకులు

"గత పాలకులు ఆకలి తీర్చే అన్నపూర్ణ వంటి అన్న క్యాంటీన్లపైనా దాడులు చేశారు. పేదల కడుపు నింపుతున్న పథకాన్ని నిలిపివేశారు. వ్యక్తులు, సంస్థలు స్వచ్ఛందంగా అన్నదానం చేస్తుంటే దానిలో మట్టి పోసి, దాడులు చేసి అడ్డుకున్నారు. వైసీపీకి కావాల్సింది విధ్వంసం, హింస, కూల్చడం, నరకడం, నాశనం చేయడమే. ఏ రాజకీయపార్టీ అయినా ప్రజలకు ఏం చేస్తామో చెబుతుంది. కానీ వైసీపీ మాత్రం రప్పా రప్పా చేస్తాం, 2029లో విధ్వంసం చూపిస్తాం అంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. అందుకే ఆ పార్టీ పేరు గొడ్డలి పార్టీగా మార్చుకోవాలి. ఒక రాజకీయ పార్టీగా ఉండే అర్హత ఆ పార్టీకి లేదు అని "ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా ఇంఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే ప్రవీణ్, కలెక్టర్ కృతికా శుక్లా, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లా పౌరుల పడవ మునక

మలేసియా వెళ్తుండగా బలమైన ఈదురుగాలులు, కెరటాల ఉధృతి కారణంగా మునిగినట్లు వెల్లడించారు. కాగా.. ఈ పడవలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించారని, అది కూడా ప్రమాదానికి కారణమై ఉండొచ్చని తెలిపారు. ఈ పడవ ఏప్రిల్ 4న బంగ్లాదేశ్ నుంచి బయల్దేరినట్లు తెలుస్తోంది. కాక్స్ బజార్‌లోని శరణార్థుల శిబిరాల్లో ఉన్న వీరు కనీస జీవన సదుపాయాల కోసం మలేసియాకు వలస వెళ్తుండగా ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకున్నట్లు ఐరాస అధికారులు వెల్లడించారు. వాస్తవానికి రోహింగ్యాలు.. మయన్మార్‌కు చెందినవారు. కానీ, 2017లో అక్కడి సైన్యం మారణహోమం నుంచి తప్పించుకునేందుకు లక్షలాది రోహింగ్యాలు బంగ్లాదేశ్‌కు తరలిపోయారు. దీంతో కాక్స్ బజార్‌లో శరణార్థి శిబిరాలు కిక్కిరిసిపోయాయి. అయితే, ఇటీవల ఇక్కడి పరిస్థితులూ క్షీణించడంతో వీరంతా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయేందుకు వలసబాట పడుతున్నారు. ఈ క్రమంలోనే ప్రమాదకర సముద్ర ప్రయాణాలను ఎంచుకుంటున్నారు.

## కాల్పుల విరమణ గడవు పొడిగించే ఛాన్స్ లేదు

వాషింగ్టన్–టెహ్రాన్ మధ్య కాల్పుల విరమణ అంగీకారం గడువు ఈనెల 21తో ముగియనుంది. ఈ నేపథ్యంలో చర్చల ద్వారా శాశ్వత శాంతిఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా ఎదురుచూస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా రాబోయే రెండు రోజుల్లో మరోసారి ఇరాన్ అధికారులతో సమావేశమవనున్నట్లు తెలిపారు. రెండోవిడత చర్చలపై ఆశాభావం వ్యక్తం చేస్తూ..ఆ రెండు రోజులు అద్భుతంగా ఉండబోతున్నాయన్నారు. గతంలో ఇరాన్‌లో ఉన్న అతివాద శక్తులు పోయి.. ప్రస్తుతం కొత్త పాలన నెలకొందన్నారు. కొత్త పాలకుతో కలిసి పని చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

## ఇంట్లో భారీ పేలుడు

మరో ఆరుగురు గాయపడగా, స్థానికులు, పోలీసులు వారిని రక్షించి, హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. వైద్యులు వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి గ్యాస్ సిలిండర్లు పేలడమే కారణమని పోలీసులు భావిస్తున్నారు. క్లూస్ టీం తనిఖీల్లో కీలక ఆధారాలు లభించాయి. ధ్వంసమైన ఇంట్లో పేలుడు పదార్థాలను అమర్చడానికి ఉపయోగించే డ్రిల్లింగ్ మిషన్‌ను పోలీసులు గుర్తించారు. దీంతో ఈ ప్రమాదానికి కారణం గ్యాస్ సిలిండర్ కాదని, నిల్వ ఉంచిన డిటోనేటర్లేనని పోలీసులు బలంగా భావిస్తున్నారు. జనావాసాల మధ్య పేలుడు పదార్థాలను ఎందుకు నిల్వ చేశారు ? ఆ ఇంట్లో డ్రిల్లింగ్ మిషన్ ఎందుకు ఉంది ? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాంబ్ స్క్వాడ్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించి నమూనాలను సేకరించింది. ఈ అక్రమ నిల్వలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీస్ యంత్రాంగం స్పష్టం చేసింది.



# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా
గురువారం, ఏప్రిల్ 16, 2026








# స్వచ్ఛతలో మచిలీపట్నం ఆదర్శం కావాలి

## లక్ష్యం బంగారు బందరే..

**స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అవగాహన సదస్సులో మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు**

**చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దుదాం: జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ):

మచిలీపట్నం నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ, 'బంగారు బందరు'గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. బుధవారం ఉదయం విశాల్ మెగా మార్ట్ కూడలి వద్ద నిర్వహించిన 'స్వచ్ఛ సర్వేక్షన్' అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి ఆయన పాల్గొన్నారు.మంత్రి కొల్లు రవీంద్ర కీలక ప్రసంగం –చారిత్రక వారసత్వం: 1864లో స్థాపించబడిన దేశంలోని పురాతన మున్సిపాలిటీలలో ఒకటైన బందరు ప్రతిష్టను స్వచ్ఛ భారత్ ర్యాంకింగ్స్‌లో నిలబెట్టడం ప్రతి పౌరుడి బాధ్యత.రూ. 75 కోట్లతో ఎస్‌టీపీలు: నగరంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం రూ. 75 కోట్ల వ్యయంతో సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు (STP) ఏర్పాటు చేస్తున్నాం.బయో-మైనింగ్ & పార్కు ఎస్.ఎన్. గొలపాలెం వద్ద దశాబ్దాలుగా ఉన్న లక్ష టన్నుల చెత్తను తొలగించాం. ఆ 3 ఎకరాల స్థలాన్ని అందమైన పార్కుగా మారుస్తాం.స్మార్ట్ స్ట్రీట్ రైల్వే ట్రాక్ నుండి కోట వరకు 2 కిలోమీటర్ల మేర రహదారిని పచ్చదనంతో కూడిన 'స్మార్ట్ స్ట్రీట్'గా అభివృద్ధి చేస్తాం. పారిశుధ్యానికి రూ. 8.60 కోట్లు, డ్రైనేజీ ఆధునికీకరణకు రూ. 13 కోట్లు కేటాయించాం. అక్టోబర్ 2 నాటికి మచిలీపట్నం రూపురేఖలు మారుస్తాం.బ్లాక్ స్పాట్స్ లేని నగరమే జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ, నగరాన్ని చెత్త కుప్పలు (బ్లాక్ స్పాట్స్) లేని ప్రాంతంగా మార్చాలని అధికారులను ఆదేశించారు.షాపింగ్ మాల్స్‌లో పాటించే క్రమశిక్షణను సొంత వీధుల్లోనూ పాటించాలి. తడి, పొడి చెత్తను విడివిడిగా మున్సిపల్ వాహనాలకే అందించాలి.మార్పు రావాలి: ఒక ప్రాంతాన్ని 50 రోజుల పాటు నిరంతరంగా శుభ్రంగా ఉంచితే, అక్కడ చెత్త వేయకూడదనే అవగాహన ప్రజల్లో కలుగుతుంది.పన్నులు చెల్లించి అభివృద్ధిలో నగరపాలక సంస్థకు రావాల్సిన రూ. 20 కోట్ల పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మంత్రి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కుంచె దుర్గాప్రసాద్ (నాని), మైనారిటీ డైరెక్టర్ హసీం బేగ్, మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, కూటమి నాయకులు, విద్యార్థులు మరియు పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల వేళ తీరని విషాదం..విద్యార్థిని ఆత్మహత్య

**ఒక్క సబ్జెక్టులో మార్కులు తగ్గాయని బలవన్మరణం**

**బతికే ఉందంటూ తల్లి రోదన..**

**కంటతడి పెట్టించిన దృశ్యం**



మచిలీపట్నం, (ప్రజా భూమి క్రైమ్):
మచిలీపట్నంలో విషాదం చోటుచేసుకుంది. ఇంటర్మీడియట్ ఫలితాల ఒత్తిడి ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. లక్ష్మణరావుపురానికి చెందిన పసిడి నరసింహా కుమార్తె నాగజ్యోతి (ఇంటర్ విద్యార్థిని) బుధవారం తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. ఘటన వివరాల్లోకి వెళ్తే..నాగజ్యోతి రేపల్లెలోని క్రిస్టియన్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతోంది. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఒక సబ్జెక్టులో మార్కులు తక్కువ రావడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైంది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు ధృవీకరించారు. కంటతడి పెట్టించిన తల్లి ఆవేదనఆసుపత్రి వద్ద నాగజ్యోతి తల్లి రోదనలు మిన్నం టాయి. "నా కూతురు ఇంకా బతికే ఉంది.. దయచేసి వైద్యం చేయండి.. బతికించండి" అంటూ ఆమె ప్రాధేయపడుతున్న తీరు అక్కడ ఉన్న వారిని కంటతడి పెట్టించింది. చేతికంది వచ్చిన కూతురు కానరాని లోకాలకు వెళ్లడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది.పోలీసుల దర్యాప్తు:ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి, ఘటనపై విచారణ చేపడుతున్నారు. విద్యార్థులకు విజ్ఞప్తి:పరీక్ష ఫలితాలు జీవితాన్ని నిర్ణయించవు: ఫలితాలు ఆశించిన స్థాయిలో రానంత మాత్రాన తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని విద్యార్థులకు నిపుణులు, అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్క పరీక్షలో విఫలమైనంత మాత్రాన జీవితం ముగిసిపోదని, ధైర్యంతో ముందడుగు వేయాలని కోరుతున్నారు.

# భయపెట్టే కొద్దీ ఎదురుదాడి పెరుగుతుంది.. తగ్గేదే లేదు : పేర్ని నాని

**శ్రీహరి అరెస్టుపై మండిపడ్డ మాజీ మంత్రి. డీజీపీ తీరుపై అసంతృప్తి**

**చంద్రబాబు ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన వైఎస్ఆర్‌సిపి కృష్ణాజిల్లా అధ్యక్షులు**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి):
రాష్ట్రంలో సాగుతున్న రాజకీయ కక్షసాధింపు చర్యలపై మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు పేర్ని నాని నిప్పులు చెరిగారు. బుధవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై, పోలీసుల వ్యవహారశైలిపై సంచలన వ్యాఖ్యలు చేశారు.అరెస్టులతో భయపడతామా?పార్టీ నాయకుడు శ్రీహరిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని పేర్ని నాని తీవ్రంగా ఖండించారు. "తప్పుడు కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే అది మీ భ్రమ. జగన్మోహన్ రెడ్డి చుట్టూ ఉన్న సైన్యాన్ని గజం కూడా కదిలించలేరు. ఎన్ని కుట్రలు చేసినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర డీజీపీ హరీష్ గుప్తా వ్యవహార శైలిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, చట్టాన్ని చుట్టంగా మార్చుకుంటున్నారని విమర్శించారు."ఈ ప్రభుత్వం ముగింపు దశకు చేరుకుంది. భయపెట్టి రాజకీయాలు చేయాలనుకోవడం చేతగానితనం."పేర్ని నాని, మాజీ మంత్రి.రేవంత్ రెడ్డి లేఖలపై వ్యంగ్యాస్త్రాలు..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిలిమిటేషన్ అంశంపై ఇతర రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాయడంపై పేర్ని నాని తనదైన శైలిలో స్పందించారు."పక్కనున్న చంద్రబాబు నాయుడిని నేరుగా కూర్చోబెట్టి ఓటు వేయొద్దని చెప్పడానికి రేవంత్ రెడ్డికి అభ్యంతరం ఏమిటి? లేఖలు రాసి రాజకీయ ప్రచారం పొందడం ఎందుకు?" అంటూ వ్యంగ్యంగా ప్రశ్నించారు.రాష్ట్ర మంత్రి పార్థసారధి చేసిన వ్యాఖ్యలకు కూడా ఆయన ఘాటుగా సమాధానమిచ్చారు.రాజకీయ ప్రకంపనలు:బందర్ రాజకీయాల్లో పేర్ని నాని చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని, ప్రజాస్వామ్యబద్ధంగా దీనిని ఎదుర్కొంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# నారా లోకేశ్‌కు పట్టాభిషేకం టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకంపై హర్షం

**లోకేశ్ నాయకత్వం పార్టీకి కొండంత బలం.. శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొల్లు**





మచిలీపట్నం (ప్రజాభూమి బ్యూరో):
తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ నియమితులవ్వడం పట్ల గనులు, ఎక్సైంజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేశ్ నియా మకం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ బలోపేతానికి ఇది ఒక కీలక మలుపు అని ఆయన కొనియాడారు.యువగళం రథసారథికి సముచిత యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలతో నేరుగా మమేకమై, వారి కష్టసుఖాలను తెలుసుకున్న లోకేశ్ కి ఈ బాధ్యత దక్కడం అభినందనీయమని కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఆయన చూపిస్తున్న నిబద్ధత అసమానమని కొనియాడారు.పార్టీకి నూతన జవజీవాలు లోకేశ్ దూరదృష్టి, కష్టపడే తత్వం పార్టీని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఆధునిక ఆలోచనలతో, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని అన్నారు. మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లోకేశ్ రాష్ట్ర అభివృద్ధికి, పార్టీ క్యాడర్ సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తారని కొల్లు రవీంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు. యువగళం ద్వారా ఆయన సంపాదించుకున్న ప్రజాభిమానం, ఆయనలో ఉన్న నాయకత్వ లక్షణాలు పార్టీని అజేయ శక్తిగా మారుస్తాయని నేను బలంగా నమ్ముతున్నాను. ఈ కొత్త బాధ్యతల్లో ఆయన మరిన్ని విజయాలు సాధిం చాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

# కృష్ణాజిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి స్పాట్ వాల్యుయేషన్



మచిలీపట్నం ,ప్రజాభూమి ప్రతినిధి
కృష్ణాజిల్లాలో గత పది రోజు లుగా కొనసాగుతున్న పదో తరగతి (ఎస్.ఎస్.సి) పబ్లిక్ పరీక్షల జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ (స్పాట్ వాల్యుయేషన్) బుధవా రంతో విజయవంతంగా ముగి సింది. జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ఏప్రిల్ 06 నుండి 15వ తేదీ వరకు అత్యంత క్రమబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఈ ప్రక్రియ నిర్వహించబడింది.ఉపాధ్యాయుల కృషి: ఈ స్పాట్ వాల్యు యేషన్ ప్రక్రియలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 794 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఎటువంటి ఆటంకాలు కలగ కుండా, అత్యంత నిబద్ధతతో, క్రమశిక్షణతో ఉపాధ్యాయులు తమ విధులను నిర్వర్తించారని అధికారులు తెలిపారు.పారదర్శకతకు పెద్దపీట విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, జవాబు పత్రా ల మూల్యాంకనాన్ని అత్యంత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా మరియు సమయపాలన పాటిస్తూ నిర్వహించినట్లు విద్యాశాఖ పేర్కొంది.డీఈఓ అభినందనలు స్పాట్ వాల్యుయేషన్ విజయ వంతం గా ముగిసిన సందర్భంగా, విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులను, సిబ్బందిని కృష్ణా జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు ప్రత్యేకంగా అభినందించారు. వారి సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు.

# క్షేత్రస్థాయిలో కలెక్టర్ తనిఖీలు

**సంక్షేమ పథకాల అమలుపై ఆకస్మిక పరిశీలన**

**మోపిదేవి మండలంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విస్తృత పర్యటన**

**రి-సర్వే, వైద్యం, హాస్టల్ వసతులపై ఆరా.. అధికారులకు కీలక ఆదేశాలు**



మచిలీపట్నం,
(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ):
జిల్లాలోని ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, సంక్షేమ పథకాలు అర్హులకు సక్రమంగా అందాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్పష్టం చేశారు. బుధవారం మోపిదేవి మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించి, అభివృద్ధి పనులను మరియు వివిధ విభాగాల పనితీరును నేరుగా సమీక్షించారు.రైతులతో ముఖాముఖి: రి-సర్వేపై ఆరాతొలుత పెదప్రోలు గ్రామంలో పర్యటించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న భూ రి-సర్వే ప్రక్రియను పరిశీలించారు.రైతుల వద్దకు వెళ్లి.. "ముందుగా నోటీసులు ఇచ్చారా? సర్వే ప్రక్రియ మీకు సంతృప్తికరంగా ఉందా?" అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయాన్ని సందర్శించి, సిస్టమ్‌లో ఉన్న రి-సర్వే డేటా రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.వైద్య సేవల్లో నిర్లక్ష్యం వద్దు: పీహెచ్‌సీ తనిఖీఅనంతరం పెదప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (PHC) సందర్శించిన కలెక్టర్, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు:ప్రసవాల సంఖ్య పెరగాలి: ఆరోగ్య కేంద్రంలో నెలకు కనీసం 2 నుంచి 5 సాధారణ ప్రసవాలు కచ్చితంగా జరగాలని ఆదేశించారు.
వడదెబ్బపై అప్రమత్తత: ఎండ తీవ్రత దృష్ట్యా అన్ని రకాల మందులు, ఐ.వి. ఫ్లూయిడ్లు అందుబాటులో ఉంచాలన్నారు.రోగులతో సంభాషణ: ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి.. "డాక్టర్లు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఉచితంగా ఇస్తున్నారా?" అని వివరాలు అడిగి తెలుసుకున్నారు."కమ్యూనిటీ హాల్ పనులను త్వరగా పూర్తి చేసి ఆరోగ్య కేంద్రానికి అప్పగించాలి. నిర్మాణాల్లో ఏమాత్రం జాప్యం జరగకూడదు."— ఆర్ అండ్ బీ అధికారులకు కలెక్టర్ ఆదేశం.హాస్టల్ వసతుల పరిశీలన:గ్రామంలోని ప్రభుత్వ బాలికల సంక్షేమ వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్, అక్కడ నూతనంగా నిర్మిస్తున్న గదుల నాణ్యతను స్వయంగా పరీక్షించారు. విద్యార్థినులతో ముచ్చటించి, వారి చదువుల గురించి, హాస్టల్ వసతుల గురించి వివరాలు అడిగారు.

పర్యటనలో పాల్గొన్న వారు:ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (DM&HO) డాక్టర్ యుగంధర్, మోపిదేవి తహశీల్దార్ హరిహరనాథ్, సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామీణ తపాలా బీమాతోనే కుటుంబానికి భరోసా

**పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు**

**మచిలీపట్నం డివిజన్‌లో ఆర్‌పీఎల్ఐ క్లెయిమ్ చెక్కుల పంపిణీ**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి):
గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక భద్రతకు తపాలా జీవిత బీమా ఒక వరమని మచిలీపట్నం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం మచిలీపట్నంలోని ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలువురు లబ్ధిదారులకు గ్రామీణ తపాలా జీవిత బీమా (RPLI) డెత్ క్లెయిమ్ చెక్కులను ఆయన స్వయంగా అందజేశారు.లబ్ధిదారుల వివరాలు ఇవే..మరణించిన పాలసీదారుల నామినీలకు బోనస్‌తో కలిపి చెక్కులను హ్యాండోవర్ చేశారు:కొంకేపూడి (పెడన మండలం): దివంగత మాడెం శ్రీనివాసరావు గారి రూ. 50,000 పాలసీకి గాను, బోనస్‌తో కలిపి మొత్తం రూ. 66,113/- చెక్కును ఆయన భార్య మాడెం భూలక్ష్మికి అందజేశారు. గిలకలదిండి (మచిలీపట్నం మండలం): దివంగత మోకా లక్ష్మి గారి రూ. 25,000 పాలసీకి గాను, బోన స్‌తో కలిపి మొత్తం రూ. 50,218/- చెక్కును ఆమె భర్త మోకా అర్జునరావుకు అందజేశారు. "తక్కువ ప్రీమియం - ఎక్కువ బోనస్""ప్రతి గ్రామీణ కుటుంబం తపాలా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి. ఆపద సమయంలో ఇవి కుటుంబానికి కొండంత అండగా నిలుస్తా యి."— బి. శ్రీనివాసరావు, పోస్టల్ సూపరింటెండెంట్.ప్రధానాంశాలు:తక్కువ ప్రీమి యంతో అధిక బోనస్ పొందే అవకాశం కేవలం తపాలా బీమాలోనే ఉందని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.క్లెయిమ్ ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సకాలంలో చెక్కులు అందజేస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ సామాజిక భద్రతలో భాగంగా తపాలా పాలసీలు తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# విలాసాలకు దూరం.. పేదల ఆకలి తీర్చడంలోనే మాకు సంతోషం

**వైభవంగా కాకుండా 'వినూత్నంగా' పెళ్లి రోజు వేడుకలు**

**లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం**



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి):
నేటి కాలంలో వివాహ వేడుకలన్నా, పుట్టినరోజులన్నా వేల రూపాయలు ఖర్చు చేసి హోటళ్లలో విందులు వినోదాలు చేసుకోవడం పరిపాటి. కానీ, ఆ ఆర్భాటాలకు భిన్నంగా ఆకలితో ఉన్న పేదవాడి కడుపు నింపి తమ పెళ్లి రోజును చిరస్మరణీయం చేసుకున్నారు ఒక యువ జంట.సేవా పథంలో యువ జంట:మచిలీపట్నం లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులు, ఇండియన్ నేవీ అధికారి పెన్నేరు రవితేజ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ నాగ సాయి శ్రావణి తమ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం దేవుడు తోట యానాదుల కాలనీలో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు."విలాసవంతమైన పార్టీల కంటే ఆకలితో ఉన్న వారికి పట్టెడన్నం పెట్టడంలోనే నిజమైన సంతృప్తి ఉంది."— నాగ సాయి శ్రావణి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.మాధవ సేవతో సమానం: న్యాయవాది లంకిశెట్టి బాలాజీఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగున ఉన్న పేదవారిని గుర్తించి, వారి ఆకలి తీర్చడం సాక్షాత్తు ఆ మాధవుడికి చేసే సేవతో సమానమని కొనియాడారు. రవితేజ, శ్రావణి దంపతుల ఆలోచనా విధానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.సందడి చేసిన సభ్యులు:ఈ కార్యక్రమంలో లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ సభ్యులతో పాటు పెన్నేరు సింధు తేజ, పెన్నేరు వైష్ణవి, రిత్విక, కొమిరిపాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొని స్వయంగా వడ్డన చేశారు. కాలనీ వాసులు ఈ జంటను నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు.

# లక్ష్మీపురంలో 8వ పోషణ పక్వాడా ప్రోగ్రాం



ప్రజాభూమి నందిగామ :
చందర్లపాడు మండలం లక్ష్మీపురం గ్రామం లో అంగన్వాడి సెంటర్ ఒకటి నందు 15ఏప్రిల్ బుధవారం న ఎనిమిదోవ పోషణ పక్వాడ కార్యక్రమం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నందిగామ సిడిపిఓ లక్ష్మి భార్గవి ఆదేశానుసారం తొమిది ఏప్రిల్ నుండి ఈరవై ముడు ఏప్రిల్ వరకుఈ కార్యక్రమాలు నిర్వహించ బడుచున్నవి. ఈ కార్యక్రమం లోని ముఖ్య ఉద్దేశ్యములు, తల్లి మరియు శిశుపోషణ 0నుండి మూడు సంవత్సరాల పిల్లలమెదడు అభివృద్ధి చెందటము మరియు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఆట ఆధారిత విద్యా అలాగే సామాజ పాత్ర,, జంక్ ఫుడ్స్ తినడం వల్ల వచ్చు అనారోగ్య సమస్యలు స్క్రీన్( సెల్ ఫోన్లు టీవీలు ) అందుబాటులో ఉంచకపోవడం మొదలగు అంశాల గురించి ఐ సి డి సి ఎస్ ప్రాజెక్ట్ నందిగామ సూపర్వైజర్ ఎస్ కె. ఇష్రాత్ వారికి అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ ఎస్.కె.ఇష్రాత్, అంగన్వాడి వర్కర్స్ కోటేశ్వరమ్మ, జ్యోతి కుమారి, తల్లిదండ్రులు, అమ్మమ్మలు నాయనమ్మలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళను మోసం చేసి 5 లక్షలు మాయం

**వజ్రాల వ్యాపారం పేరిట భారీ మోసం**

ప్రజాభూమి నందిగామ:
నందిగామ లో రూ.5 లక్షలు కాజేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి.. కేసు నమోదునందిగామ పట్టణ పరిధిలో వజ్రాల పేరిట మహిళను భారీగా మోసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇంటి పక్కనే అద్దెకి ఉండి పరిచయమై మోసం చేసిన కేటుగాడు కరుణాకర్ రెడ్డి(కన్నా )నమ్మించి వజ్రాల వ్యాపారం చేస్తున్నాను అధిక మొత్తంలో డబ్బులు వస్తాయని ఆశ చూపి మహిళా నుంచి 5 లక్షలు నగదు వసూలు చేసి మాయం అయ్యాడు.పథకం ప్రకారమే ఇలా చేశాడని బాధిత మహిళ నూర్జహాన్ లబోదిబోమని నందిగాం పోలీస్ స్టేషన్లో బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్నారు.

# పెడన విద్యానంద కాలేజీ విజయభేరి

ప్రజాభూమి పెడన
పత్రికా ప్రకటనపెడన పట్నంలోని శ్రీ విజయ నంద జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ టి మధుసూదన్ రావు తెలిపారు 96 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో సుమయ అంజుమ్ 455 మార్కులకు 451 దొడ్డిపట్ల దీపిక 455 మార్కులకు గాను 443 వాస జ్యోతిర్మయి శ్రీ దుర్గ 43 మార్కులు సాధించినట్లు మధుసూదన్ రావు పేర్కొన్నారు రెండో ఏడాది బైపిసి లో వైజ్ఞానలక్ష్మి 1000 మార్కులకు గాను 986 ఎం మహాలక్ష్మి 941 వీణ నాగ శ్రీ సత్య 93 మార్కులు సాధించారని మొదటి ఆరాధి ఎంపీసీలో పుట్టి జ్ఞాన తేజస్విని 460 మార్కులు ఓట్ల పల్లవి 470 మార్కులకు గాను 455 పాము తనుశ్రీ 470కు 453 మార్కులు సాధించారన్నారు ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో పి శరణ్య వెయ్యి మార్కులకు గాను 972 వి ప్రదీప్తి 963 మార్కులు కే దివ్య శ్రీ భారతి 961 మార్కులు సాధించారని సిఇసి ద్వితీయ సంవత్సరంలో వి దుర్గా 1000 మార్కులకు 923 మార్కులు కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొచ్చారు అన్నారు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులను కళాశాల ఆవరణలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన అభినందన సభలో వారందరినీ అభినందించారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

గురువారం 16, ఏప్రిల్ 2026

## 17న మున్సిపల్ కార్మికుల ధర్నా



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 17న నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు తెలిపారు.మార్చి నెల జీతాలు చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. వెంటనే బకాయి జీతాలు చెల్లించడం, సరెండర్ లీవ్ బిల్లులు ఇవ్వడం, ఇంజనీర్ సెక్షన్ కార్మికులకు రూ.21,000 జీతం నిర్ణయించడం వంటి డిమాండ్లు ఉంచారు.ఈ నెల 17న జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

## ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏలూరు అగ్నిమాపక కేంద్రం ద్వారా అగ్నిమాపక వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఏప్రిల్ 14 నుంచి 20 వరకు జరగనున్న ఈ వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంచేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.సీఎంఆర్ షాపింగ్ మాల్, పాత బస్టాండ్ ఫైర్ స్టేషన్ ప్రాంతం మరియు నగరంలోని ఇతర ముఖ్య ప్రదేశాలలో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలా స్పందించాలి, వాటిని ఎలా నివారించాలి అనే అంశాలపై ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉపయోగించే పరికరాల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అగ్నిమాపక శాఖ డీఎఫ్ఓ రత్నబాబు, ఫైర్ ఆఫీసర్ రామకృష్ణతో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలకు మంచి స్పందన వ్యక్తం చేశారు.

## చెరుకువాడ సత్రం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

స్థానిక 34వ డివిజన్ సోనోవిజన్ సమీపంలో చెరుకువాడ సత్రం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరై ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు చల్లని నీరు, పానీయాలు అందించడం ఎంతో సేవాభావంతో కూడిన కార్యక్రమమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చెరుకువాడ సత్రం వారు చేపట్టిన ఈ చలివేంద్రం ద్వారా బాటసారులకు దాహార్తి తీరుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి,డివిజన్ ఇంచార్జ్ దాకారపు రాజేశ్వరరావు, చెరుకువాడ సత్రం చైర్మన్ సాంబమూర్తి, ఈవో రీనా మాధురి, టిడిపి నాయకులు గంట బాబ్జి, జవ్వాజి గోపాల్, తిరుపతి రావు పాల్గొన్నారు.

## పురాతన ఆలయాల అభివృద్ధికి చర్యలు - ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకుంటే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఏలూరు నగరంలోని పురాతన దేవాలయాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పవర్‌పేటలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వాసుదేవ స్వామి దేవస్థానంలో గ్రానైట్ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.వర్షపు నీరు నిల్వ ఉండడం వల్ల భక్తులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో ఆలయ ప్రాంగణాన్ని ఒక అడుగు ఎత్తులో గ్రానైట్‌తో అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ధ్వజస్తంభం ఏర్పాటుకు దానం చేసిన మిరియాల వెంకటేశ్వరరావును అభినందించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చకులు,పార్టీ నాయకులు దాకారపు రాజేశ్వరరావు,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈదర హై స్కూల్ ప్లస్ విద్యార్థుల మెరుగైన ఫలితాలు

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆగిరిపల్లి మండలం ఈదర గ్రామంలోని హై స్కూల్ ప్లస్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ విభాగాల్లో 15 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, మొత్తం రెండో సంవత్సరం ఫలితాల్లో 96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఈ పరీక్షల్లో బత్తుల రాధిక 849 మార్కులతో, మొదటి సంవత్సరంలో మనుమకొండ దుర్గ భవాని 440 మార్కులతో ప్రథమ స్థానాలు సాధించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శారద, పాఠశాల కమిటీ సభ్యులు మరియు గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు.

## అగ్ని ప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలులో అగ్నిమాపక సిబ్బంది సేవలు ఎంతో ముఖ్యమైనవి.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.



విపత్తు నివారణలో అత్యంత అప్రమత్తతో ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అగ్నిమాపక శాఖ అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖకు రాష్ట్ర ప్రభుత్వం 2 కోట్ల రూపాయలతో కేటాయించిన ఆధునిక సౌకర్యాలతో కూడిన 3 వాహనాలను, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను స్థానిక కలెక్టరేట్ ఆవరణలో బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో నష్ట నివారణలో రాష్ట్ర విపత్తు నివారణ దళం సేవలు ఎంతో ముఖ్యమైనవన్నారు. ఆ సమయంలో రాష్ట్ర విపత్తు నివారణ దళం అయిన అగ్నిమాపక శాఖ అధికారులు అత్యంత అప్రమత్తతో వ్యవహరించి నష్ట నివారణ చర్యలు తీసుకోవలసి ఉందన్నారు. అగ్నిమాపక శాఖకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే కార్యక్రమంలో భాగంగా 2 కోట్ల రూపాయల విలువైన 3 అధునాతన సౌకర్యాలతో కూడిన వాహనాలు, బోట్లు, డ్రాగన్ లైట్స్ వంటి ఆధునిక పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిందన్నారు. అగ్నిమాపక భద్రత వారోత్సవాలను జిల్లాలో ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, దీనిలో భాగంగా అగ్ని ప్రమాదాల నివారణకు, ప్రమాద సమయంలో తీసుకోవలసిన చర్యలపై అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. అగ్నిప్రమాదాలు, ప్రకృతి వైపరీత్యాలు వంటి విపత్తు సమయంలో ప్రభుత్వం అందించిన ఆధునిక వాహనాలు, పరికరాల సహాయంతో వేగంగా స్పందించి నష్ట నివారణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖాధికారులను కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక భద్రత చర్యలపై ముద్రించిన కరపత్రం, పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి రత్నబాబు , సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవరు వాడకు.. ప్రాణాలను తీయకు...

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు




ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకు ఏలూరులో కార్యక్రమాలు చేపట్టారు. ఆనంద మహిళా మండలి అధ్యక్షురాలు టి. సంధ్యానాని ఆధ్వర్యంలో ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు.ప్లాస్టిక్ వల్ల మానవ ఆరోగ్యానికి, జలవనరులకు, జంతువులకు కలిగే హానిపై చర్చిస్తూ, దీని వినియోగాన్ని నియంత్రించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఏలూరు జిల్లాను వ్యర్థ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకుని స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా నూజివీడు డివిజన్‌కు చెందిన సభ్యులు, ~~~రాజు సంస్థ ప్రతినిధులు జే. కిటి కృష్ణ, కె. హెరాల్డ్ బాబు తదితరులు కమిషనర్‌కు మెమోరాండం అందజేశారు.తదుపరి రైతు బజార్‌లో వ్యాపారులకు ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణంపై పడే ప్రభావాలను వివరించారు.వాతావరణ మార్పులకు కూడా ప్లాస్టిక్ ఒక కారణమవుతుందని తెలిపారు. ప్లాస్టిక్‌కు బదులుగా గుడ్డ సంచులు వినియోగించాలని సూచిస్తూ వ్యాపారులకు ఉచితంగా గుడ్డ బ్యాగులు పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించారు.

## ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పాలకొల్లు మాంటిసోరి విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు





ఫస్టియర్ ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో సిద్ధాని మేఘన 470 మార్కులకు 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించగా ఆరేపల్లి నూతన బాబు 464 మార్కులు, సాగి లక్ష్మీ హరి చందన 462, గుబ్బల నవదీపిక 460 మార్కులు సాధించగా బైపీసీ విభాగంలో గాయత్రీ లక్ష్మి 445 మార్కులు సాధించారు.సెకండ్ ఇయర్ ఫలితాల్లో బైపీసీ విభాగంలో వై ధనలక్ష్మి 988 మార్కులు, ఎన్ గీతిక 982 మార్కులు, ఎంపీసీ విభాగంలో ఎం మనోహరి 985 మార్కులు, దాసరి గణేష్ కుమార్ 984 మార్కులు, యు ప్రశాంతరాజు 982 మార్కులు, సిహెచ్ నవీ జ్యోతి 982 మార్కులు, ఎల్ గీతా హారిక 982 మార్కులు, ఎన్ గాయత్రి 981 మార్క్స్, ఎన్ వెన్నెల 980 మార్క్స్ సాధించి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనబరిచి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కేంద్ర మంత్రి శ్రీ భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు కళాశాల డైరెక్టర్ కెవి కృష్ణ వర్మ, చిలుకూరు కుమార్, అధ్యాపక అధ్యాపక ఇతర సిబ్బంది అభినందించారు,

## నాగ దుర్గా దేవి అమ్మవారి సేవలో చింతమనేని

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు



పెదపాడు మండలం కలపర్రు లో బుధవారం ఉదయం జరిగిన నాగ దుర్గాదేవి ఆలయ మూడవ వార్షికోత్సవ వేడుకల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకరకి ఆలయం మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఈరోజు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ చాటిన పలువురు విద్యార్థులు ఆలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని ఆత్మీయంగా కలిసి తమ ఫలితాలను తెలుపగా ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ని అభినందనలు తెలియజేశారు.

## ఆగిరిపల్లి జూనియర్ కళాశాలలో మంచి ఫలితాలు

ప్రజాభూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



ఆగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్రథమ సంవత్సరం విద్యార్థులు 84% మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 76% ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి. సుజాత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగానికి చెందిన కన్నయ్య కుమార్ సింగ్ 943 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, బైపీసీ విభాగంలో ఏ. జ్యోతి పద్మజ 888 మార్కులతో ద్వితీయ స్థానం, జి. షైనీ 872 మార్కులతో తృతీయ స్థానం పొందారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎం. శ్రావ్య 448 మార్కులతో మొదటి స్థానం, ఎం. సృజన 444 మార్కులతో రెండో స్థానం సాధించగా, బైపీసీ విభాగంలో ఎం. కీర్తి 421 మార్కులతో తృతీయ స్థానం పొందారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుండి జూన్ 4 వరకు నిర్వహించబడతాయని, ఫీజులు ఈనెల 20 నుండి చెల్లించవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు.

## స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా గ్రామాలకు ట్రైసైకిళ్ల పంపిణీ

ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి



స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆగిరిపల్లి మండలంలోని 25 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క ట్రైసైకిల్‌ను ఎంపీడీవో కార్యాలయంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అబ్దుల్ సలాం, ఈవోపీఆర్డీ ఆనంద్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు ట్రైసైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో గ్రీన్ అంబాసిడర్లు తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలను విడివిడిగా ప్రతి ఇంటి నుంచి సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని సూచించారు. దీంతో గ్రామాలు ప్లాస్టిక్ రహితంగా మారి పరిశుభ్రమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ లక్ష్మి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, పామర్తి నరసింహారావు, ఆరేపల్లి శ్రీనివాసరావు, మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వేలేరుపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూరు శాతం ఉత్తీర్ణత





ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో ద్వితీయ సంవత్సరం 50 మంది విద్యార్థులకు గాను 47 మంది పరీక్షలకు హాజరై 47 మంది 100% ఉత్తీర్ణో సాధించారు.మొదటి సంవత్సరం 64 మంది విద్యార్థులకు 62 మంది పరీక్షలకు హాజరై 55 మంది విద్యార్థులు 88%తో ఉత్తీర్ణత సాధించారు.ద్వితీయ సంవత్సరంలో తిమ్మరాజు తేజశ్రీ 1000 మార్కులకు గాను 9 63 మార్కులతో మొదటి స్థానం సాధించగా, నంబూరు పల్లవి 1000 మార్కులకు గాను 9 28 ద్వితీయ స్థానం, పిట్ట మల్లేశ్వరి 822 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు .

మొదటి సంవత్సరంలో బైపిసి గ్రూప్ నంబూరి నందిని 455 గాను 418 మార్కులతో మొదటి స్థానం, మోదుగుల పరిమళ 403 మార్కులతో ద్వితీయ స్థానం కురిమెల్ల మహేంద్ర 3 72 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు, వీరిని కళాశాల ప్రిన్సిపాల్ జాస్మిన్,కళాశాల అధ్యాపకులు అభినందించారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహణ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆగిరిపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం 1 లో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు కొనసాగనున్నట్లు సీడీపీఓ విజయ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ఆహార నియమాలను పాటిస్తూ మార్కెట్లో లభించే జంక్ ఫుడ్‌ను నివారించి, ఇంట్లో తయారు చేసే సాంప్రదాయ వంటకాలను తీసుకోవాలని సూచించారు. చిన్నారులకు మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా, పెద్దలు వారితో ఎక్కువ సమయం గడపడం ద్వారా వారి మానసిక, శారీరక అభివృద్ధి మెరుగుపడటంతో పాటు సమాజంలో మెలగే విధానం అలవడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఏలూరులో ఎన్ ఆర్ ఐ విద్యార్థుల అద్భుత ఫలితాలు

### రాష్ట్ర స్థాయిలో మెరుగైన ప్రతిభ




ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు-2026 ఫలితాల్లో ఏలూరుకు చెందిన ఎన్‌ఆర్‌ఐ కళాశాలలు మరోసారి అద్భుత విజయాలను నమోదు చేసి తమ ప్రతిభను చాటుకున్నాయి. ఈ విషయాన్ని ఎన్‌ఆర్‌ఐ కళాశాలల సీఈఓ వి. తులసీరామ్ మీడియాకు తెలిపారు.జూనియర్ ఇంటర్ విభాగంలో ఎంపీసీ గ్రూప్‌లో 466, 465, 465 మార్కులు సాధించగా, బైపీసీ గ్రూప్‌లో 451, 450, 450 మార్కులు నమోదయ్యాయి. ఎంఈసీ మరియు సీఈసీ గ్రూపుల్లో గరిష్టంగా 491 మార్కులు సాధించారు.సీనియర్ ఇంటర్‌లో జేపీసీ గ్రూప్‌లో 990 మార్కులు, బైపీసీ గ్రూప్‌లో 991 మార్కులు, ఎంఈసీ గ్రూప్‌లో 972 మార్కులు, సీఈసీ గ్రూప్‌లో 912 మార్కులు సాధించడం విశేషం. ఎంపీసీ గ్రూప్‌లో 460 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 52 మంది, బైపీసీ గ్రూప్‌లో 445 పైగా మార్కులు సాధించిన వారు 36 మంది, సీనియర్ ఇంటర్‌లో 970 పైగా మార్కులు సాధించిన వారు 102 మంది ఉన్నారు.జూనియర్ ఇంటర్‌లో 95.72%, సీనియర్ ఇంటర్‌లో 97.93% ఉత్తీర్ణత శాతం నమోదైనట్లు తెలిపారు. ఈ విజయాలు విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం, ప్రిన్సిపాల్స్, హెచ్ఓడీలు, అధ్యాపకేతర సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాలల చైర్మన్ ఆలపాటి రవీంద్ర, సెక్రటరీ కరస్పాండెంట్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, డైరెక్టర్లు చుండు సాయిబాబు, బుచ్చయ్య చౌదరి అభినందించారు.కార్యక్రమంలో వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు, విద్యార్థులు,తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఎన్‌ఆర్‌ఐ విద్యాసంస్థలు కృషి కొనసాగిస్తాయని నిర్వాహకులు తెలిపారు.

# పీఎం సూర్యఘర్ పథకంతో పేదల ఇళ్లలో వెలుగులు



- గోపవరం ఎస్సీ కాలనీలో "పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ" పథకంతో పాటు సూర్యాంధ్ర ప్రగతి రథాలను ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- పీఎం సూర్యఘర్ పథకం ఒక విప్లవం.. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 1.25 లక్షల రాయితీతో పూర్తి ఉచితం.. ఇతర వర్గాలకు రూ.78,000 సబ్సిడీ
- సోలార్ విద్యుత్‌తో నిరంతరాయ కరెంట్ సరఫరా ... ఇకపై కరెంట్ కష్టాలకు చెక్ ..ఇంటి పైనే విద్యుత్ ఉత్పత్తికి అవకాశం.. తద్వారా నెలకు రూ. 2,400 ఆదా
- నిడదవోలు నియోజకవర్గంలో 3119 సోలార్ కనెక్షన్ల లక్ష్యం: మంత్రి కందుల దుర్గేష్
- ఇప్పటివరకు గోపవరం గ్రామాభివృద్ధికి రూ. 2.67 కోట్లు వ్యయం చేశామని వెల్లడి
- నిడదవోలుకు 'శాస్కి' నిధుల వెల్లువ - రూ. 28 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నట్లు ప్రకటన
- నియోజకవర్గంలో మంచినీటి కష్టాల నుంచి విముక్తి.. త్వరలోనే ఇంటింటికీ శుద్ధి చేసిన గోదావరి నీరు
- ఏప్రిల్ 18న నిడదవోలుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాక

**ప్రజా భూమి ప్రతినిధి - నిడదవోలు**

పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఆరోగ్య, పర్యావరణ పరిరక్షణతో పాటు పేద ప్రజలకు విద్యుత్ భారం తగ్గి, నిరంతరాయ విద్యుత్ అందుతుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు మండలం గోపవరం గ్రామంలోని ఎస్సీ కాలనీలో "ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన" పథకాన్ని మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పథకం విస్తృత ప్రచారార్థం "సూర్యాంధ్ర ప్రగతి రథాల"ను పచ్చజెండా ఊపి ప్రారంభించిన మంత్రి దుర్గేష్ స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి సోలార్ మీటర్ ఆన్ చేశారు. అనంతరం ఇంటింటికి వెళ్లి కార్యక్రమం ద్వారా కలిగే లబ్ధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గోపవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పేద వర్గాలకు లబ్ధి చేకూర్చాలన్న సత్సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం సూర్యఘర్ కార్యక్రమాన్ని రూపొందించాయన్నారు. ఇదొక విప్లవాత్మక కార్యక్రమమని అభివర్ణించారు. సూర్యరశ్మిని ఒడిసిపట్టి ఆ వేడి నుండి కరెంట్ ఉత్పత్తి చేసి అది ప్రజలకు అందించాలని కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆలోచించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. తద్వారా కాలుష్యాన్ని సైతం నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు పీఎం సూర్యఘర్ పథకం ద్వారా అయ్యే రూ. 1.25 లక్షల ఖర్చును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తూ పూర్తి ఉచితంగా అందిస్తున్నాయన్నారు. ఇతర కులాల వారికి రూ. 78,000 సబ్సిడీ అందుతుందన్నారు. తద్వారా ప్రతి నెలా దాదాపు రూ. 2,400 వరకు విద్యుత్ ఆదా అవుతుందని, 200 యూనిట్ల వరకు విద్యుత్ పూర్తిగా ఉచితంగా లభిస్తుందని తెలిపారు. నిడదవోలు నియోజకవర్గంలో 3 మండలాల్లో కలిపి 3,119 కనెక్షన్లు ఇవ్వడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఇందుకు ప్రజలకు కేవలం తమ మిద్దెలపై సోలార్ ప్యానెల్ పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని కోరారు. గోపవరంలో 189 ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు గానూ 159 కుటుంబాలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. 90 శాతం మంది ఎస్సీ, ఎస్టీలు ఈ పథకాన్ని వినియోగించుకునేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకపోతే ఏ కార్యక్రమం ముందుకు సాగదన్నారు.

**గోపవరం గ్రామ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు:** మంత్రిగా, ఎమ్మెల్యేగా గోపవరం అభివృద్ధికి ఇప్పటివరకు రూ. 2.67 కోట్లు కేటాయించినట్లు మంత్రి దుర్గేష్ వివరించారు. పల్లెపండుగ 1.0 క్రింద రూ.8.70 లక్షలు, పల్లెపండుగ 2.0 క్రింద రూ.21.20 లక్షలు, గ్రామ సర్పంచ్ తన నిధుల నుండి రూ.65 లక్షలు గ్రామ అభివృద్ధికి వినియోగించారన్నారు. రూ.రూ.8.64 లక్షలతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ క్రింద ఇంటింటికి కుళాయిల ద్వారా శుద్ధి చేసిన గోదావరి నీరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని గతేడాది పెరవలిలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రారంభించారని గుర్తుచేశారు.డిస్ట్రిక్ మినరల్ ఫండ్ క్రింద రూ.25 లక్షలు, 4 గోకులం షెడ్లులకు రూ.8.90 లక్షలు. శాస్కి పనుల నిమిత్తం రూ.64 లక్షలు మంజూరు చేశామన్నారు. గోపవరం నుండి వయా పాత గోపవరం మీదుగా డి.ముప్పవరం వరకు 2 కి.మీల రోడ్డును నిర్మించి త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో ప్రత్యేకంగా మాట్లాడి నిడదవోలు నియోజకవర్గానికి శాస్కి క్రింద అత్యధికంగా రూ.28 కోట్లు తెచ్చానన్నారు. రూ.5.55 లక్షల సీఎంఆర్‌ఎఫ్ నిధులతో గ్రామంలో పలువురు లబ్ధి పొందారని వివరించారు. రోడ్లతో పాటు డ్రైన్ల నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. సీఎం నిర్ణయం అనంతరం కొత్త పెన్షన్లు అందిస్తామన్నారు. సీఎం పర్యటన విజయవంతం చేద్దామని మంత్రి దుర్గేష్ పిలుపు : ఈ నెల ఏప్రిల్ 18న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిడదవోలు పట్టణానికి విచ్చేస్తున్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంతో పాటు, మాలకోడూరు చెరువు అభివృద్ధి, ఎస్టీపీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారని వెల్లడించారు. నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు.

## టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా రెడ్డి సుబ్రహ్మణ్యం

చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు... పార్టీ బలోపేతమే లక్ష్యమని ఆర్ఎస్ స్పష్టం



**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ కమిటీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా కీలక నియామకాలు చోటుచేసుకున్నాయి. ఇందులో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటకు చెందిన సీనియర్ నాయకుడు రెడ్డి సుబ్రహ్మణ్యంని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అదేవిధంగా, యువ నాయకుడు నారా లోకేష్ ని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడం రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

**నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం :** రెడ్డి సుబ్రహ్మణ్యం నాలుగు దశాబ్దాలకు పైగా టీడీపీలో వివిధ కీలక పదవుల్లో సేవలందించారు. జిల్లా ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంటి బాధ్యతలతో పాటు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీసీ సెల్ అధ్యక్షుడిగా, పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేశారు. అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేతగా కార్యకర్తలతో సన్నిహితంగా మెలుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు.

**చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు :** ఈ సందర్భంగా రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కి, అలాగే వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నారా లోకేష్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**"ఇది పదవి కాదు... బాధ్యత" :** తన నియామకాన్ని పదవిగా కాకుండా పార్టీ బలోపేతానికి అప్పగించిన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. పార్టీ నమ్మకాన్ని నిలబెట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం :** చంద్రబాబు నాయుడు దార్శనికత, లోకేష్ యువ నాయకత్వంలో టీడీపీని గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. తన నియామకంపై శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## విఆర్ పురం మండలంలోని సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు వినతి



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.**

మండలంలో నెలకొని ఉన్న పలు సమస్యలను బుధవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయం వద్ద నిర్వహించిన గ్రీవెన్స్ లో ఎంపీపీ కారం లక్ష్మి, సిపిఎం బృందం పోలవరం జిల్లా కలెక్టర్ దినేష్కుమార్ కు వివరించి, సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. 2020లో శంకుస్థాపన చేసి పెద్దమటపల్లి నుంచి నరసింగపేట వరకు తవ్వి వదిలేసిన రోడ్డును నిర్మించాలనీ, రామవరం గ్రామంలో 104 కుటుంబాల ఇండ్లకు స్ట్రక్చర్ వేల్యూవేషన్ డబ్బులు చెల్లించాలనీ, కుందులూరు పంచాయతీ కారం గుంపు జంక్షన్ నుంచి ములకనపల్లి మీదుగా కోడేరు వరకు కొత్తగా బీటీ రోడ్డు నిర్మించాలనీ, జల్లి వారి గూడెం బంగారు గూడెం మధ్యలో కల్వర్టు నిర్మించాలనీ, కుంజవారిగూడెం గ్రామంలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయాలి మరియు పీసం గుంపు మడుగు గుంపు మధ్య రోడ్డు కల్వర్టులు మంజూరు చేయాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందించి తప్పకుండా పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు పంకు సత్తిబాబు, కారం సుందరయ్య, మండల నాయకులు పులి బొజ్జి, ఆసు లక్ష్మయ్య, పి.బాలరాజు, సోడి.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదవారికి పట్టెడన్నం పెట్టడమే కూటమి ప్రభుత్వ సంకల్పం


**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



కొత్తపేట మండలంలో పేద ప్రజలకు తక్కువ ధరలో ఆహారం అందించే లక్ష్యంతో అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్య అతిథిగా పాల్గొని క్యాంటీన్‌ను ప్రారంభించారు. రాష్ట్ర బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రెడ్డి అనంత కుమారి తదితరులు హాజరయ్యారు. ముందుగా అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద ప్రజల ఆకలి తీర్చడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు" అనే భావంతో స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, అప్పటి నుంచి ఇప్పటివరకు పేదల సంక్షేమమే పార్టీ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించి, పేదలకు రూ.5కే అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 207 అన్నా క్యాంటీన్లు పని చేస్తున్నాయని, రోజుకు లక్షలాది మందికి భోజనం అందుతున్నదని వివరించారు. 2019లో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ క్యాంటీన్లు నిలిపివేశారని విమర్శించారు. తిరిగి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో క్యాంటీన్లను పునఃప్రారంభించామని తెలిపారు. కొత్తపేటలో రోజుకు సుమారు 400 మందికి రూ.5కే భోజనం అందించనున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు అన్నా క్యాంటీన్ల ద్వారా కోట్లాది మందికి ఆహారం అందించామని పేర్కొన్నారు. రావులపాలెంలో కూడా త్వరలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే దీనిపై సానుకూల నిర్ణయం తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా క్యాంటీన్‌లో భోజనం వడ్డించి, ప్రజలతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. యువ నాయకుడు బండారు శ్రీకృష్ణ సందీప్ తన పుట్టినరోజు సందర్భంగా రూ.13,600 విరాళంగా అందించి ఆ రోజు భోజనాన్ని స్పాన్సర్ చేయడం విశేషం. ఆయనను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంతంశెట్టి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్లో సత్తా చాటిన సెయింట్ ఏన్ గ్లోరియా కాలేజి విద్యార్థులు

- హాజరైన 68 మంది విద్యార్థులు విజేతలే
- నూటికి నూరు శాతం ఫలితాలు.
- పట్టణంలో ప్రత్యేకతను చాటుకున్న జూనియర్ కాలేజీ.



**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో రామచంద్రపురం పట్టణంలో గల సెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజ్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించి తమ సత్తా చాటుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ విద్యారంగంలో 77 శాతం ఫలితాలు సాధించినా ఇక్కడ రామచంద్రపురం పట్టణంలో సెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే కాలేజీ విద్యార్థుల ప్రతిభను కనబరిచి నూటికి నూరు శాతం ఫలితాలను దక్కించుకున్నారు. బైపీసీ, ఎంపీసీ,మొదటి సంవత్సరంలో మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా నూరు శాతం ఫలితాలు సాధించి సంచలనం సృష్టించిన ఏకైక విద్యా సంస్థగా చెప్పవచ్చు.కాగా కాలేజీలో బైపిసి గ్రూపులో పిల్లి హర్ష భూరి కుమార్ 455 మార్కులకు గాను 451 , అలాగే తాతపూడి దృషిత అమూల్య ,455 మార్కులు కి 450 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. అలాగే ఎంపీసీ గ్రూపులో దెయ్యాల భార్గవి బిందుశ్రీ , ద్వారంపూడి అభిరామ రెడ్డి లు 470 మార్కులకు గాను 465, మార్కులు సాధించి ఔరా అనిపించారు. సాధారణంగా కాలేజీ స్థాయిలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడం అంత ఈజీ కాదు కాని రామచంద్రపురం పట్టణంలో సెయింట్ ఏన్ గ్లోరియా జూనియర్ కాలేజీ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే విద్యాపరంగా ఉత్తమమైన ఫలితాలతో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుందని చెప్పవచ్చు. ఈ విజయానికి సహకరించిన తల్లిదండ్రులకు విద్యార్థిని, విద్యార్థులకు కాలేజ్ స్టేఫ్ కి, యాజమాన్య తరుపున ఈసందర్భంగా కృతజ్ఞత అభినందనలు తెలియ జేసారు.

## ఇంటర్లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ ఫలితాలతో మోడరన్ విజయభేరి

**ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలలో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ రాష్ట్రస్థాయి మార్కులు సాధించి సరికొత్త టౌన్ రికార్డ్స్ సృష్టించినట్లు మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా రావు మాట్లాడుతూ సెకండ్ ఇయర్ ఎంపీసీ నందు పి.వి.వి.ఎస్.ఎస్. ఎస్. సంజన 990,ఎ.మనోజ్ 989,జి. పూజిత 989,తో పాటు సీనియర్ ఎంపీసీలో 980 మార్కులుపైబడి 15మంది విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ బైపీసీ నందు కె. గీతాశ్రీ 987,ఎ. ఎస్. ఎస్. ఆర్. ప్రసన్న 987 మార్కులు సాధించగా సీనియర్ బైపీసీ నందు 980 మార్కులు పైబడి ముగ్గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే సీనియర్ సీఈసీ నందు ఎం. కామేశ్వరి 974,టి. భువనేశ్వరి 968 సాధించగా 900 పైబడి ఐదుగురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఎంపీసీ నందు ఎస్. దీలీప్ శ్రీ వీరవెంకట్ 466,పి. ప్రశాంతి సౌజన్య 465,ఎ.అనిత 465 మార్కులు సాధించగా,జూనియర్ ఎంపీసీ నందు 460 పైబడి 20 మంది విద్యార్థులు సాధించారని తెలి పారు. అలాగే జూనియర్ బైపీసీ నందు కె.వెంకట శ్రీ నిఖిత 444 , ఎన్ సుధ 443 సాధించగా 400 పైబడి 20 మంది విద్యార్థులు సాధించినట్లు పేర్కొన్నారు. అలాగే జూనియర్ సిఈసీ నందు జె.సీతారత్నం 480, బి రేణుక 478 మార్కులు సాధించగా 450 మార్కులు పైబడి 7 గురు విద్యార్థులు సాధించినట్లు తెలిపారు. అలాగే జూనియర్ ఎంఈసీ నందు ఎ.దుర్గారావు 472 మార్కులు సాధించినట్లు రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు,ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ కె.సాయిరాం చౌదరి,ఇంటర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ఎస్. ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్ శ్రీనివాస్ తో పాటు జూనియర్ కాలేజీ స్టాప్ అభినందించారు.

## అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన ఎంపీ హరీష్ బాలయోగి

**ప్రజాభూమి ప్రతినిధి - అమలాపురం**



పేద వారి ఆకలి తీర్చాలనే లక్ష్యంతో, నాడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నా క్యాంటిన్ లు ఏర్పాటు చేసి అయిదు రూపాయలకే భోజనం అందించి అనేక మంది ఆకలి తీర్చారు. నేడు కూటమి ప్రభుత్వం అదే లక్ష్యంతో ముందుకు సాగిస్తూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోనలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ను స్థానిక ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తో కలిసి ఎంపీ హరీష్ బాలయోగి ప్రారంభించారు. కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విఆర్ పురం జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో 82% పాస్



**ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం**

మండల కేంద్రంలోని విఆర్ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మొదటి సంవత్సరం బైపిసి హెచ్ సి సిఏసి మొత్తం 44 మంది విద్యార్థులకు గాను 36 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 82% పాస్ పర్సంటేజ్ సంపాదించారు. ద్వితీయ సంవత్సరం బైపిసి హెచ్ఇసి సీఈసీ మొత్తం 50 మంది విద్యార్థులకు గాను 41 మంది విద్యార్థులు ఉత్తీర్ణత కాగా 82% పాస్ పర్సంటేజ్ రావడం జరిగింది. ద్వితీయ సంవత్సరం ప్రథమ స్థానంలో బొర్రా సాహితీ సౌజన్య బైపిసి 777, హెచ్ సి విద్యార్థిని వంజమ్ అమృత 639, సీఈసీలో కోట్ల దుర్గా వైష్ణవి 578 ప్రథమ స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సరం ప్రథమ స్థానంలో బైపీసీ విద్యార్థిని ఎనకనగిరి స్వాతి 455 మార్కులకు 378, హెచ్ఎసి జి నికిత 406/500, సిఇసి ముత్యాల దివ్యభారతి 306/500 మార్పులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. కాలేజీ ఉత్తీర్ణత శాతం 82 వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్.కె నాగులు మీరా తెలియజేశారు. కళాశాలకు మంచి ఉత్తీర్ణత శాతం వచ్చినందుకు అధ్యాపకులందరికీ ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయడానికి కృషి

- పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే విధంగా ఆసుపత్రి అభివృద్ధి
- కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు
- ఆసుపత్రి ముందు షెల్టర్ నిర్మాణానికి రూ.రూ.7లక్షల స్వంత నిధులు వెచ్చించిన ఎమ్మెల్యే బండారు

**ప్రజాభూమి ప్రతినిధి - కొత్తపేట**



కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని పేద, మధ్యతరగతి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించే విధంగా అభివృద్ధి చేయడం తమ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం ఆయన కొత్తపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సుమారు రూ. 50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో సమగ్ర ఆధునీకరణ పనులు చేపట్టినట్లు తెలిపారు. పురుషుల, స్త్రీల వార్డులకు సీలింగ్ ఏర్పాటు చేసి, నూతన ఫ్యాన్లు అమర్చినట్లు చెప్పారు. మరుగుదొడ్లలో పూర్తిగా పాడైన ప్లంబింగ్ వ్యవస్థను తొలగించి, ఆధునిక సదుపాయాలతో పునర్నిర్మాణం చేసినట్లు వెల్లడించారు. రోగుల సౌకర్యార్థం మంచాలు, పరుపులు మార్పు చేసి, చిన్నపిల్లల వార్డులో బేబీ వార్మర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాత కిటికీల స్థానంలో కొత్త యూపీవీసీ ఓపెన్ విండోలను ఏర్పాటు చేయడం, వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని మూడు వాటర్ కూలర్లను ఏర్పాటు చేయడం, ఆసుపత్రి పరిసరాల్లో పచ్చదనం పెంచేందుకు మొక్కలు నాటడం వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. అదనంగా, అస్తవ్యస్తంగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా మార్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. శానిటేషన్ విషయంలో ఎక్కడా రాజీపడబోమని, ఆసుపత్రి పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు కీలకమని ఎమ్మెల్యే తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ సహకారం అందిస్తున్న ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కంతంశెట్టి శ్రీనివాస్, పల్లికొండ సుధీర్ కుమార్, చిట్టూరి లక్ష్మి సేవలను అభినందించారు. ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, ఆసుపత్రి అభివృద్ధికి ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సహకారం మరువలేనిదని తెలిపారు. ఏ సమస్యను తెలియజేసినా వెంటనే స్పందించి పరిష్కారం చూపుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**వంద పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి కృషి**

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేయడానికి అన్ని విధా లా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 1999లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా ఈ ఆసుపత్రి 50 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయబడిం దని గుర్తుచేశారు. ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులతో ఆసుపత్రి కార్పొరేట్ స్థాయికి చేరువవుతోందని, రోగులకు అవసరమైన అన్ని సౌకర్యాలు, మందులు అందుబాటులో ఉంచుతున్నామని చెప్పారు. తన సొంత నిధులతో రూ.7 లక్షల వ్యయంతో ఆసుపత్రి ముందు షెల్టర్ నిర్మించినట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం కమిటీ సభ్యులు, వైద్యులు సమిష్టిగా కృషి చేస్తున్నారని, ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పష్టం చేశారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి

## -నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే న్యాయపోరాటం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

న్యాయవాదులు ఉదయ్ సింహారెడ్డి, యూసఫ్ లపై పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులను వెంటనే బార్ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. మున్సిపల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఆయా న్యాయవాదులపై కేసు నమోదు చేయడంపై బుధవారం న్యాయవాదుల సర్వసభ్య సమావేశం బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించి మున్సిపల్ అధికారులు కేసు ఇవ్వడమే తరువాయిగా ఎలాంటి విచారణ లేకుండా నమోదు చేయడం తగదన్నారు. పోలీసులు నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా కేసులు నమోదు చేయడంలో ఉన్న ఆంతర్యం ఏమిటో బహిర్గతం చేయాలన్నారు. న్యాయవాదులతో పాటు స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులను పోలీసులు పట్టించుకోకుండా ఏకపక్షంగా ఒత్తిళ్లకు తలొగ్గి న్యాయవాదులపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. ఆయా అంశాలపై న్యాయవాదులందరూ ఐకమత్యంతో న్యాయపోరాటం చేయాలని నిర్ణయించారు. అధ్యక్షులు సుదర్శన్ మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖల అధికారులు న్యాయవాదులతో సమన్వయం చేసుకొని సమస్యలను పరస్పరం పరిష్కరించుకోవాల్సి ఉంటుంది అన్నారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్య పరిష్కారానికి రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ నిర్వహణ





ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

"ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహణ" ఉరవకొండలోని బుధవారం నిర్వహించిన "ప్రజాదర్బార్" కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నాయకులు తమ సమస్యలను మంత్రి తెలియపరిచారు. మంత్రి స్వయంగా వారి సమస్యలను శ్రద్ధగా విని వినతిపత్రాలను స్వీకరించిన వెంటనే. ఫోన్ ద్వారా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన మంత్రి. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. తమ ప్రభుత్వానికి అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ సమానంగా ముఖ్యమని, అర్హులైన ప్రతి పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. ఉరవకొండ పట్టణంలోని రహదారి పక్కన తాటి ముంజులను విక్రయిస్తున్న పామిడి మండలం ఎద్దులపల్లి గ్రామానికి చెందిన చిరు వ్యాపారులతో కాసేపు కూర్చొని వారి బాగోగులు తెలుసుకుని.. వారు ఎక్కడి నుంచి ఇక్కడికి వచ్చి వ్యాపారం చేసుకుంటున్నారు, వాటిని ఎక్కడ నుంచి తెస్తున్నారు. రోజు ఎంత విక్రయిస్తున్నారు, ఎంత ఆదాయం వస్తోంది, వాటిని రైతుల వద్ద నుంచి ఎంతకు కొంటున్నారు అన్న అంశాలను ఆరా తీసి.. మీ పిల్లలు ఏం చేస్తున్నారు, చదువుకుంటున్నారా లేదా అని ఆరా తీసి చిరు వ్యాపారుల అభివృద్ధికి తగిన చొరవ చూపుతామని వారికి భరోసా ఇచ్చిన మంత్రి పయ్యావుల కేశవ్. ఈ కార్యక్రమంలో రైతులు, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పొలిట్ బ్యూరోలో ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి కాలవ, బాలకృష్ణకు చోటు




– ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

తెలుగుదేశం పార్టీలో అత్యున్నత నిర్ణయాక మండలి అయిన పొలిట్ బ్యూరోలో ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన ఇద్దరు సీనియర్ నేతలకు కీలక బాధ్యతలు దక్కాయి. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులును పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమిస్తూ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. బాలకృష్ణకు ప్రాధాన్యత పార్టీ ఆవిర్భావం నుండి వెన్నంటి ఉంటూ, అటు సినిమాల్లోనూ, ఇటు రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసిన బాలకృష్ణకు పార్టీలో అత్యున్నత పదవి లభించడంపై కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలవ శ్రీనివాసుల సీనియారిటీకి గుర్తింపు మాజీ మంత్రిగా, సీనియర్ నాయకుడిగా పార్టీ బలోపేతానికి కాలవ శ్రీనివాసులు అందిస్తున్న సేవలను గుర్తించిన అధిష్టానం, ఆయనకు ఈ బాధ్యతలను అప్పగించింది. జిల్లా రాజకీయాల్లో జోష్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు ఏకకాలంలో పొలిట్ బ్యూరోకు ఎంపిక కావడంతో ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. పార్టీ అభివృద్ధిలో వీరిద్దరూ కీలక పాత్ర పోషిస్తారని, రాబోయే రోజుల్లో పార్టీ నిర్ణయాల్లో వీరి భాగస్వామ్యం మరింత బలోపేతం అవుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నియామకాల పట్ల జిల్లావ్యాప్తంగా టీడీపీ నాయకులు, అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.

# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## అగ్నిమాపక అధికారి ప్రభాకర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్ సూచించారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో హిందూపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ , గురునాథ్ టాకీస్ సర్కిల్, మేళాపురం సర్కిల్, రహమత్ పురం సర్కిల్, రైల్వే స్టేషన్, చిన్న మార్కెట్ సర్కిల్లలో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. దీనికి తోడు అగ్నిప్రమాదాలు చోటు చేసుకుంటే బాధితులను కాపాడే విధానాలను, మంటలను ఆర్పే పద్ధతులను ప్రయోగాత్మకంగా ప్రదర్శించారు. అగ్ని ప్రమాదాలు ఎక్కడైనా జరిగితే వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కు రూ. 1.50 కోట్ల విలువ చేసే ఎల్ఈడి వీడియో వాల్ డిస్ప్లే స్క్రీన్ అందజేత

## మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వితరణ





ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో నూతనంగా ఏర్పాటవుతోన్న ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ కు రూ. 1.50 కోట్ల విలువ చేసే ఎల్ఈడి వీడియో వాల్ డిస్ప్లే స్క్రీన్ అందజేత మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వితరణ జిల్లా ఎస్పీ పి.జగదీష్ కి ఎల్ఈడి వీడియో వాల్ డిస్ప్లే స్క్రీన్ ను బుధవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో అందజేసిన మొబిస్ కంపెనీ కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రూ. 1.50 కోట్ల విలువ చేసే ఎల్ఈడి వీడియో వాల్ డిస్ప్లే స్క్రీన్ ను అందజేసిన మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ (హుండాయ్ అనుబంధ) కంపెనీ వారిని అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్ఫూర్తితో జిల్లాలో భద్రత, నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణలతో పాటు రోడ్డు ప్రమాదాల కట్టడి, మహిళల భద్రతలో కూడా ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ పాత్ర కీలకమని ఎస్పీ స్పష్టం మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ వారు ఈ సామాగ్రి అందజేయడంలో చొరవ చూపిన ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్ ను అభినందించి సన్మానించిన జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమంలో మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ యాంగ్ ఇయాంగ్ డియెక్, ఆ కంపెనీ హెచ్ ఆర్ జి ఏ కోఆర్డినేటర్ హు మిన్ హో, హెచ్ ఆర్ జి ఏ హెచ్ ఓ డిపి.ఎన్ శ్రీనివాస్, లీగల్ కో ఆర్డినేటర్ యంగ్ జూంగ్ అహ్నా, సిఎస్ఆర్ ఇన్చార్చి సింధుజ, ఇటుకలపల్లి సి.ఐ హేమంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతపురంలో నూతనంగా ఏర్పాటవుతున్న ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ పని విధానం ఇలా ఉండబోతోంది. ఇంటిగ్రేటెడ్ పోలీస్ కమాండ్ కంట్రోల్ అనేది ఆధునిక సాంకేతికతను ఉపయోగించి పోలీస్ కార్యకలాపాలను ఒకే కేంద్రం నుంచి పర్యవేక్షించే వ్యవస్థ. ఇది ముఖ్యంగా నగరంలోని భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవల సమన్వయం కోసం ఉపయోగపడుతుంది. పని విధానం డేటా సేకరణ నగరంలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు డ్రోన్లు, ట్రాఫిక్ సెన్సర్లు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు (ఉఖ్రశ్రీ 100 / 112) సోషల్ మీడియా మానిటరింగ్ కమాండ్ సెంటర్ అన్ని సమాచారం ఒక కేంద్రానికి వస్తుంది. పెద్ద స్క్రీన్లపై రియల్-టైమ్ వీడియోలు, మ్యాప్స్ చూపిస్తారు. సాఫ్ట్వేర్ ద్వారా డేటాను విశ్లేషిస్తారు. విశ్లేషణ ఆధారంగా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడం ట్రాఫిక్ జామ్, ప్రమాదాలు ముందుగానే గుర్తించడం నేరాల ప్యాటర్న్ను అంచనా వేయడం ప్రతిస్పందన దగ్గరలో ఉన్న పోలీస్ వాహనాలకు సమాచారం పంపించడం అవసరమైతే అంబులెన్స్, ఫైర్ సర్వీసులకు అలర్ట్ ఇవ్వడం వెంటనే సంఘటనా స్థలానికి బలగాలను పంపించడం జరుగుతుందన్నారు.

# చైన్ స్నాచింగ్ కేసు ఛేదన-ముద్దాయి అరెస్ట్ -రూ.9 లక్షల బంగారం స్వాధీనం



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండలంలో జరిగిన చైన్ దొంగతనం కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే ఛేదించారు. కిరికెర గ్రామ పరిధిలోని సూర్య కోచ్ ఫ్యాక్టరీ సమీపంలోని మారుతీ లేఔట్లో చోటుచేసుకున్న ఈ ఘటనలో ముద్దాయిని అరెస్ట్ చేసి, దొంగిలించిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఈ విషయంపై పట్టణంలోని అప్ గ్రేడ్ స్టేషన్ లో సిఐ ఆంజనేయులు వివరాలను వెల్లడించారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం సుమారు 5.30 గంటల సమయంలో కిరికెర గ్రామానికి చెందిన సుశీల (49) తన ఇంటి ముందు అనారోగ్యంతో కూర్చొని ఉండగా, అప్పలకుంట గ్రామానికి చెందిన జి.అనిల్ (29) అనే వ్యక్తి ఆమెను గమనించాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ముందుగా నీరు అడిగి ఆమెను మోసం చేసి, వెంటనే ఆమె మెడలో ఉన్న రెండు పొరల బంగారు మాంగల్యాన్ని లాక్కొని పరారయ్యాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, వెంటనే నేరస్థలాన్ని పరిశీలించారు. సాక్షుల సమాచారం ఆధారంగా అనిల్పై అనుమానం వ్యక్తమవడంతో ఎస్సై సజ్జప్ప, ఏఎస్ఐ శ్రీరాములు, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్లు రవి కుమార్, గిరి ప్రసాద్ ప్రత్యేక బృందం ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఫలితంగా ముద్దాయి అనిల్ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి సుమారు రూ.9 లక్షల విలువైన 60 గ్రాముల బంగారు ఆభరణాలు, దొంగతనానికి ఉపయోగించిన హీరో ఫ్యాషన్ ప్రో మోటార్ సైకిల్ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. అనిల్ను హిందూపురం కోర్టులో హాజరుపరచగా, ఈ నెల 27వ తేదీ వరకు రిమాండ్ విధించారు. ఈ సందర్భంగా కేసును వేగంగా ఛేదించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# ఇంటర్ బైపీసీ ఫలితాల్లో మెరిసిన జర్నలిస్టు తనయ నిత్యశ్రీ

## 1000కి 978 మార్కులతో జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ

## - తల్లి ఆశయమే లక్ష్యంగా కష్టపడి చదివిన విద్యార్థిని



ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

విద్యాశాఖ బుధవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాప్తాడు మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ శ్రీనివాసులు, దివంగత ఉమాదేవి దంపతుల కూతురు నిత్యశ్రీ అద్భుత ప్రతిభ కనపరిచింది. ఇంటర్ బైపీసీ విభాగంలో ఈమె 1000 మార్కులకు గాను 978 మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. బాల్యం నుంచి ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యనభ్యసించిన నిత్యశ్రీ, ఇంటర్మీడియట్ చిలమత్తూరు మండలం టేకులోడులోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించింది. ఏడాది క్రితం తల్లి ఉమాదేవి అనారోగ్యంతో మరణించినప్పటికీ, ఆ బాధను దిగమింగుకుని తన తల్లి కలను సాకారం చేయాలనే దృఢ సంకల్పంతో ఏమాత్రం కుంగిపోకుండా చదివి ఈ విజయాన్ని సొంతం చేసుకుంది. తండ్రి, విశాలాంధ్ర రాప్తాడు రిపోర్టర్ బుడగల శ్రీనివాసులు, పెద్దమ్మ కుమారి, బీటెక్ సెకండియర్ చదువుతున్న సోదరుడు అక్షయ్ సాగర్, కుటుంబ సభ్యులు, కళాశాల ఉపాధ్యాయుల నిరంతర ప్రోత్సాహంతోనే ఈ ఘనత సాధించానని నిత్యశ్రీ పేర్కొంది. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి సేవ చేయడమే తన లక్ష్యమని ఆమె తెలిపింది. ఒక సాధారణ జర్నలిస్టు కుటుంబం నుంచి వచ్చి, ప్రభుత్వ కళాశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల స్థానిక ప్రజలు, బంధువులు, జర్నలిస్టు మిత్రులు సీనియర్ జర్నలిస్టులు డి రాజా హెుస్నూర్, బీవీ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ నిత్యశ్రీని అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో సువర్ణభారతి విద్యార్థుల ప్రతిభ

## -విద్యార్థినిలను అభినందించిన యాజమాన్యం




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ఇంటర్ బోర్డు బుధవారం విడుదల చేసిన ఇంటర్ జూనియర్, సీనియర్ పరీక్షా ఫలితాలలో సువర్ణ భారతి కళశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచి రికార్డు సృష్టించినట్లు ప్రిన్సిపాల్ నీలకంఠరెడ్డి, ఎఓ అనిల్ కుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులను కళాశాల ఆవరణంలో ఘనంగా అభినందించారు. అదే విధంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు మిఠాయిలను తినిపించారు. ఈ సందర్భంగా నీలకంఠరెడ్డి ఫలితాలను వివరిస్తూ సీనియర్ ఎంపిసి గ్రూపులో 1000 మార్కులకు గాను అనుషా 990 సాధించి పట్టణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ప్రణీత-986, బైపిసిలో గ్రూప్ లో శైలజ 986/1000, అక్షిత 985/1000, ఎంఈసీ గ్రూప్ లో మహిమ 968/1000, సిఈసి గ్రూప్ లో చందన 967/1000 సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో ఎంపిసిలో 470 మార్కులకు గాను సంధ్య బాయి 465, మానస 464, పర్ణిత 464, మైత్రి 463, నమ్రత 461, నేహా రెడ్డి 461, సంజనా 461, బైపిసి గ్రూప్ లో 455 మార్కులకు గాను ఆఫియా 448, అలేఖ్య 447, దీక్ష 446, ఎంబైపిసి గ్రూప్ లో అబ్బా 444/455, ఎంఈసి గ్రూప్ లో 500 మార్కులకు గాను భాను ప్రకాష్ 495, వెన్నెల 494, శరణ్ 493, సిఈసిలో 500 మార్కులకు గాను అఫియా అంజుమ్ 492, చిన్ని 492, చైతన్య 490 మార్కులను సాధించడంతో పాటు కళాశాలలో అన్ని గ్రూపులలో విద్యార్థులు ఉత్తమ మార్కులను సాధించి రాష్ట్ర, జిల్లా స్థాయిలో రికార్డు సృష్టించారన్నారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసివచ్చి ఈ ఘన విజయ న్ని సాధించారని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మే 1 నుండి ఉచిత వేసవిబడులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణం త్యాగరాజనగర్ లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో రాజ్యలక్ష్మి డెకరేషన్ నాగరత్న, మోహన్ కుమార్ దంపతుల సౌజన్యంతో మే నెల 1 వ తేదీ నుంచి జూన్ నెల 1వ తేదీ వరకు ఉచిత వేసవిబడిని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కె.సాయికళ, కె.మాళప్ప దంపతులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వస్తు రూపేణా దాతలు అందించే సాయంతో 28 సంవత్సరాల నుండి ఉచిత వేసవిబడులు నిర్వహిస్తున్నామన్నారు. నిరక్షరాస్యత తగ్గించి బాల కార్మికవ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా 1999 యేడాది నుండి విద్యాభివద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరాటే, కంప్యూటర్, యోగ, క్రీడలు, సంగీతం, నృత్యాలు, చిత్ర లేఖనం, చక్కని దస్తూరి తదితర విద్యలలో విలువలతో కూడిన శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. 6-14 సం.రాల చిన్నారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# సత్తాచాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

## ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సీఈసీ గ్రూపులో ప్రథమ సంవత్సరం విద్యార్థిని జయశ్రీ 500 మార్కులకు గాను ఏకంగా 494 మార్కుల సాధించి జిల్లాలోని ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ప్రస్తుతం కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు ఫలితాల్లో పోటీ పడుతున్నప్పటికీ ప్రభుత్వ కళాశాల విద్యార్థిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థి కృషితో పాటు అధ్యాపకులు నిరంతరం శ్రమించడంతోనే మంచి ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. ఇదే విధంగానే కళాశాలలో మిగిలిన గ్రూపులలో సైతం విద్యార్థులు మంచి ఫలితాలను సాధించినట్లు తెలిపారు..

# ఇంటర్ ఫలితాల్లో రాణించిన ఎల్.ఆర్.జి విద్యార్థుల ప్రతిభ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఎల్.ఆర్.జి కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బ్రహ్మ చారి, అకాడమిక్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఫలితాలపై వారు మాట్లాడుతూ, కళాశాలలో సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకుగాను కే.మనోజ్ 989, సీనియర్ బైపీసీలో



చంద్ర చేతన 988, సీనియర్ ఎంఇసి లో గౌతమి, హన్సిక 978, సీనియర్ సిఇసిలో అంజుమ్ నిఖత్ 971 మార్కులను సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఫలితాలలో ఎంపీసీ విభాగంలో సి.తేజు 466/470, జూనియర్ బైపీసీలో చరణ్ 452/455, జూనియర్ ఎంఈసి లో హర్షిత 490 /500, జూనియర్ సీఈసీ లో లైబా ఫాతిమా 486 /500, ఎంబైపిసిలో కవిత 453/455 మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు సీనియర్ జూనియర్ విద్యార్థులందరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి కళాశాల పేరును నలుదిశల చాటారన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కళాశాల కార్యదర్శి బాల సుందరంతో పాటు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.










## సత్తా చాటిన బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్

ప్రజా భూమి -బ్యూరో లక్కిరెడ్డిపల్లి

ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కాలేజ్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల చైర్మన్ బీరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ కళాశాల ప్రారంభం నుండి ఐఐటి నీట్ ఫలితాలలో సత్తా చాటుతున్న బీరం విద్యార్థులు ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయాలకు చిరునామాగా మార్చారు అని అన్నారు.

ఎంపీసీలో 470 మార్కులకు గాను బండి ప్రణీత్ రెడ్డి - 467
షేక్ అబ్దుల్ మోహిత్ - 467
సి జగన్మోహన్ రెడ్డి - 466
బి ఓబుల్ రెడ్డి - 466
డి వెంకట హాసిని - 465
పి సాయి జస్వంత్ రెడ్డి - 465
ఎన్ నవీన్ కుమార్ రెడ్డి - 465
పి మహమ్మద్ సేఫ్ - 465
బైపీసీలో - 455 గాను
ఎఫ్ షేక్ రైదా ఐమన్ - 451
కె లాస్య అమృతప్రియ - 450
దార హస్మిత - 450
రెండవ సంవత్సరం ఫలితాలలో 1000 మార్కులకు గాను
టీ ప్రణతి రెడ్డి - 992
డి సృజన్ మాన్య - 989
సి లిఖితారెడ్డి - 989
జి వెంకట భావన - 988



జి భాగ్యశ్రీ - 987
జి తస్లీమ్ భాను - 986
ఎస్ ఉస్మాన్ -986
కే వెంకట మేఘన - 985
షేక్ అప్సర్ - 985
సి పూజిత రెడ్డి - 985

మొదటి సంవత్సరం ఎంపీసీలో 460 కి పైగా మార్కులు 51 మంది విద్యార్థులు, బైపీసీలో 440 పైగా మార్కులు 19 మంది విద్యార్థులు రెండవ సంవత్సరం ఫలితాలలో 980 పైగా 27 మంది విద్యార్థులు సాధించారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ సరస్వతమ్మ మాట్లాడుతూ విద్యార్థిలందరూ ఇప్పుడు సాధించిన విజయాన్ని పునాదిగా చేసుకుని భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆశీర్వదించారు. డైరెక్టర్ బీరం స్వాతి మాట్లాడుతూ బోర్డు ఫలితాలలో మా విద్యార్థులు సాధించిన విజయాలు రాబోయే ఐఐటి నీట్ ఫలితాలకు నాంది అని అన్నారు .ఫలితాల సాధనకు కృషిచేసిన అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ భాస్కర్ రెడ్డి, హేమచంద్ర, బషీర్, శ్రీనివాసులు రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధవటంలో ప్రభుత్వ భూముల ఆక్రమణల తొలగింపు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల పరిధిలోని కమ్మపాలెం ఆంజనేయ స్వామి గుడి వెనుక ఉన్న సర్వే నంబర్ 207లోని సుమారు 25 ఎకరాల ప్రభుత్వ రెవెన్యూ (డీకేటీ) భూమిని కొందరు స్థానికులు ఆక్రమించి మామిడి చెట్లు నాటారు. జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఆర్డీవో మురళి ఆదేశాల మేరకు తహశీల్దార్ ఆకుల తిరుమల బాబు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జేసీబీలతో ఈ ఆక్రమణలను తొలగించారు. తొలగింపు ప్రక్రియను స్థానికులు అడ్డుకోవడంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. అయితే ఎస్సై హారిక నేతృత్వంలోని పోలీసులు జోక్యం చేసుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇప్పటివరకు 7 ఎకరాలకు పైగా భూమిని స్వాధీనం చేసుకున్నామని, సిద్ధవటం పరిసరాల్లోని ప్రభుత్వ భూములను ప్రజా అవసరాల కోసమే వినియోగిస్తామని తహశీల్దార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ ప్రసాద్ బాబు, విలేజ్ సర్వేయర్ మాధురి, వీఆర్వోలు మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో పర్యటించిన కమిషనర్



ప్రజాభూమి కడప: నగరపాలక సంస్థ కమిషనర్ రాకేష్ చంద్ర బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా నగరంలోని నార్త్ జోన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నగరంలో కొనసాగుతున్న పారిశుధ్య పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా నాణ్యతతో సమయానికి పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు అందించారు. అదేవిధంగా పాత బస్టాండ్ నుంచి వైవి స్ట్రీట్ వంటి ముఖ్య ప్రాంతాల వరకు పర్యటించి, స్థానిక పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశించారు. నగర అభివృద్ధికి సంబంధించిన పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశుధ్య పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ..... సిబ్బందికి సూచనలు ఇస్తున్న కమిషనర్ రాకేష్ చంద్రం...

## పీలేరు ట్రాఫిక్ సమస్యకు తాత్కాలిక పరిష్కారం -కొత్త తారు రోడ్డు పనులకు శ్రీకారం

ప్రజభూమి :పీలేరు



పీలేరు పట్టణంలో ప్రజలకు సౌకర్య వంతమైన రవాణా కల్పించేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఎల్బీఎస్ రోడ్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రైల్వే గేట్ వద్ద రహదా రిని తాత్కాలికంగా మూసి వేశారు. దీంతో వాహనాలన్నీ పీలేరు పాత బస్టాండ్ మీదుగా మళ్లించడంతో అక్కడ తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ సమస్యకు తాత్కాలిక పరిష్కారంగా, పీలేరు సదుం రోడ్డులో కొత్తపేట నుండి రత్నం స్కూల్ వరకు కొత్తగా తాత్కాలిక తారు రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బుధవారం ఈ పనులకు పీలేరు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవడం తమ బాధ్యత అని తెలిపారు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు ఈ తాత్కాలిక రహదారి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. అలాగే అభివృద్ధి పనుల్లో ప్రజల సహకారం అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## మాధవరంలో ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు



ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని, మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధి లోని సచివాలయం-2 వద్ద డా.బి.ఆర్. అంబేద్కర్ 135వ జ యంతి వేడుకలను మాధవరం-1 యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 'జై భీమ్' నినాదాలతో ఆ మహనీయుడి సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సేవకులు లింగం సతీష్, హ్యాపీ కిడ్స్ స్కూల్స్ చైర్మన్ కుడుముల అనిల్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి దేరంగుల శ్రీకాంత్, ఎన్ఆర్ఐ టీడీపీ నాయకులు చలపాటి చంద్ర, రాష్ట్ర పద్మశాలి యువజన విభాగం కార్యదర్శి అవ్వారు రవిశంకర్, చేనేత విభాగ కార్యదర్శి శ్రీరాందాస్ వెంకట్ మరియు జై భీమ్ టీమ్ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్య క్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికీ విందు ఏర్పాటు చేశారు.

## అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్త వహించాలి-ఫైర్ ఎస్సై గుణశేఖర్ రెడ్డి

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య




ముఖ్యంగా పెట్రోల్ బంకు గ్యాస్ గోడలు వద్ద అగ్ని ప్రమాదాలు జరక్కుండా జాగ్రత్తలు పాటించాలని అగ్నిమాపక ఫైర్ ఎస్సై .గుణశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారకోత్సవాలలో భాగంగా లక్కిరెడ్డిపల్లి లోని హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నివాసాలు నివసిస్తున్నారు జాగ్రత్తలు పాటించాలన్నారు. సి ఐ కృష్ణంరాజు ఎస్సై జి శోభ. మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎండి షఫీ నాయక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపెద్ద పరిశ్రమల్లోనే ఇలాంటి సంఘటన జరుగుతాయని ఇలాంటి సంఘటన జరగకుండా ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా సిలిండర్ నుంచి గ్యాస్ లీక్ కాకుండా జాగ్రత్తగా తీసుకోవాలని పెట్రోల్ బంకు వద్ద వాహనదారులు తమ జాగ్రత్తలు పాటించాలని వీటిపై జాగ్రత్తలు పాటిస్తున్నారని కార్డాన్ దయాక్సైడ్ అందుబాటులో ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది తెలుగు యువత కొలిమి పకీరయ్య అన్నమయ్య జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు విజయభాస్కర్ పఠాన్ సాదుల్లా ఎమ్మార్పీఎస్ జాయింట్ యాక్షన్ టీం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గంగాధరం తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా పుష్పలత నాయక్

ప్రజాభూమి, కడప



వేంపల్లి మండలంలోని బక్కన్నగారి పల్లెకు చెందిన ఇస్లావత్ పుష్పలత నాయక్‌ను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు కడప బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమా వేశంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పుష్పలత నాయక్ మాట్లాడుతూ రైతుల సేవ చేయడానికి అవకాశం లభించడం సంతోషంగా ఉందని తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఆమె స్పష్టం చేశారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల పవన్ కుమార్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## పోరుమామిళ్ళ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ - నారిశెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తున్న నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ,రైతులకు అన్ని రంగాల్లో వెన్నుదన్నుగా ఉందన్నారు .మహిళా రిజర్వేషన్ బిల్ నారిశక్తి కోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడీకి మహిళల తరుపున ధన్యవాదాలు తెలిపారు .వేసవి కాలంలో పెరుగుతున్న నీటి ఎద్దడిపై తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. రైతాంగానికి నీరు జీవనాడి అని పేర్కొంటూ, ప్రతి చుక్క నీటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తేనే నీటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాసీన్ , ఉపాధ్యక్షులు సి బాషా ,రాజశేఖర్ చెన్ను , తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు , ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఎంపీటీసీలు అన్ని శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ నియామకం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం రాష్ట్ర కమిటీలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడుని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినట్లు యనమల సుధాకర్ తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారిని గుర్తిస్తూ రాష్ట్ర పోలిట్ బ్యూరో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం సంతోషంగా ఉ ందన్నారు. పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకుడు రితీష్ రెడ్డి, తెలుగుదేశం నాయకులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పాఠశాలలో మజ్జిగ పంపిణీకి వాసవి క్లబ్ విరాళం

ప్రజాభూమి, పులివెందుల



వేసవి సందర్భంగా మార్చి ఒకటో తేదీ నుండి మధ్యాహ్నం భోజనం తోపాటు విద్యార్థులకు మజ్జిగ అందజేస్తున్నటువంటి పులివెందుల పట్టణ వాసవి క్లబ్ గవర్నమెంట్ హై స్కూల్ మెయిన్ అహోబిలాపురం పులివెందుల నందు కృతజ్ఞత సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. వాసవి క్లబ్ వారు పదివేల రూపాయలు పాఠశాలకు విరాళముగా అందజేయడం జరిగినది. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గారు వారి సహకారానికి కృతజ్ఞతలు తెలియజే శారు. వారి సేవా భావాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు కూడా రేపు సమాజ సభ్యులైనప్పుడు ఇలాగే సేవా కార్యక్రమాలలో పాల్గొనవలెనని ఒక సందేశాన్ని ఈ సమావేశం ద్వారా వివరించడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థు లు గొప్ప స్థానాలలో ఉ



న్నారని మీరు కూడా మంచి మంచి స్థాయికి వెళ్లి సమాజ సేవా కార్యక్ర మాలలో పాల్గొని ప్రజల అభిమానాన్ని పొందవ లెనని ఈ సమావేశానికి హాజరైనటువంటి వ్యక్తులు విద్యార్థు ల ఉద్దేశించి చెప్పడం జరిగింది. ఈ సమావేశం లో పులివెందుల వాసవి క్లబ్ తరపున వాసవి క్లబ్ అధ్యక్షుడు మాలేపాటి హరిబాబు పులివెందుల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దేశ శ్రీనివాసు లు,డిస్టిక్ వైస్ గవర్నర్ పబ్బతి దక్షిణామూర్తి , డిస్ట్రిక్ట్ ఇన్చార్జ్ సరస్వతీ పథకం నిర్వాహకులు మేడం దినేష్ కుమార్ ,ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ దిండుకుర్తి నాగభూషణం ,రీజినల్ చైర్ పర్సన్ సగల మహేంద్ర బాబు, జోనల్ చైర్ పర్సన్ రొట్టెల వినోద్ కుమార్ , వాసవి క్లబ్ సెక్రటరీ పబ్బతి ప్రవీణ్ కుమార్, ట్రెజరర్ మెంటా హరి కిషన్, క్లబ్ సభ్యులు రాజశేఖర్ గుప్తా, జనార్ధన్ లు పాల్గొన్నారు.

## ఉపాధిపనులు తనిఖీ పథకాశాంచాలకులు వెంకటరత్నం

ప్రజాభూమి :పీలేరు



కంభంవారిపల్లి మండలం మోటుపల్లెవండ్లపల్లి గ్రామపంచాయతీ గాజులపల్లె లొ పథక సంచాలకులు వెంకట రత్నం ఉపాధి హామీ పథకం నందు జరుగు తున్న కాలువలో పూడిక తీత పనులు పరిశీలించారు. శ్రామికులతో మాట్లాడుతూ వడదెబ్బకు గురి కాకుండా



తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి 11.00 వరకు పని చేయాలనీ చూసించారు. దినసరి వేతనం 307 /- రూపాయలు పడునట్లు కొలతలు ప్రకారం పని చేయాలనీ తెలిపారు. అనంతరం ఉపాధి సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో అడిగిన ప్రతి ఒక్కరికి పని ఇవ్వాలని తెలియజేసారు. పని ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసిన సిబ్బంది పై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని తెలియచేసారు.వారి వెంట ఘాజూం శ్రీనివాసులు, వీజూంశీ సుధాకర్ , ఘాజూశీ నాగరాజు మరియు ఉపాధి సిబ్బంది కూలీలు పాల్గొన్నారు

## గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభా

ప్రజభూమి :పీలేరు




భివృద్ధికంభవారిపల్లి మండలం, అన్నమయ్య జిల్లాలోని గ్యారంపల్లి గురుకుల జూనియర్ కళాశాల విద్యార్థులు 2026 విద్యా సంవత్సరంలో విశిష్ట ప్రతిభ చూపారని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో బైపీసీ, ఎంపీపీసీ, ఎంఈసీ గ్రూపుల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారని పేర్కొన్నారు. జూనియర్ బైపీసీ విభాగంలో హేమంత్ కుమార్ 450/455 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత ఆనంద్ కుమార్ 449/455, మునిశంకర్ 448/455, రోహిత్ కృష్ణ 448/455 మార్కులతో ప్రతిభ చూపారు. సీనియర్ బైపీసీ విభాగంలో కార్తీక్ 985/1000, వీరేష్ 983/1000, హర్షవర్ధన్ 980/1000, కుమార్ 980/1000 మార్కులు సాధించారు. ?సీనియర్ ఎంపీపీసీ విభాగంలో అజయ్ 985/1000, నవీన్ కుమార్ 986/1000, మనోజ్ కుమార్ 988/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఎంపీపీసీ విభాగంలో రాంచరణ్ తేజ్ 464/470, అవినాష్ 462/470, దివాకర్ నాయక్ 462/470 మార్కులు సాధించారు. జూనియర్ ఎంఈసీ విభాగంలో అశోక్ 492/500, శివ 490/500,మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు అయన విదర్థుల అభినందనలు తెలిపారు

## పీలేరు మార్కెట్ యార్డ్ నందు అన్న క్యాంటీన్ ను ప్రారంభించిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి.

ప్రజభూమి :పీలేరు



డబ్బు కోసం ఓటు వేయడం ప్రజాస్వామ్యానికి హానికరమని పేర్కొంటూ, ప్రజాసేవ చేసే వారికే మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పీలేరు మార్కెట్ ఆవరణంలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. తక్కువ ధరలో నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. పేదలు, కార్మికులు, రోజువారీ కూలీలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల హక్కులను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శిగా శనివారపు మోహన్ రెడ్డి నియామకం



హర్షం వ్యక్తం చేసిన నేతలు

ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో సిద్ధవటం మండలం, జ్యోతి గ్రామానికి చెందిన శనివారపు మోహన్ రెడ్డికి సముచిత స్థానం దక్కింది. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే మోహన్ రెడ్డిని, ఆయన సేవలను గుర్తించిన అధిష్ఠానం ఆయనను రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది. గతంలో మండల అధ్యక్షుడిగా పనిచేసిన మోహన్ రెడ్డికి రాష్ట్రస్థాయి పదవి దక్కడం పట్ల స్థానిక టీడీపీ నేతలు సంతోషం వ్యక్తం చేశారు. నిబద్ధత గల నాయకుడికి గుర్తింపు లభించడం శుభపరిణామమని వారు పేర్కొన్నారు.

## మహిళా శక్తి -- దేశ ప్రగతికి బలమైన పునాది! - బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఏప్రిల్ 16 పార్లమెంట్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆద్వర్యం లో కీలక ఘట్టం కి అడుగుపడబోతుంది. అసాధ్యం అనుకున్న దశాబ్దాల కలను సుసాధ్యం చేసేవిధంగా ,భారత దేశ ప్రగతిలో మహిళల పాత్రను మరింత విస్తరించేందుకు, మహిళల సాధికారతకే కాకుండా మన ప్రజాస్వామ్యాన్ని మరింత బలపరిచే మార్గం కి సుగమం అవుతుందన్నారు . మహిళలు నిర్ణయాత్మక స్థానాల్లోకి వస్తే సమాజంలో సమతుల్యత, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. 33% రిజర్వేషన్‌తో చట్టసభల్లో సగర్వంగా అడుగుపెట్టనున్న నారీశక్తి - ఇది కేవలం ఒక చట్టం కాదు, ఇది మహిళల సాధికారతకు కొత్త దిశ. సమాన హక్కులు, సమాన అవకాశాలతో ముందుకు సాగే నూతన భారతానికి ఇది గొప్ప అడుగు అన్నారు . మహిళా సాధికారత అనేది వికసిత బారత్ కు నాంది అవుతుంది , ప్రపంచం లో భారత గౌరవం మరింత పెరుగుతుంది అని అన్నారు .

## జ్యోతి గ్రామంలో ఘనంగా ఐదో విడత భూ రీ-సర్వే



ప్రజభూమి, సిద్ధవటం: మండలంలోని జ్యోతి గ్రామంలో బుధవారం ఉదయం ఐదో విడత భూ రీ-సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జ్యోతి గ్రామంలో రీ-సర్వే ప్రక్రియ చేపట్టడం సంతోషదాయకమని, దీనివల్ల రైతులకు తమ భూములపై స్పష్టమైన హద్దులు ఏర్పడతాయని పేర్కొన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి ఈ సర్వే ఎంతో దోహదపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విలేజ్ సర్వేయర్లు, వీఆర్వో , వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
గురువారం 16 ఏప్రిల్ 2026

# తిరుపతి, చంద్రగిరిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న మంత్రి లోకేష్.

## తిరుపతిలో ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్.



ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి రూరల్ 15
తిరుపతిని స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతామనే యువగళం హామీ కార్యరూపం దాలుస్తోంది. తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో ఏడాదిలో రూ.35 కోట్లకు పైగా నిధులు కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం తిరుపతి పట్టణం గొల్లవాని గుంటలో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, అకాడమీలను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. శాప్, తుడా సహకారంతో రూ.10.10 కోట్ల నిధులు వెచ్చించి ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను నిర్మించారు. ముందుగా క్రీడా ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ తో పాటు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ అకాడమీలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. క్రీడా ప్రాంగణం మొత్తం కలియతిరిగారు. ఈ సందర్భంగా క్రికెట్, కబడ్డీ, కోకో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ క్రీడాకారులతో గ్రూప్ ఫోటో దిగారు. కొద్దిసేపు వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం ఎన్టీఆర్ క్రికెట్ స్టేడియంతో పాటు ఎన్టీఆర్ క్రికెట్ పెవిలియన్ ను ప్రారంభించారు. భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాల్ రాజ్, ఇతర క్రీడాకారులతో కలిసి కొద్దిసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులతో సంభాషించి వారిని ఉత్సాహపరిచారు. క్రీడా ప్రాంగణంలో ప్రణీత్ ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. ఎన్టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను క్రికెట్ మైదానం, ఖోఖో, కబడ్డీ, ఖఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్, ఆర్చరీ కోర్టులతో పాటు పలు క్రీడా సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. ఈ సముదాయం క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడంతో పాటు ఈ ప్రాంత భవిష్యత్ క్రీడాకారులను తీర్చిదిద్దడంలో కీలకపాత్ర పోషించనుంది. అంతకుముందు తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో రూ.5.35 కోట్ల వ్యయంతో కరణం మల్లీశ్వరి వెయిట్ లిఫ్టింగ్ అకాడమీ, 200 మంది క్రీడాకారులకు వసతి సదుపాయం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన జూనియర్ బాక్సింగ్ రింక్ ను ప్రారంభించారు. గూడూరు నియోజకవర్గం కోటలో రూ.2.31 కోట్ల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం, సూళ్లూరుపేటలో రూ.2.70 కోట్ల వ్యయంతో క్రీడా వికాస కేంద్రం నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. రేణిగుంట ఏపీఎస్టీఆర్ఈఐఎస్ స్కూల్ లో రూ.80 లక్షల వ్యయంతో ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రవాణ, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు, చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి.షణ్ముగ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని, టీడీపీ జోనల్ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, చంద్రగిరి నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ శ్రీపతి బాబు, భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్, సూర్య చరిష్మ తమిరి, దండు పూజ, నవ్య కందేరి, భారత అంధ క్రికెటర్ ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి, అంధ మహిళా క్రికెటర్ పంగి కరుణ కుమారి, పారా అథ్లెట్ రవి రంగలి, పారా సైక్లిస్ట్ షేక్ అర్షద్, పారా అథ్లెట్ కె.లలిత, ఆర్చరీ ప్లేయర్ టి.గణేష్ మణిరత్నం, భారత హాకీ క్రీడాకారిణి రజని ఇటిమరపు తదితరులు పాల్గొన్నారు.

## ఓటమి గెలుపుకి తొలిమెట్టు మాత్రమే

**–"ఎగ్జామ్ లో ఫెయిల్ అయినంత మాత్రాన.. జీవితంలో ఫెయిల్ అయినట్టు కాదు." –ఏపీ మీడియా ఫెడరేషన్ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు సాయికుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి 15



పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించలేకపోయినంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లు కాదని, విద్యార్థులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దని ఏపీ మీడియా ఫెడరేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు సాయికుమార్ హితవు పలికారు .. విఫలమైన విద్యార్థులు ఆందోళనకు గురికావద్దని కోరారు. పిల్లలు పరీక్షల్లో ఫెయిల్ అయినప్పుడు తల్లిదండ్రులు వారిని మందలించడం లేదా తిట్టడం వంటివి చేయకూడదని సాయికుమార్ సూచించారు. "పరీక్షలు మళ్లీ రాసుకోవచ్చు.. నీ వెనుక మేమున్నాం" అని పిల్లలకు భరోసా ఇవ్వాల్సిన బాధ్యత పెద్దలపై ఉందన్నారు. ఇంటి దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి త్వరగా బయటపడతారని ఆయన పేర్కొన్నారు.?జీవితంలో మార్కుల కంటే ప్రాణం, భవిష్యత్తు అత్యంత విలువైనవని సాయికుమార్ గుర్తు చేశారు. కేవలం ఒక పరీక్ష ఫలితం మనిషి మేధస్సును లేదా భవిష్యత్తును నిర్ణయించలేదని, పట్టుదలతో శ్రమిస్తే తదుపరి ప్రయత్నంలో ఖచ్చితంగా విజయం సాధించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని సాయికుమార్ విజ్ఞప్తి చేశారు.

## ఓటమి గెలుపుకి తొలిమెట్టు మాత్రమే – విద్యార్థులు ధైర్యం కోల్పోవద్దు.

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్ 15



(ఆర్టిఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పొన్నా రవికుమార్ మాట్లాడుతూ, పరీక్షల్లో ఫెయిల్ అయినంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లుగా భావించకూడదని విద్యార్థులకు హితవు పలికారు. ఇటీవల వెలువడిన పరీక్ష ఫలితాల నేపథ్యంలో విద్యార్థులు ఎవరూ నిరుత్సాహానికి గురికాకుండా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పరీక్షలు జీవితంలో ఒక చిన్న భాగం మాత్రమే. ఒకసారి విఫలమైనా, మరలా ప్రయత్నించి విజయం సాధించడం సాధ్యమే. ఫెయిల్యూర్ అనేది గెలుపుకు మొదటి మెట్టుగా భావించాలి" అని పేర్కొన్నారు. అలాగే తల్లిదండ్రులకు కూడా సూచనలు చేస్తూ, పిల్లలు పరీక్షల్లో విఫలమైనప్పుడు వారిని మందలించడం, తిట్టడం వంటి చర్యలు చేయకూడదన్నారు. "పరీక్షలు మళ్లీ రాసుకోవచ్చు.. నీ వెనుక మేమున్నాం" అనే భరోసా పిల్లలకు ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి తల్లిదండ్రిపై ఉందని ఆయన చెప్పారు. ఇంట్లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటే విద్యార్థులు మానసిక ఒత్తిడిని సులభంగా అధిగమిస్తారని తెలిపారు. జీవితంలో మార్కుల కంటే ప్రాణం, భవిష్యత్తు ఎంతో విలువైనవని గుర్తుచేస్తూ, కేవలం ఒక పరీక్ష ఫలితం మనిషి ప్రతిభను లేదా భవిష్యత్తును నిర్ణయించలేదని అన్నారు. పట్టుదలతో శ్రమిస్తే తదుపరి ప్రయత్నంలో తప్పకుండా విజయం సాధించవచ్చని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. చివరిగా, విద్యార్థులు ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోకుండా, సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పొన్నా రవికుమార్ విజ్ఞప్తి చేశారు.

## వరలక్ష్మమ్మ మృతికి చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నివాళులు..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకంకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు డిల్లీశ్వర్ యాదవ్ తల్లి వరలక్ష్మమ్మ ఆకస్మికంగా మృతి చెందారు. ఆ విషయం తెలుసుకున్న రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆ ఇంటికి వెళ్లి ఆమె పార్థివ దేహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన వారిలో చంద్రగిరి మండల పార్టీ అధ్యక్షులు కొటాల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పార్టీ నాయకులు చెంగల్రాయులు, కుప్పి రెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డిలు ఉన్నారు.

## నేటి నుండి గూడూరులో సర్వేక్షన్ ప్రారంభం

### -వెల్లడించిన మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు



ప్రజా భూమి ప్రతినిధి. గూడూరు.
గూడూరు పట్టణంలో ఈనెల 16వ తేదీ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ టీం పట్టణంలో సర్వే నిర్వహిస్తుందని ప్రధానంగా పారిశుధ్యం కాలువలు చెత్త కలెక్షన్ వాటిపై సర్వే జరుగుతుందని ప్రజలం దరూ సహకరించాలని గూడూరు పురపాలక సంఘ కమిషనర్ వెంకటేశ్వర్లు కోరారు. గూడూరు పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కమీషనర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 16వ తేదీ నుండి స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే జరుగుతుందని పురపాలక సంఘంలో చెత్త కలెక్షన్ తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం రోడ్లపై చెత్త వేయకుండా చూడడం వీటిపై సర్వే జరుగుతుందని తెలిపారు ప్రజలందరూ పరిశుద్ధ కార్మికులు వచ్చినప్పుడు చెత్త అందించి రోడ్లపై చెత్త వేయకుండా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో లో మన మున్సిపాలిటీకి మంచి ర్యాంకు వచ్చేందుకు సహకరించాలని కోరారు

## వెంకటగిరి సీఐగా రోశయ్య బాధ్యతలు స్వీకరణ



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,
వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కే రోశయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వెంకటగిరి సర్కిల్ కార్యాలయంలో ఆయన నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించారు ఇక్కడ సీఐ గా ఉన్న ఏవి రమణ బదిలీ కావడంతో ఆయన స్థానంలో గుంటూరులో వి ఆర్ లో ఉండిన రోశయ్యను వెంకటగిరి చేయగా బదిలీ చేశారు సాధారణ బదిలీలో భాగంగా ఈ బదిలీలు జరిగినట్లు తెలిసింది. వెంకటగిరి సర్కిల్ పరిధిలో వెంకటగిరి దక్కిలి బాలాయపల్లి పోలీస్ స్టేషన్లో ఉన్నాయి. మీ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వెంకటగిరి సర్కిల్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ చేపట్టడం జరుగుతుందని అలాగే ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు తీసుకుంటామని జూదాలు గాంజా ఇతర మత్తు పదార్థాల వంటి వాడకంపై కఠినంగా వ్యవహరిస్తామని ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా అలాంటి వ్యక్తులు తారసపడితే తమకు సమాచారం అందించాలన్నారు. పోలీసులు ప్రజలు సమన్వయంతో శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అలాగే తమ సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే న్యాయమైన వాటిని సత్వరం పరిష్కరించి మేలు చేయడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు సహచర సిబ్బంది అభినందించారు.

## ఎండ వేడి తీవ్రతకు అప్రమత్తం -- వడదెబ్బ నివారణపై ఉపాధి హామీ కార్మికులకు అవగాహన - ఆరోగ్య అధికారి డి ఎన్ వెంకటేశ్వర్లు





ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి ఎన్ కండ్రిగ మండలంలోని కనమనంబెడు గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీలకు వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ నుంచి రక్షణ పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు ఆరోగ్య అధికారి డి.ఎన్. వెంకటేశ్వర్లు వడదెబ్బ లక్షణాలు, నివారణ చర్యలు మరియు ఓఆర్ఎస్ వినియోగంపై వివరించారు. కన మనంబెడు చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కార్మికులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్న వేళ శరీర ఉష్ణోగ్రత నియంత్రణ వ్యవస్థ దెబ్బతిని తలనొప్పి, నీరసం, తలతిరగడం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. శరీరంలో లవణాలు కోల్పోవడం వల్ల డీహైడ్రేషన్ ఏర్పడి వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఉదయం 6 గంటల నుండి 10 గంటలలోపు పనులు ముగించుకోవాలని, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటిని తరచుగా తాగుతూ, నిమ్మరసం, మజ్జిగ, పండ్లరసాలు, గెంజి, పప్పు నీరు వంటి ద్రవ పదార్థాలు తీసుకోవాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారాఉచితంగా లభించే ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఒక లీటర్ నీటిలో కలిపి కొద్దికొద్దిగా తీసుకోవడం ద్వారా శరీరంలో కోల్పోయిన లవణాలను పునరుద్ధరించుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా తెల్లని వస్త్రం కట్టుకోవాలని, తెలుపు లేదా లేత రంగు దుస్తులు ధరించాలని, బిగుతుగా కాకుండా వదులుగా ఉండే దుస్తులు ధరించడం మంచిదని సూచించారు.

## ఎమ్మెల్యే చొరవతో రింగురోడ్డు (తారు రోడ్డు) పనులు ప్రారంభం పంచాయితీ ప్రజల హర్షం



ప్రజా భూమి ప్రతినిధి పుత్తూరు.
పుత్తూరు మండలం సిరుగు రాజుపాలెం – తడుకు రింగు రోడ్డు(తార్ రోడ్డు) 5 కి.మీ ఎమ్మెల్యే చొరవతో పనులు ప్రారంభమైనది. ఈ సందర్భంగా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా రింగ్ రోడ్డు గుంతలు ఏర్పడి, తుఫానుల కారణంగా కూడా రోడ్డు దెబ్బతిన్నది. కావున రెండు పంచాయతీ ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు. రోడ్డు బాగు చేయాలని పిజిఆర్ఎస్ లో మరియు రోడ్డుపైన నిరసనలు పత్రికల వార్తలు ద్వారా రోడ్డు సమస్య రావడం జరిగింది. ప్రజలు కూడా నగరి ఎమ్మెల్యే . దృష్టికి తీసుకుపోవడం జరిగింది. నిరంతరం ప్రజా సమస్యల గురించి అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతరం సేవ చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఒక కోటి 30 లక్షల రూపాయలతో మంజూరు చేశారు. నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తిరుపతి కలెక్టర్. తో,పంచాయతీరాజ్ అధికారులతో మాట్లాడి, రెండు పంచాయతీ ప్రజలకు రోడ్డు పనులు తక్షణమే చేసి, రోడ్డు సౌకర్యం కల్పించి ఏర్పాటు చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ విషయమై తడుకు – సిరుగురాజుపాలెం పంచాయతీ ప్రజలు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ కి, తిరుపతి జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్లు గారికి హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞత తెలియజేసి మరియు దినపత్రికలకు కూడా దళిత గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వై.నందయ్య ధన్యవాదములు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో తడుకు సింగల్ విండో అధ్యక్షుడు సి.కరుణ, మాజీ సర్పంచ్ కె.గంగాధరం, తడుకు మాజీ సర్పంచ్ పి.వెంకటేష్,తడుకు నీటి సంఘం అధ్యక్షులు ఎస్.చెంగలరాయులు,అత్తూరు రవి, పాడి బాబు,రమేష్,మారయ్య, కృష్ణ మూర్తి, మనోజ్ మరియు ఎగవ గూలూరు గ్రామస్తులు ఏ.రామ్మూర్తి టి.రవి,టి.మోహన్ బాబు,వై. తేజ తది తరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రికల్ - ఎలక్ట్రానిక్స్ సమ్మర్ క్యాంప్ ముగింపు -- విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాల వికాసం

### - ఇన్స్ట్రక్టర్ జి.శివ గంగాధర్




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ సమ్మర్ క్యాంప్‌తో పాటు ఇంటర్న్‌షిప్ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై ప్రాయోగిక అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించింది. క్యాంప్ చివరి రోజు నిర్వహించిన ముగింపు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య ఉపాధ్యాయు లు హాజరై విద్యార్థులను అభినందించి ప్రోత్సహిం చారు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాల పనితీరును ప్రత్యక్షంగా అభ్యసించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె. రమణయ్య మాట్లాడుతూ జీవితంలో స్థిరపడాలంటే విద్యార్థులు నైపుణ్యాధారిత కోర్సులను తప్పనిసరిగా అభ్యసించాలి. ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ కోర్సు విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని పేర్కొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్‌ను ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ ఇన్‌స్ట్రక్టర్ జి. శివగంగాధర్ సమర్థవంతంగా నిర్వహించారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు ప్రాయోగిక జ్ఞానంతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఇలాంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని కోరుకున్నారు.

## భీమల మునికృష్ణా అధ్వర్యంలో బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78 జయంతి వేడుకలు...

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్
శ్రీ కాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78 జయంతి సందర్భంగా మాజీ కౌన్సిలర్ భీమల మునికృష్ణా, వంకాయల సిద్దులయ్య అధ్వర్యంలో రాజగోపురం వద్ద అన్నదానం మరియు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్తానికి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అన్నదానం మరియు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద ప్రజల కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధ్వర్యంలో శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయం తరపున స్కిట్ ఇంజినీరింగ్ కాలేజి ఏర్పాటు చెయ్యడం, అలాగే నియోజకవర్గంలో పరిశ్రమలతో పాటుగా జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటుకు కృషి చెయ్యడం జరిగిందని తెలిపారు. నేడు తండ్రికి తగ్గ తనయుడుగా బొజ్జల గోపాలకృష్ణారెడ్డి పాలనను అందిస్తు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముందుకు పోవడం జరుగుతోందని భీమల మునికృష్ణా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు,పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



## ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో స్వీయ లెక్కింపు పై కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష

ప్రజా భూమి ప్రతినిధి -- బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారిణి వెంకటరత్నమ్మ ఆధ్వర్యంలో స్వీయ లెక్కింపు ప్రక్రియపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వీయ లెక్కింపు ప్రక్రియలో ప్రతి కుటుంబం తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.




గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించి, వారికి అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు ప్రతి ఇంటి వివరాలు ఖచ్చితంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వానికి సరైన గణాంకాలు లభిస్తాయని వాటి ఆధారంగా సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయవచ్చని పేర్కొన్నారు. అలాగే ఈ క్రమంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే పైస్థాయి అధికారులకు తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు స్వీయ లెక్కింపు కార్యక్రమాన్ని సమయానికి పూర్తి చేయడంతో పాటు ప్రతి దశలో పారదర్శకత పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మండల స్థాయి అధికారులు సచివాలయ సిబ్బంది సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు .స్వీయ లెక్కింపు ప్రక్రియపై అధికారుల్లో స్పష్టమైన అవగాహన ఏర్పడినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదాలలో గాయపడ్డ బాధితులకు పీఎం-రాహత్ పథకం భరోసా-:ఎస్పీ తుషార్ డూడి




ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పీఎం-రాహత్ పథకం అత్యంతఉపయోగకరమైనదని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఐపీఎస్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో "పీఎం-రాహత్ పథకాన్ని మొదటగా చిత్తూరు జిల్లా నగరి ప్రాంతంలో అమలు చేయడం జరిగింది. నింద్ర మండలానికి చెందిన ఒక వ్యక్తి నగరిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడగా, అతనిని తిరుపతిలోని రమాదేవి ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనలో గాయపడిన బాధితుడికి పీఎం-రాహత్ పథకం కింద రూ. 1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలు అందేలా చిత్తూరు పోలీసులు సమర్థవంతంగా చర్యలు చేపట్టారు. ఈ పథకం గురించి జిల్లా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, రోడ్డు ప్రమాదాల సమయంలో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. రోడ్డు భద్రత విషయంలో జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, తరచూ ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం ద్వారా నివారణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు.పీఎం రాహత్ పథకం కింద రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి ప్రమాదం జరిగిన వెంటనే సమీప ఆసుపత్రిలో చేర్పించి, మొదటి 148 నుండి 72 గంటల 'గోల్డెన్ అవర్'లిలో రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్యం అందించబడుతుందని వివరించారు.డబ్బులు లేకపోవడం వల్ల ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదనే లక్ష్యంతో ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ముఖ్యంగా తీవ్ర గాయాలు పొందిన బాధితులకు ఇది ప్రాణరక్షకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేస్తూ, రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితులను ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసే "గుడ్ సమారిటన్" లకు చట్టపరమైన రక్షణ కల్పించబడిందని, వారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. "గుడ్ సమారిటన్" కాన్సెప్ట్‌ను ప్రోత్సహించే భాగంగా, రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్పించి ప్రాణాలను కాపాడేందుకు సహాయం చేసే వారికి రూ.25,000 నగదు పురస్కారం అందజేయబడుతుందని తెలిపారు.ప్రాణాలను కాపాడటం మనందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ప్రజలు ముందుకు వచ్చి ప్రమాదాలపై వెంటనే స్పందించి, బాధితులకు అత్యవసర సహాయం అందించాలని పిలుపునిచ్చారు.

# తెలుగు దేశం పార్టీ కి కాబోయే యువ దళపతి లోకేష్ బాబు కు మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే సునీల్ కుమార్ కి హృదయ పూర్వక శుభాకాంక్షలు......

### -టీడీపీ తెరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి, గూడూరు,

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంతి నారా చంద్రబాబు నాయుడు , యువదళపతి, రాబోయే తరానికి కాబోయే నాయకుడు, తెలుగు దేశం పార్టీని , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథం లో తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న శ్రీ నారా లోకేష్ బాబు ని తెలుగు దేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా మరియు గూడూరు ప్రజల జననేత, మన గూడూరు.. మన సునీల్ అనే నినాదం తో రెండు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికై, గూడూరు ను అభివృద్ధి పథశీ లో తీసుకెళుతున్న మా ప్రియతమ శాసన సభ్యులు పాశిశీ సునీల్ కుమార్ ని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఎంపిక చేసినందుకు చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలియచేస్తూ... లోకేష్ బాబు గారికి, పాశిశీ సునీల్ కుమార్‌కి గూడూరు నియోజకవర్గ ప్రజల తరపున, తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ తరపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని టీడీపీ తిరుపతి పార్లమెంట్ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర టీడీపీ కమిటీ లో గూడూరు నియోజక వర్గ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్లయిన బిల్లు చెంచు రామయ్య కు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గా, మట్టం శ్రావణి రెడ్డి కి రాష్ట్ర కార్యదర్శి గా ఎంపిక చేసి గూడూరు నియోజకవర్గం కు సముచిత స్థానం కల్పించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కి, లోకేష్ బాబు కి, పల్లా శ్రీనివాస రావు కి మరియు జిల్లా మంత్రివర్యులకు, సహకరించిన జిల్లా శాసన సభ్యులకు, టీడీపీ అధిష్టానం పెద్దలకు ధన్యవాదములు తెలియచేస్తూ, రాష్ట్ర పదవులకు ఎంపికైన మా సహచరులకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియ చేస్తున్నామన్నారు.

# తిరుపతిలో మెరిటస్ అకాడమీ జూనియర్ కాలేజ్ ఘన విజయం - ఇంటర్ పరీక్షల్లో 97.5% ఉత్తీర్ణత, టాప్ ర్యాంకులతో మెరిసిన విద్యార్థులు




ప్రజాభూమి తిరుపతి రూరల్ 15

తిరుపతిలోని మెరిటస్ అకాడమీ జూనియర్ కాలేజ్ ఈ సంవత్సరపు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అద్భుత విజయాన్ని సాధించి మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో ఈ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి, మొత్తం 97.5% ఉత్తీర్ణత శాతం నమోదు చేయడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ టి.ఎన్. మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావం కలిసి ఈ విజయానికి దోహదపడ్డాయని తెలిపారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధతో, ప్రణాళికాబద్ధంగా బోధన అందించడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

ఫస్ట్ ఇయర్ (బీజ విభాగం): 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించిన సి. సమ్యుక్త కళాశాల స్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది. అదేవిధంగా అనేక మంది విద్యార్థులు 465కు పైగా మార్కులు సాధించి మెరిటస్ అకాడమీ ప్రతిష్టను మరింత పెంచారు.

ఫస్ట్ ఇయర్ (విభాగం): 455 మార్కులకు గాను 450 మార్కులు సాధించిన ఎం. రమ్యసాయి అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. 449 మార్కులతో కె. నిఖిత రాణి రెండవ స్థానాన్ని దక్కించుకుంది. ఇతర విద్యార్థులు కూడా 440 నుండి 448 మధ్య మార్కులు సాధించి మంచి ఫలితాలు నమోదు చేశారు.

సెకండ్ ఇయర్ ఫలితాలు: 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించిన ఏ. నూర్ మెహిన్ అద్భుత ప్రతిభను కనబరిచింది. 989 మార్కులతో షేక్ తమన్నా తదుపరి స్థానంలో నిలిచింది. ఇతర విద్యార్థుల్లో కూడా చాలామంది 98%కు పైగా మార్కులు సాధించడం విశేషం. ఈ విజయానికి కారణమైన అధ్యాపక బృందాన్ని, క్రమశిక్షణతో చదివిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించింది. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నూతన బోధనా విధానాలు, సమయానుకూల పరీక్షలు, వ్యక్తిగత మార్గదర్శకత్వం వంటి అంశాలు ఈ విజయానికి పునాది వేశాయని తెలిపారు. అదేవిధంగా, మెరిటస్ అకాడమీ జూనియర్ కాలేజీలో పరిమిత సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధతో, నాణ్యమైన విద్యను అందించడమే తమ లక్ష్యమని డైరెక్టర్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# టీడీపీ రాష్ట్ర నూతన కమిటీ లో రాష్ట్ర కార్యదర్శి గా డా, పూరిమిట్ల కుమారికి చోటు



ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తెలుగు దేశం పార్టీ నూతన కమిటీ నియామకాల్లో సామాజిక న్యాయం , మహిళా సాధికారత అత్యంత ప్రాధాన్యత లభించింది, పార్లమెంట్ లో మహిళా బిల్లు ప్రవేశ పెడుతున్న తరుణం లో మహిళ లకు చోటు కల్పించిన, చంద్రబాబు నాయుడు తన నిబద్ధత నుచ్చుకున్నారు, రాష్ట్రకమిటీ సభ్యులు లలో బీసీ యస్సీ, ఎస్టీ ఎక్కువ సంఖ్యలో కేటాయించడం జరిగింది. డా పూరిమిట్ల కుమారి తెలుగు దేశం పార్టీ సామాన్య కార్య కర్తగా గత 30 సంవత్సరాలుగా పార్టీ బలోపేత నానికి కృషీ చేసిన విదేయరాలుగా, ఫైర్ బ్రాండ్ గా జిల్లా రాష్ట్ర స్థాయిలో పార్టీ కోసం పేరు తెచ్చుకున్నారు, అనేక అవమానాలను,కష్టాలను, ఎదుర్కుని. వై ఎస్ ఆర్ ప్రభుత్వం, అరెస్టు చేసి జైలు శిక్ష అనుభవించి, ఆర్థిక ఇబ్బందులను, ఎదుర్కుని, మహిళ శక్తి కోసం అనేక పోరాటాలు, దళితులు అభివృద్ధికి కృషి, ఆదర్శ మహిళా ట్రస్టు ఏర్పాటు చేసి తన సొంత నిధులతో అనేక,పేద ప్రజలకు అనాథలకు, ఉచిత సేవలు చేసి,దయహృదయరాలుగా,పేరుపొంది. తెలుగు దేశం పార్టీ అమలుచేసిన, ప్రతి ప్రోగ్రామ్ ను విజయవంతగా పనిచేసి, టీడీపీ పార్టీ లో అనేకసార్లు, ఉత్తమ కార్యకర్త గా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేతులు మీద ఎన్నో అవార్డులు పొందారు. పార్టీలో సామాన్య కార్యకర్త గా ప్రారంభం కావడం పార్టీ కి చేసిన సేవలను గుర్తించి అనేక పదవులు, మార్కెట్ కమిటీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు 2 పర్యాయాలు, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ గా, అనేక, మండలాలు , నియోజక వర్గల. ఎన్నికల పరిశీలకులుగా, రాష్ట్ర యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా. బూత్ లెవెల్ పటిష్ట తకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, నారా చంద్రబాబు నాయుడు, మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేత సన్మానం అందుకోవ డం,నూతన కమిటీ లో కార్యదర్శి గా స్థానం కల్పించడం, నా కష్ట నీ గుర్తి నాకు రాష్ట్ర పార్టీ లో రాష్ట్ర కార్యదర్శి గా నియమించి నందుకు, జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పళ్ళ శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ , కృతజ్ఞతలు తెలిపారు.

# పోషణ్ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమం....




ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో రేణిగుంట మండలం ఇందిరా నగర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ పక్షోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ గర్భిణీలకు 1000 రోజుల ప్రాముఖ్యత , పోషణ ట్రాకింగ్, జన ఆందోళన, పోషకాహార ప్రాముఖ్యత , సమతుల ఆహారం ఏ విధంగా తీసుకోవాలి , అలాగే చంటి పిల్లలకు, గర్భవతులకు , బాలింతలకు ,కిషోర బాలికలకు ఎటువంటి పోషక ఆహారం అందివాలో తల్లులకు వివరించడం అయినది. అంగన్వాడీ కేంద్రంలో అందించే పోషకాహార రకాల గురించి వివరించడం అయినది. ప్రీస్కూల్ నందు పిల్లలకు అందించే విద్య పై అవగాహన కల్పిస్తూ 3-6 సంవత్సరాల లోపు పిల్లలకు భాషాభివృద్ధి ,శారీరక అభివృద్ధి, మానసిక అభివృద్ధి ,సృజనాత్మకత ,మరియు మేధో వికాసం జరుగుతుందని, దానికి అనుగుణంగా ప్రీస్కూల్ కార్యక్రమాలు అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని , తల్లిదండ్రులు పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడీ సెంటర్ కు పంపించవలసిందిగా కోరడమైనది. ప్రీ స్కూల్ నందు ఆట, పాట, మాట, కథ, సృజనాత్మకత, సైన్స్ ఎక్స్పెరిమెంట్స్ మొదలగు కార్యక్రమాల ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించడం జరుగుతుందని బడికి సంసిద్ధత చేయడం కూడా జరుగునని పిల్లలు బడికి అలవాటు పడడానికి కావలసిన నైపుణ్యాలు అన్నీ కూడా సెంటర్ నందు నేర్పించబడునని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హేమావతి ,,, రాస్ సిబ్బంది, ఏఎన్ఎం.. ఆశ కార్యకర్తలు,, అంగన్వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు,తల్లిదండ్రులు మరియు పిల్లలు పాల్గొనడం జరిగినది.




# తిరుపతి--చంద్రగిరిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

ప్రజా భూమి, తిరుపతి రూరల్15:

తిరుపతి, చంద్రగిరి ప్రాంతాల్లో నిర్వహించిన పలు అభివృద్ధి మరియు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు తో కలిసి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు సి. షణ్ముగ రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు డాక్టర్ శ్రీపతి బాబు తదితరులు పాల్గొన్నారు.అలాగే ప్రముఖ క్రీడాకారులు మిథాలీ రాజ్, పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ సహా పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు హాజరై కార్యక్రమాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను వేగంగా అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని నాయకులు పేర్కొన్నారు.




# మహిళల భద్రత, పిల్లల రక్షణపై శక్తి టీమ్స్ అవగాహన కార్యక్రమం



ప్రజా భూమి ప్రతినిధి, చిత్తూరు

చిత్తూరు పట్టణంలోని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో బుధవారం మహిళల భద్రత, పిల్లల రక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని చిత్తూరు శక్తీ టీమ్స్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు శక్తి టీం నోడల్ అధికారి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ మరియు ఇంచార్జ్ అడ్మిన్ ఎస్. ఆర్.రాజశేఖర్ రాజు పర్యవేక్షణలో శక్తి బృందాలు మరియు మహిళా స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిత్తూరు మహిళ పోలీస్ స్టేషన్ ఏ.ఎస్.ఐ వెంకటేశులు మరియు శక్తి టీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, వాటి నివారణ చర్యలు, మహిళలు మరియు బాలికల భద్రతకు సంబంధించిన చట్టాలు, జాగ్రత్తలు గురించి సవివరంగా అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించే శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవడం మరియు వినియోగ విధానం గురించి వివరించారు.మహిళలు తమ పరిసర ప్రాంతాలలో కూడా ఈ అవగాహనను విస్తరించి, ఇతర మహిళలు మరియు పిల్లలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీమతి కె. శ్యామ్ సుగుణ కుమారి, సిబ్బంది, సుమారు 200 మంది అంగన్వాడి హెల్పర్లు, మహిళలు పాల్గొన్నారు. మహిళల భద్రత కోసం పోలీసు శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుం దని, ప్రజలు పోలీసుల సహకారం తీసుకొని అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా మట్టం శ్రావణి రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన మట్టం శ్రావణి రెడ్డి ఎంపికయ్యారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన నేపథ్యంలో గూడూరు ప్రాంతానికి చెందిన మట్టం శ్రావణి రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక య్యారు ఈమె టిడిపి తిరుపతి పార్లమెంటరీ మహిళా ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుతం వ్యవహరి స్తున్నారు. గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ కు ప్రధాన అనుచరులుగా ఈమె ఉన్నారు. ఇటీవలే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నుండి కూడా ఆమె ఉత్తమ టిడిపి కార్యకర్తగా బహుమతి పొందారు. ఈమెను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం పట్ల పలువురు టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ తో పాటు పెద్దలు అందరి సహాయ సహకారాలతో పదవి లభించింది. అని టిడిపిని క్షేత్రస్థాయి నుండి బలోపేతం చేసేందుకు తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు రహదారి మూసివేయడం తగదు

### -వైసీపీ యువనేత కోడూరు వీరారెడ్డి



గూడూరు,ప్రజా భూమి ప్రతినిధి

రోడ్డు ప్రమాదాల నివారణ పేరుతో చిల్లకూరు జాతీయ రహదారి వద్ద గూడూరులోకి వచ్చే సర్కిల్ ను మూసి వేయడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని ప్రమాదాల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకొని రాకపోకలను పునరుద్ధరించాలని గూడూరు వైసీపీ నాయకులు మీరారెడ్డి డిమాండ్ చేశారు. చిల్లకూరు జాతీయ రహదారి గూడూరులోకి వచ్చే మార్గాన్ని రోడ్డు ప్రమాదాలు నివారణకై అధికారులు మూసివేశారు గూడూరు నుండి చెన్నై వైపు వెళ్లే వాహనాలు జాతి రహదారిపై ఆదిశంకర కాలేజీ వరకు వెళ్లి అక్కడ యూటర్న్ తీసుకొని ప్రయాణించాలి నెల్లూరు నుండి గూడూరు వైపు వచ్చే వాహనాలు వరగలి క్రాస్ రోడ్డు వద్దకు వెళ్లి యూటర్న్ తీసుకొని గూడూరులోకి వచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేశారు దీనిపై వైసీపీ నాయకులు మీరా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకై చిల్లకూరు జాతీయ రహదారి వద్ద ప్రజలు ప్రజాప్రతినిధులను సంప్రదించకుండా అధికారులు రోడ్డును మూసివేశారని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని అంతే తప్ప పూర్తిగా రోడ్డును మూసివేయడం సరికాదని అన్నారు రెండు రోజుల్లోగా రాకపోకలు ప్రారంభమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ప్రజలతో ధర్నా చేపడతామని హెచ్చరించారు

# అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ సి.యం రేఖా గుప్తా.

### ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు.



ప్రజా భూమి తిరుచానూరు, 15:

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుధవారం ఉదయం ఢిల్లీ సి.యం రేఖా గుప్తా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి బిజెపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి తిరుచానూరు బిజెపి నాయకులు వెంకటేష్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి తదితరులు,ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు. ముందుగా ధ్వజ స్తంభమునకు మొక్కుకుని,అనంతరం మూలమూర్తిని దర్శించుకున్నారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద ఆశీర్వాదం,అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయం వెలుపల బిజెపి నాయకులు ముఖ్యమంత్రిని సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణ, అర్చకులు బాబు స్వామి, తిరుపతి రూరల్ మండలం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు పుష్ప రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
గురువారం 16 ఏప్రిల్ 2026

## రాష్ట్ర కార్యదర్శి అండ్ ఏపీ స్టేట్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ గా డాక్టర్ పూరిమిట్ల కుమారి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తెలుగు దేశం పార్టీ,రాష్ట్ర నూతన కమిటీ లో, రాష్ట్ర కార్యదర్శి గా , అవకాశం కల్పించినందుకు. జాతీయ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు మరియు,, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు . కి, రాష్ట్ర వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ మరియు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీనివాసులు కి. తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మీ ,కి పార్టీ కి నేను చేసిన సేవలను గుర్తించి, నాకు రాష్ట్ర కార్యదర్శి గా పదవిలొ నియమించి నందుకు, నేను ఎల్లపుడు పార్టీకి, రుణపడి,సేవలు అందిస్తానని మీకు నా హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానని రాష్ట్ర కార్యదర్శి, ఏపీ స్టేట్ యస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డా. పూరిమిట్ల కుమారి తెలిపారు.

## విషజ్వరాలు నియంత్రణ కు చర్యలు చేపట్టిన వైద్య బృందం:డాక్టర్.శంకరయ్య





ప్రజా భూమి ప్రతినిధి
నాయుడు పేట రూరల్

తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం కూచివాడపాలెం గ్రామంలో జ్వరాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు వెల్లడించిన వైద్యాధికారి డాక్టర్ శంకరయ్య. రెండవ రోజు గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్న వైద్యాధికారి. గ్రామం లోని నివాస గృహాల పరిసరాలలో పారిశుధ్యం సక్రమంగా లేకుంటే జ్వరాలు వ్యాప్తి చెందుతాయని తద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసిన వైద్యాధికారి.గ్రామంలో ఎక్కడైనా పారిశుద్ధ్యం సక్రమంగా లేకుంటే పంచాయతీ అధికారుల సహకారంతో పారిశుధ్య లోపాన్ని సరిచేసేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించిన వైద్యాధికారి. గ్రామంలో రేపు కూడా వైద్య శిబిరం నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తగిన మందులు తీసుకోవాలని కోరిన వైద్యాధికారి డాక్టర్ శంకరయ్య.వైద్య శిబిరంలో పాల్గొన్న వైద్యాధికారులు జాకీర్ హుస్సేన్, సిహెచ్ఓ శివకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, ఎంపిహెచ్ఎస్ లు మేరీసుకన్య, వెంకటగోపాల్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎం నిర్మల మరియు ఆశా వర్కర్లు.

## వారపు సంత.. తాత్కాలిక మార్పు..



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంట రైల్వే బ్రిడ్జి మరమ్మత్తుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టడం తో, శనివారం జరిగే వారపు సంతను తాత్కా లికంగా మార్పు చేయాలని అధికారులు నిర్ణయించారు. ట్రాఫిక్ మళ్లించిన మార్గంలోనే సంత నిర్వహిస్తే ద్విచక్ర వాహనదారులు, వ్యాపారులు మరియు పట్టణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే అవకాశముందని గుర్తించారు. ఈ నేపథ్యంలో, బాలికల ఉన్నత పాఠశాల ఎదురుగా రేణిగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద వారపు సంతను నిర్వహించేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ నిర్ణయంపై ఎంపీడీవో రవిచంద్ర, సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర, పంచాయతీ సెక్రటరీ రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా కలిసి సంత ప్రదేశం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించారు. సంతలో పాల్గొనే రైతులు, అంగళ్లు పెట్టుకునే వ్యాపారులు, ద్విచక్ర వాహనదారులు మరియు స్థానిక ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. ఈ శనివారం నుంచే తాత్కాలికంగా సంతను ఫ్లైఓవర్ కింద నిర్వహిస్తామని స్పష్టం చేశారు. పట్టణ ప్రజలు, సంతకు వచ్చే వ్యాపారులు మరియు కొనుగోలుదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని అధికారులు కోరారు. ఈ పర్యటనలో ఎస్సై ధర్మారెడ్డి, టిడిపి నాయకులు పుష్పనాదం, కన్నారెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతినారాయణ , మైనార్టీ నాయకుడు నవాబ్ పాల్గొన్నారు.

## బాలస్వామికి ఉత్తమ జర్నలిస్ట్ గా అంబేద్కర్ జాతీయ సేవాపురస్కా రం



ప్రజాభూమి పోరుమామిళ్ల :

జర్నలిస్టు గా అనేక దినపత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో సుదీర్ఘకాలంగా 30 సంవత్సరాలపాటు ప్రజాసమస్యలపై ఎన్నో కథనాల ను రాసి,వాటిని అధికారులద్వారా కదలికలు తెచ్చిపరిష్కారం చూపడమే కాకుం డా, ప్రజాసమస్యలపై కళంతోనిరం తరంపో రాటం చేస్తూ, మరొకప్రక్క ఎరుకల, యానాదుల కుటుంబాలకు అండగానిలిచిఎన్నో సేవలు అందిస్తూ,అభాగ్యులకు నేనున్నానంటూ ఒక భరోసా ఇస్తూ తన ఫ్రెండ్స్ ప్రేరణతో పేదలకుఅభాగ్యులకు నిత్యావసర వస్తువులు అందించడమే కాకుండా, తన స్నేహితులతో కలిసి రక్త దానం చేయిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచిన సీనియర్ జర్నలిస్ట్ గుడి మే బాలస్వామిచేస్తున్న సేవలను గుర్తించి శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా కోటా మండలం విద్యానగర్ లోని ఎం. వి.ఫౌండేషన్ సేవా సంస్థ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారం -2026 లోభాగం గా జాతీయ ఉత్తమ సీనియర్ జర్నలిస్టు పురస్కారంఅవార్డ్ ను ఎం. వి.లీల మోహన కృష్ణ, సినీ నటి, యాంకర్, జర్నలిస్టు జ్యోతి, సినీ ఆర్టిస్టు మోహన్, కొరియోగ్రా ఫర్ టిట్లు భాయి చేతుల మీదుగా ప్రధానాత్సోవం చేశారు.కడప జిల్లా కాశినాయనమండలంఅమగంపల్లి గ్రామానికి గుడిమే బాలస్వామి 30 సంవత్సరాలనుండి జర్నలిస్ట్ గా సేవలుఅందిస్తున్నారు.అనేకదినపత్రికలలో పని చేశారు.ప్రస్తుతంఎలక్ట్రానిక్ మీడియా రంగంలో సేవలు ఇప్ప టికి అందిస్తున్నారు.కాశినాయన మండలం ఆకులనారాయణపల్లి యానాదులు సమసమాజానికి దూరంగా ఉంటూ జనాలను చూస్తే పారిపోయే వారితో స్నేహం చేసి వారి స్థితిగతులపై తన కళంతో పనిచెప్పడంతో జిల్లా అధికారుల లో కదలిక తెచ్చి వారిని సమాజాని కి దగ్గరచేసి,ఇల్లు,భూములుఇప్పిం చడంలో కీలకపాత్ర పోషించారు. రెడ్డికొట్టాల యానాదులపై ప్రత్యేక కథనాలు రాసి అప్పటి ఎమ్మెల్యే గోవిందరెడ్డినేకదిలించిఇల్లు,భూములు మంజూరు చేయించారు. వరికుంట్ల యానాదులకుప్రభుత్వం ద్వారా భూములు మంజూరు చేయించడంలోకీలకపాత్రపోషించారు. పేదవానికిభూ సమస్యలు వచ్చినా అక్కడ తనకళంకు పని పెడుతూఅందరికి వెన్నుదన్నుగా నిలుస్తున్నారు. వార్తల విషయంలో ఎక్కడరాజీ అనేదిచూడడు. వీటన్నింటికిగుర్తించిన ఎం. వి.ఫౌండేషన్ సేవా సంస్థ సామాజికసేవాకార్యక్రమాలుచేస్తున్న వారిని ప్రోత్సహిస్తూ భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారంఅందించారు.ఈఆవార్డు నాకు మరింత బాధ్యత పెంచిం దని ఈసందర్భంగా బాలస్వామి తెలిపారు. నాకు సహకారాన్ని అందించిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. .

# లోకేష్ ఆత్మీయ పలకరింపు.. అప్యాయతతో పులివర్తి నాని ఆలింగనం..!

### -- చంద్రగిరిలో క్రీడా విప్లవం: 'ఎన్.ఆర్.ఎన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్'ను ప్రారంభించిన మంత్రి నారా లోకేష్...!

### -- చంద్రగిరిలో మంత్రి లోకేష్ పర్యటన: అంతర్జాతీయ స్థాయి వసతులతో క్రీడా ప్రాంగణం ప్రారంభం..







ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:

రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చంద్రగిరి నియోజకవర్గ పర్యటన అత్యంత వైభవంగా సాగింది. తొలుత పట్టణంలోని టవర్ క్లాక్ వద్దకు చేరుకున్న మంత్రికి కూటమి నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాలుస్తూ, గజమాలతో ఘనస్వాగతం పలికారు. పార్టీ జెండాల రెపరెపల మధ్య భారీ ఎత్తున తరలివచ్చిన జనసందోహం మంత్రికి నీరాజనాలు పలికారు. అక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరినీ లోకేష్ ఆప్యాయంగా పలకరిస్తూ ఉత్సాహపరిచారు. అనంతరం ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో నూతనంగా నిర్మించిన ఎన్.ఆర్.ఎన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ వద్దకు మంత్రి చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ వేడుకలో ఆయన రిబ్బన్ కత్తెరించి, ఈ ఆధునిక క్రీడా సముదాయాన్ని జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్‌తో పాటు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు ఆయన కుమారుడు పులివర్తి వినీల్ పాల్గొన్నారు. ఈ వేడుకకు అంతర్జాతీయ బ్యాడ్మింటన్ దిగ్గజాలు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్టేడియంలోని కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాల్ బ్యాడ్మింటన్ , ఆర్చరీ అకాడమీలను మంత్రి లోకేష్ ప్రారంభించారు. క్రీడా ప్రాంగణం అంతా కలియతిరిగిన మంత్రి, అక్కడ ఏర్పాటు చేసిన అంతర్జాతీయ స్థాయి వసతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మంత్రికి స్టేడియం విశేషాలను, క్రీడాకారులకు కల్పించిన సౌకర్యాలను వివరించారు. క్రీడాకారులలో ఉత్సాహం నింపేందుకు మంత్రి స్వయంగా హాకీ స్టిక్ పట్టి కొద్దిసేపు క్రీడను ఆస్వాదించారు. అనంతరం వివిధ క్రీడలకు చెందిన అథ్లెట్లతో మంత్రి ముచ్చటించి, వారితో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. యువత క్రీడల్లో రాణించడానికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. చంద్రగిరి యువతకు అంతర్జాతీయ స్థాయి వసతులు కల్పించినందుకు ఎమ్మెల్యే పులివర్తి నానిపై మంత్రి లోకేష్ ప్రశంసలు కురిపించారు.రాష్ట్ర యువత క్రీడల్లో విశేష ప్రతిభ కనబరచడానికి అవసరమైన అన్ని వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాయకులు స్పష్టం చేశారు. ఈ క్రమంలో భాగంగా చంద్రగిరి పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో అత్యాధునిక వసతులతో కూడిన ఇండోర్ స్టేడియం అందుబాటులోకి వచ్చింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో 2018లో ఈ స్టేడియం పనులు ప్రారంభమైనప్పటికీ, ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ నిర్లక్ష్యం మరియు నిధుల కొరత కారణంగా పనులు గోడల స్థాయిలోనే నిలిచిపోయాయి. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక చొరవ చూపి, సుమారు ?3 మూడు కోట్ల 20 లక్షలు నిధులను మంజూరు చేయించడంతో ఈ స్టేడియం పనులు వేగంగా పూర్తయ్యాయి. ఈ స్టేడియానికి దివంగత నారా రామ్మూర్తి నాయుడు జ్ఞాపకార్థం "ఎన్ఆర్ఎన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్" గా నామకరణం చేశారు. అన్ని ఆధునిక క్రీడా సదుపాయాలతో నేటి నుండి ఈ స్టేడియం క్రీడాకారులకు అందుబాటులోకి రాగా, క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పులివర్తి నాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.చంద్రగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు మరియు నూతన అభివృద్ధి పనులకు అవసరమైన నిధులను మంజూరు చేస్తూ సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌లకు ఆయన కృతజ్ఞతలు ప్రకటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గ రూపురేఖలు మారుతున్నాయని, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు రాబోయే రోజుల్లో చంద్రగిరిని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంత్రి లోకేష్‌తో పాటు రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు మరియు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. ఈ వేడుకకు అంతర్జాతీయ బ్యాడ్మింటన్ దిగ్గజాలు పీవీ సింధు, కిదాంబి శ్రీకాంత్ మరియు భారత హాకీ క్రీడాకారిణి రజని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వీరితో పాటు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శ్రీకాంత్, పులివర్తి వినీల్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇతర ఎమ్మెల్యేలు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.

## బొజ్జల గోపాల కృష్ణారెడ్డి జయంతి సందర్భంగా,రేణిగుంటలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం





ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

రేణిగుంటలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది, రేణిగుంట, బుధవారం: మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78వ జయంతిని పురస్కరించుకుని రేణిగుంట పట్టణంలో విభిన్న సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరంతో పాటు, దంత వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. అరవింద్ కంటి ఆసుపత్రి, తిరుపతి వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిబిరంలో పట్టణ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించేందుకు ఎంపిక చేసి, మందులు పంపిణీ చేశారు. కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వృద్ధులు, మహిళలు అధిక సంఖ్యలో హాజరై సేవలను వినియోగించుకున్నారు. మను ప్రియా అడ్వాన్స్ డెంటల్ కేర్ వైద్యుల బృందం నిర్వహించిన దంత వైద్య శిబిరంలో దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి చికిత్స సూచనలు అందించారు. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అనేక మంది దంత ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమానికి ముందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం మండల అధ్యక్షుడు మునుచంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా , ముచ్చెల్లి భాస్కర్ రెడ్డి,ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ, బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం గౌరవంగా భావిస్తున్నామని, ప్రజల నుంచి మంచి స్పందన లభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వైద్య శిబిరాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చూసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్లమెంటు మాజీ ఉపాధ్యక్షుడు చెర్లోపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదన్, సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, చిన్నారెడ్డి, మునిస్వామి నాయుడు, శివయ్య నాయుడు, సోలా మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, మైనార్టీ నాయకులు నవాబ్,శ్రీవారి సుబ్రహ్మణ్యం, వెంకట మునిరెడ్డి,కిరణ్, నాదముని రెడ్డి, వంశి,మేరీ, అముదా,కుసుమ కుమారి, పుమనేమ్మ , తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జల వారిది స్ఫూర్తివంతమైన దార్శనికత-యం.సుబ్బయ్య,గిరిజన సలహా మండలి సభ్యులు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

గడచిన ఆరు దశాబ్దాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలలో తమకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబానిది ఆదర్శనీయమైన దార్శనికత అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య కొనియాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి, దార్శనికతతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతిని పరుగులెత్తించిన విజనరీ లీడర్ సిబియన్ అనుంగు మిత్రుడు అయిన స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి 78 పుట్టిన రోజు సందర్భంగా యం.సుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం శ్రీకాళహస్తి పట్టణం,ఎనిమిదో వార్డు పరిధిలోని సాయిబాబా మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పలువురు మహిళల చేతుల మీదుగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టడం జరిగింది.అనంతరం మహిళలకు చీరలు పంచి పెట్టి, వారి ఆశీస్సులు బొజ్జల కుటుంబ సభ్యులపై ఉండేలా చూడమని ప్రార్థించారు. స్వర్గీయ గోపాలకృష్ణా రెడ్డి సేవలను స్మరించుకుంటూ..... సంక్షేమానికి, అభివృద్ధికి సమప్రాధాన్యత ఇస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని,ఆయన వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న సుధీర్ రెడ్డి గారు కూడా ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఆదర్శనీయమైన నాయకత్వాన్ని ప్రదర్శిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి,వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి,గిరిజన సలహా మండలి సభ్యులు యం.సుబ్బయ్య, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు,బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయి బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జి మండల రామ్మూర్తి, టి.యన్.టి.యు.సి. తిరుపతి పార్లమెంటు నాయకుడు వెంకటరమణ, ప్రభాకర్ మొదలియార్, సుబ్బు, పలువురు మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరుని దర్శనం -- జీవితానికి పరమానందం-బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు






ప్రజాభూమి, ప్రతినిధి తిరుపతి 15

తిరుపతి సప్తగిరుల్లో వెలసిన పవిత్ర క్షేత్రమైన శ్రీ కామాక్షి సమేత శ్రీ కపిలేశ్వరస్వామి దేవాలయంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు గారు బుధవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, సప్తగిరులలో అత్యంత పుణ్యప్రదమైన కపిలతీర్థంలో స్నానం చేయడం వల్ల దేవతలతో పాటు పితృదేవతలు సంతోషిస్తారని పురాణాలు తెలియజేస్తున్నాయని పేర్కొన్నారు.భక్తులు ముందుగా విఘ్నేశ్వరుని దర్శించుకుని, అనంతరం కామాక్షి సమేత కపిలేశ్వరస్వామిని దర్శించుకోవడం ద్వారా సంతానం, శ్రేయస్సు, కుటుంబ సుఖసంతోషాలు కలుగుతాయని వివరించారు. అలాగే కాలభైరవ స్వామి, కోటిలింగాలు, బిల్వ వృక్షం దర్శనం చేసి బయలుదేరితే మరింత శుభఫలితాలు లభిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సభలను నిర్వహించిన స్పెషలాఫీసర్ దయాకర్



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

15 ఏప్రిల్ 2026 వ తేదీన స్పెషల్ ఆఫీసర్ మరియు ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి 2 ఏ. దయాకర్ ఆధ్వర్యంలో చెల్లూరు, కుక్కల గుంట, మునగల పాలెం గ్రామ పంచాయతీలలో గ్రామసభలను నిర్వహించడం జరిగినది. ఈ గ్రామ సభలలో స్పెషల్ ఆఫీసర్ మరియు ఏర్పేడు మండల విద్యాశాఖ అధికారి 2 శ్రీ ఏ. దయాకర్ "జలధార- జలహారతి" కార్యక్రమము , త్రాగునీరు మరియు గ్రామ పారిశుద్ధ్యత గూర్చి వివరించడమైనది. ఈ కార్యక్రమంలో చెల్లూరు గ్రామపంచాయతీ సెక్రటరీ భువన, కుక్కలగుంట గ్రామపంచాయతీ సెక్రటరీ దీప్తి, మునగలపాలెం గ్రామపంచాయతీ సెక్రటరీ మనోజ్ కుమార్ మరియు ఆయా గ్రామ పంచాయితీ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 11

గురువారం 16 ఏప్రిల్ 2026

# ఎం.వి. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ పురస్కారాలు

### జానపద కళలకు నిలయంగా ఎం.వి.రావు. ఫౌండేషన్.

### జానపద కళాకారుల నృత్యాలతో దద్దరిల్లిన ఎం.వి.రావు ఫౌండేషన్ కార్యాలయం.





ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలో బుధవారం విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు మరియు శ్రీమతి ఆదిలక్ష్మి గార్ల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఎం.వీ. రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏమి రావు ఫౌండేషన్ 18 వ వార్షికోత్సవం సందర్భంగా, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోట తాసిల్దార్ జయ జయ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్, రెండు రాష్ట్రాల నుంచి 40 మంది కళాకారులను, సినీ సినిమా కళాకారులు, జానపద కళాకారులు, ఉపాధ్యాయులు, అధికారులను చెందోడు గ్రామంలో ని ఎంవి రావు ఫౌండేషన్ కార్యాలయంలో అత్యంత వైభవంగా సన్మానించారు. ముందుగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజలవన చేశారు. తదుపరి స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు శ్రీమతి ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాలవేసి జ్యోతి ప్రజలన చేసి వారికి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం తహసిల్దార్ జయ జయ రావుకు ఎంవి రావు ఫౌండేషన్ నిర్వాహకులు ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జాతీయ ఉత్తమ అధికారి పురస్కారం ఘనంగా నిర్వహించారు. అనంతరం క్లాసికల్ డాన్సర్లు మంచి నృత్యలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జయ జయ రావు మాట్లాడుతూ అనునిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికంగానూ, సామాజిక సేవలోనూ, ప్రస్తుతం జానపద కళలను కూడా కళాకారులను కూడా గుర్తించి వారిచే పోగ్రాములు నిర్వహించడం ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణకు దక్కిందన్నారు. అనంతరం పలు ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులకు ఉపాధ్యాయులకు పలు రంగాలలో ప్రతిభావంతులైన వారికి సన్మానం జరిగింది. డప్పు కళాకారులు కోలాటం ఇతర కార్యక్రమాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత రైల్వే ఉద్యోగి, సినీ రచయిత, ప్రభుత్వ స్వర్ణ నంది గ్రహీత సాధనాల వెంకటస్వామి నాయుడు, సినీనటుడు మోహన్, మన టీవీ 9 వ్యవస్థాపకురాలు సినీనటి జ్యోతి, ఆధ్వర్యంలో పల్లె ప్రవీణ్, కోలాటం కళాకారుడు గురువు వెంకటయ్య ఇంకా పలువురు ప్రముఖుల చేతుల మీదగా పురస్కార గ్రహీతలకు సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి కళాకారులు అధికారులు, ఉపాధ్యాయులు పలు రంగాలకు చెందినవారు పాల్గొన్నారు.



# దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి ని బుధవారం పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామంలోని బిసి కాలనీ లో నూతన శ్రీరాముని దేవాలయం నిర్మించటానికి శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 20 లక్షల రూపాయలు కేటాయించాలని ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూనల్లపురెడ్డి పల్లె గ్రామం లోని భవాని సమేత మిట్ట మల్లేశ్వర స్వామి దేవాలయానికి గత ప్రభుత్వంలో 30 లక్షలు స్థానిక ప్రజలు మాచింగ్ గ్రాంట్ కట్టడం జరిగిందన్నారు. కావున ప్రభుత్వం దానికి సంబంధించిన నిధులు విడుదల చేయాలని ఆయనను కోరడం జరిగిందన్నారు. ఇందుకు ఆయన స్పందిస్తూ మీ సమస్యను త్వరితగతిన పరిష్కారానికి కృషి చేస్తామని తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల పార్టీ కన్వీనర్ మార్తాల జగన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థినిలు

### 82% ఉత్తీర్ణత...టాప్ మార్కులతో విద్యార్థుల హవా! -1000లో 987 మార్కులతో స్టేట్ స్థాయి ప్రతిభ

ప్రజాభూమి, పులివెందుల

ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో పులివెందుల పట్టణంలోని వైయస్ వెంకట్ రెడ్డి మెమోరియల్ ప్రభుత్వ బాలి కల జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి తమ ప్రతిభను నిరూపించా రు. 2025-26 సంవత్సరానికి సంబంధించి కళాశాల నుండి మొత్తం 243 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, వారిలో 199 మంది ఉత్తీర్ణులై 82% ఉత్తీర్ణత శాతం సాధించారు. ఇది గత సంవత్సరాలతో పోల్చితే మంచి ఉత్తమ ఫలితాలు నమోదు అయ్యాయి. ద్వితీయ సంవత్సరం బై.పి.సి విభాగానికి చెందిన ఎస్ . హలీమా సాధియా అనే విద్యార్థిని 1000మార్కుల కు గాను 987 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఎంపీసి విభాగంలో ఎమ్. జ్యోస్న , వై.శైలజ అనే విద్యార్థులు 1000 మార్కులకు గాను 984 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. అలాగే సీఈసీ విభాగంలో ఎస్ . చైతన్య 1000 మార్కులకు గాను 952 మార్కులు, హెచ్ఈసి విభాగంలో ఆర్ . సునీత అనే విద్యార్థినీ 1000 మార్కులకు గాను 974 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకు న్నారు.ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీలో పి.తన్విత 470 మార్కులకు గాను 455, బై పి సి లో ఎస్ . ఆర్షియా 455 కు గాను 439, సి ఈ సి లో సి .రెడ్డి కుందన 500 లకు గాను 490, హెచ్ ఈ సి లో బి. రజిత 500లకు గాను 472 మార్కులు సాధించి సంచలన ప్రతిభ కనబరిచారు. ప్రతిభ కనపరచి మార్కులు సాధించిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు. అలాగే ఈ విధంగా జిల్లాలోనే అత్యధిక ఫలితాలను సాధించిన అధ్యాపక సిబ్బందిని ప్రత్యేకంగా ప్రిన్సిపాల్ అభినందించా రు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సి.ఎస్.అని త, వై. నాగేంద్ర మ్మ , వై.రామచంద్రారెడ్డి, ఎమ్. బాలదస్తగిరి, టి. రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీటెక్ రవి పై బురదజల్లడం వైకాపా నాయకులు మానుకోవాలి

### బీటెక్ రవికి వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

### కూటమి ఎస్సీ నేతల డిమాండ్




ప్రజాభూమి, పులివెందుల

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పులివెందులలో చోటుచేసుకున్న పరిణామాలపై కూటమి ఎస్సీ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అంబకపల్లె మునయ్య, ఎస్సీ సెల్ నాయకుడు మిద్దె మురళి, తాలూకా అధ్యక్షుడు బాలుడు, మాజీ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కిరణ్ లు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా బుధవారం వారు టిడిపి కార్యాలయంలో విలేకరు ల సమావేశంలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బీటెక్ రవి పై వైకాపా నాయకులు చేస్తున్న విమర్శలను వారు ఖండించారు. రాజకీయాలకు అతీతంగా అంబేద్కర్ ఏ ఒక్క పార్టీకో,వర్గానికో పరిమితమైన వారు కాదని, ఆయన దేశం గర్వించదగ్గ మహనీయుడని వారు స్పష్టం చేశారు.అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై బీటెక్ రవి అభ్యంతరం తెలపడంలో ఎలాంటి తప్పు లేదని వారన్నారు.పులివెందులలో వైకాపా నాయకులకు ప్రజల్లో తిరగడానికి ఏ అంశంలేకపోవడంతోనే ఇలా మహనీయుల విగ్రహాలను అడ్డుపెట్టుకుని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. బీటెక్ రవి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేయడం హాస్యాస్పదమని,నిజానికి అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ ప్రచారం చేసి దళిత సమాజాన్ని అవమానిం చినందుకు వైకాపా నాయకులే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుండి దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంద ని,నిబద్ధతతో పనిచేస్తున్న బీటెక్ రవి పై వైకాపా నాయకులు బురదజల్లడం మానుకోవాలని వారు హెచ్చరించారు. మహనీయుల జయంతి కార్యక్ర మాలను రాజకీయాలకు వేదికగా మార్చవద్ద ని,ఇలాంటి చిల్లర రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని వారు హెచ్చరించారు.

# కుమ్మరవాండ్లపల్లిలో భారీ పేలుడు నలుగురు దుర్మరణం

**- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కందికుంట, డీఐజీ, ఎస్పీ, కలెక్టర్**
**- రంగంలోకి దిగిన డాగ్స్కడ్ క్లూస్ టీం**





ప్రజాభూమి ప్రతినిధి,కదిరి

శ్రీ సత్య సాయి జిల్లా కదిరి మండలం కుమ్మరి వానపల్లి గ్రామంలో బుధవారం ప్రమాదవశాత్తు భారీ పేలుడు జరగడంతో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు వదిలారు. ఒక ఇంటిలో నుంచి పొగలు వస్తుండడాన్ని గమనించిన చుట్టుపక్కల ప్రజలు వాటిని చూడడానికి వెళ్లారు వాళ్ళు వెళ్లి వెళ్ళగానే ఆ ఇంటిలో ఉన్న జెలిటిన్ స్టిక్స్ పేలడంతో పేలుడు పదార్థాలు ఉన్న ఇల్లు కుప్పకూలడంతో నలుగురు మృతి చెందారు.మాబున్ని ,పోరెడ్డి విశ్వనాథ రెడ్డి,సయ్యద్ అస్లాం,టి మధుసూదన్, మృతి చెందారు. భారీ పేలుడు సంభవించడంతో ఆ చుట్టుపక్కల ఉన్న ప్రజల పైన ఇంటి పైకప్పులు పడడంతో దాదాపు 30 మంది గాయాల పాలయ్యారు. పేలుడు జరిగిన సంఘటన తెలియగానే పోలీసులు రెవెన్యూ అధికారులు అజ్ఞామాత్మ అధికారులు అందరూ అప్రమత్తమై వెంటనే రంగం లేని దిగి ఇంటి పైకప్పు కింద పడిపోయి మృతి చెందిన వారిని బయటికి తీశారు. గాయపడ్డ వారిని వెంటనే వైద్య చికిత్సల కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వెంకన్న నే కుటుంబం కదిరి ప్రాంతంలో కొన్ని సంవత్సరాల క్రితం నుంచి కొండగుట్ట ప్రాంతాలలో పేలుడు పదార్థాల ద్వారా బండరాలను పేలుస్తూ జీవనం సాగించాలని చుట్టుపక్కల ప్రాంత ప్రజలు చెబుతున్నారు. అయితే వాళ్ల ఇంటిలో పేలుడు పదార్థాలు ఉన్న విషయాన్ని ఆ చుట్టుపక్కల ప్రజలకు తెలియజేసి ఉన్నట్టే ప్రమాదం జరిగిన సమయంలో ఈ నలుగురు చనిపోయి ఉండే వారు కాదని ప్రతి ఒక్కరు బాధపడుతున్నారు. ఆ ఇంటికి సంబంధం లేని వ్యక్తులు పొగమంటలను ఆర్పడానికి వెళ్లి అసువులు బాయడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రమీజ్,సింహాద్రి, ఎస్ పురుషోత్తం,ఎస్ కళ్యాణ్, నూర్ మహమ్మద్, షేక్ నూర్ మహమ్మద్, విజయ్ కుమార్,బాబా ఫక్రుద్దీన్, గంగోజమ్మ,సి శ్రీనివాసులు రెడ్డి, అశోక్,రఫిక్,రామచంద్ర, లక్ష్మీపతి, జనార్ధన్,అల్లా బకాష్,రిషిత, వేణుగోపాల్, బాలాజీ,శాయల్, ఫాజిల్,ఖాదరవల్లి గాయాల పాలయ్యారు. సంఘటన జరిగిన విషయం తెలిసిన వెంటనే కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సంఘటన చలానికి చేరుకొని అధికారులను క్షతగాత్రులను మాట్లాడారు ఈ సంఘటన ఎలా జరిగింది అనే అంశాలపై రెవెన్యూ పోలీస్ అధికారులతో ఆరా తీశారు. అనంతపురం రేంజ్ డీఐజీ శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆర్ డి ఓ వి ఎస్ శర్మ డి.ఎస్.పి శివ నారాయణస్వామి తహసిల్దార్ రెడ్డి శేఖర్ తమ సిబ్బందితో కలిసి జరిగిన సంఘటనపై అణువు అణువునా ఆరా తీయడం ప్రారంభించారు. ఈ సంఘటనకు కారణమైన వారు ఎంతటి వారైనా ఉపేక్షించ ప్రసక్తే లేదని జిల్లా అధికారులతో పాటు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కూడా తేల్చి చెప్పారు. కదిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ హుస్సేన్ క్షతగాత్రులకు సకాలంలో వైద్య సేవలు అందించే విధంగా కృషి చేశారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గ నిరుపేదల సొంతింటి కల నేడు సాకారమైంది





ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

మా నాన్న ప్రజా నాయకుడు స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి . 2018 నవంబర్ 29న ఆన్‌లైన్ లక్కీ డిప్ ద్వారా పారదర్శకంగా ఎంపిక చేసిన 1648 మంది లబ్ధిదారులకు, ఈరోజు కూటమి నాయకులు మరియు అధికారుల సమక్షంలో భారీ ఎత్తున టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు నిర్వహించి, వారి చేతులకు ఇంటి తాళాలను అందజేశాము. నాడు నాన్న వేసిన పునాది.. నేడు వారి తనయుడిగా నా చేతుల మీదుగా పూర్తి కావడం, నాన్న ఆశయం నెరవేరడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తోంది. నిరుపేదలందరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోంది. ఈ పవిత్రమైన జయంతి వేళ ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న చిరునవ్వే నాన్నకి మనం ఇచ్చే నిజమైన నివాళి.

# జనం హృదయంలో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు స్వర్గీయ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి 78వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన బొజ్జల కుటుంబం.



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

జన హృదయ విజేత, స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి 78వ జయంతి సందర్భంగా ఈరోజు వారి నివాసం నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులందరితో కలిసి హృదయపూర్వక నివాళులర్పించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి . కుటుంబ సభ్యులు అనంతరం బొజ్జల సుధీర్ రెడ్డి .మాట్లాడుతూ ప్రతి అడుగుకు నిరంతర స్ఫూర్తినిచ్చే నాన్న ఆశయాల బాటలోనే నడుస్తూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజల సేవలో నిరంతరం అంకితభావంతో పనిచేస్తానని ఈ సందర్భంగా మరొకసారి పునరంకితం అవుతున్నాను. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా, ఆయన ఆశీస్సులు ఎల్లప్పుడూ మనందరిపై ఉంటాయని ఆశిస్తున్నాను.

# ఎర్రచందనం స్మగ్లర్‌కు 5 సంవత్సరాల జైలు శిక్ష, రూ.3,00,000/- జరిమానా



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., పర్యవేక్షణలో అమలు చేస్తున్న 'గుడ్ ట్రయల్ మానిటరింగ్' వ్యవస్థ ఫలితంగా ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో నిందితుడికి కోర్టు కఠిన శిక్ష విధించింది. 2016లో ఎర్రవారి పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో విచారణ పూర్తిచేసి, తిరుపతి ఆర్ఎస్ఎస్ ఏడిజె కోర్టు న్యాయమూర్తి ఏ. నరసింహమూర్తి తీర్పు వెలువరించారు.

నిందితుడు:- ఏ 1) వాయలపాటి హరినాధ రెడ్డి, 54 సంవత్సరాలు, తండ్రి బయ్యారెడ్డి, కె. తొప్పిరెడ్డి గారి పల్లి గ్రామము, ఉదయ మాణిక్యం (హెచ్/ఓ), ఎర్రవారి పాలెం మండలం, తిరుపతి జిల్లా. పై నిందితుడికి 5 సంవత్సరాల కారాగార శిక్షతో పాటు రూ.3,00,000/- జరిమానా విధించగా, జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 6 నెలల జైలు శిక్ష విధించబడింది.- ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణా వంటి నేరాలపై తిరుపతి జిల్లా పోలీసులు జీరో టోలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా ప్రతి కేసును నిశితంగా పర్యవేక్షించి, నిందితులు శిక్షకు గురయ్యేలా పటిష్ట సాక్ష్యాలను కోర్టులో సమర్పిస్తున్నాము. ఈ తీర్పు ఎర్రచందనం స్మగ్లర్లకు గట్టి హెచ్చరిక. చట్టాన్ని అతిక్రమించే ఎవరినీ విడిచిపెట్టము, అడవులు, సహజ వనరులు ప్రభుత్వానికి మాత్రమే కాకుండా ప్రజల సొత్తు. వాటిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత, సాంకేతిక ఆధారిత నిఘా, అంతర్రాష్ట్ర సమన్వయం ద్వారా స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లను పూర్తిగా అణచివేయడానికి కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తున్నామని, ప్రజలు అనుమానాస్పద సమాచారం వెంటనే పోలీసులకు అందిస్తే, నేరాలను అరికట్టడంలో మరింత సమర్థవంతంగా పనిచేయగలుగుతాము అని అన్నారు. జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజలు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# షెడ్యూల్ కులాల కమిషన్ అన్నమయ్య జిల్లాలో పర్యటన

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారు 16-04-2026 మరియు 17.4.26 వ తేదిన అన్నమయ్య జిల్లాయందు పర్యటించుచున్న సందర్భముగా కలెక్టరేట్, అన్నమయ్య జిల్లా నందు గిరిజన ప్రజలు మరియు సంఘ నాయకులు వారి సమస్యలను తెలియజేయుట గురించి మరియు జిల్లా అధికారులు డివిజన్ అధికారులతో సమీక్షా సమావేశమును గిరిజనుల సమస్యలు మరియు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పై మరియు ఇతర విషయాలపై సమీక్షా సమావేశమును నిర్వహించెదరు పి.వెంకటప్ప, గౌరవ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారు 16.4.26 మరియు 17-04-2026వ తేదిన అన్నమయ్య జిల్లా యందు పర్యటించుచున్నారని సెక్రెటరి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారు తెలియజేసినారు. ఈ సందర్భముగా పి.వెంకటప్ప, గౌరవ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారి షెడ్యూలు ప్రకారము.. 16-04-2026 వ తేదిన రాత్రి 8.30 గంటలకు మదనపల్లె పట్టణము నందు =ఒదీ అతిథి గృహమునకు చేరుకుంటారు. 17.4.26న ఉదయం 10.30 గంటలకు అన్నమయ్య జిల్లాలో వున్న గురుకులము, ఆశ్రమ పాఠశాల, కళాశాల వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు ప్రిన్సిపాల్స్ వారితో విద్యార్థుల యొక్క సంక్షేమము మరియు సమస్యలపై, సమీక్షా సమావేశమును నిర్వహించెదరు. ఉదయం 11.15 గంటలకు అన్నమయ్య జిల్లా, మదనపల్లె లోని ఫంక్షన్ హాల్ లో గిరిజన నాయకులు మరియు గిరిజనులతో సమావేశం నిర్వహిస్తారు. కావున గిరిజన ప్రజలు మరియు సంఘ నాయకులు అందరు గౌరవ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారిని కలసి వారి సమస్యలను గౌరవ సభ్యుల వారికి తెలియజేసుకొనవచ్చునని కోరుచున్నాము. తదుపరి మధ్యాహ్నము 3.00 గంటలకు కలెక్టరేట్, అన్నమయ్య వారి కార్యాలయము సమావేశపు హాలు నందు అందరూ జిల్లా స్థాయి అధికారులతో మరియు డివిజన్ స్థాయి అధికారులతో గిరిజనుల సమస్యలపై గౌరవ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమిషన్, విజయవాడ వారు సమీక్షా సమావేశము నిర్వహించెదరు. కావున అందరు జిల్లా స్థాయి అధికారులు మరియు డివిజన్ స్థాయి అధికారులు ఈ సమీక్షా సమావేశమునకు తమ తమ కార్యాలయపు నివేదికలతో హాజరు కావాలని కోరుచున్నాము.

# అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ సి.యం రేఖా గుప్తా

## -ఘన స్వాగతం పలికిన బిజెపి నాయకులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుచానూరు.

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని బుదవారం ఉదయం ఢిల్లీ సి.యం రేఖా గుప్తా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి బిజెపి సీనియర్ నాయకులు, టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డితో కలిసి తిరుచానూరు బిజెపి నాయకులు వెంకటేష్,మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పుష్పరెడ్డి తదితరులు,ఆలయ అధికారులు,అర్చకులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం కల్పించారు.ముందుగా ధ్వజ స్తంభమునకు మొక్కుకుని,అనంతరం మూలమూర్తిని దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో వేద ఆశీర్వాదం,అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయం వెలుపల బిజెపి నాయకులు ముఖ్యమంత్రిని సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణ, అర్చకులు బాబు స్వామి,బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హీరో మోటారు సైకిళ్ళు తో వెళ్తున్న కంటైనర్ బోల్తా -- డ్రైవర్‌కు స్వల్ప గాయాలు



ప్రజా భూమి ప్రతినిధి, బుచ్చినాయుడు కండ్రిగ:

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని తలారివెట్టు -- కురింజాలం బస్ స్టాప్ మలుపు వద్ద బుధవారం తెల్లవారుజామున ప్రమాదం చోటుచేసుకుంది వరదయ్యపాలెం మండలం ఎస్సీజెడ్ పరిధిలో ఉన్న హీరో మోటార్ సైకిళ్ల తయారీ పరిశ్రమ నుంచి సుమారు 30 మోటార్ సైకిల్ ను భారీ కంటైనర్ వాహనంలో కడపకు తరలిస్తున్న కంటైనర్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. రాజస్థాన్ కు చెందిన డ్రైవర్ రమాకాంత్ ఇచ్చిన సమాచారం మేరకు మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం తప్పించబోయి డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోయినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు కావడంతో అతడు సురక్షితంగా బయటపడ్డాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది.

ప్రజాభూమి

జనరల్

గురువారం, ఏప్రిల్ 16, 2026

12

# నాలుగు చినుకులు పడితే ఆగిపోయే రాజధాని ఇది

## అమరావతిపై పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు



**రేణుకా చౌదరి విమర్శలకు మాజీ మంత్రి స్ట్రాంగ్ కౌంటర్.. పసుపు రక్తం ప్రవహిస్తున్న మృగాలంటూ ధ్వజం!**

అమరావతి (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా ):

రాష్ట్ర రాజకీయాల్లో అమరావతి రాజధాని అంశం మరోసారి చిచ్చు రేపింది. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి చేసిన విమర్శలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. అమరావతిని ఆపడానికి ఎవరూ రావాల్సిన అవసరం లేదని, ప్రకృతి వైపరీత్యాలకే ఆ ప్రాంతం అతలాకుతలం అవుతుందని ఆయన ఎద్దేవా చేశారు.ప్రకృతి వైపరీత్యాలే సమాధానం"అమరావతిని ఎవరో వచ్చి ఆపాల్సిన అవసరం లేదు. మరో నెల రోజులు ఆగండి.. ఆకాశం నుంచి నాలుగు చినుకులు పడితే అమరావతి పనులు వాటంతట అవే ఆగిపోతాయి" అని పేర్ని నాని వ్యాఖ్యానించారు. ముంపు ప్రాంతంలో రాజధాని నిర్మాణం సాధ్యం కాదనే అర్థం వచ్చేలా ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.సంస్కారం లేని మృగాలు: రేణుకా చౌదరి వాడిన భాషపై మండిపడుతూ.. "పసుపు రక్తం ప్రవహిస్తున్న సంస్కారం లేని మృగాలు మొరుగుతున్నాయి. అలాంటి వారి మాటలను పట్టించుకోవాల్సిన అవసరం మాకు లేదు" అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.రాజకీయ యుద్ధం: వైసీపీ నాయకులను ఉద్దేశించి రేణుకా చౌదరి చేసిన 'కుక్కలు' అనే పదాన్ని ప్రస్తావిస్తూ.. వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారి సంస్కారాన్ని ప్రజలే గమనిస్తున్నారని పేర్ని నాని హెచ్చరించారు.గత కొన్ని రోజులుగా అమరావతి పనుల వేగంపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలకు పేర్ని నాని ఇచ్చిన ఈ కౌంటర్ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. శాశ్వత రాజధానిగా అమరావతి పనికి రాదని, అది కేవలం గ్రాఫిక్స్ కే పరిమితమని వైసీపీ మొదటి నుంచీ చెబుతున్న మాటలనే పేర్ని నాని మరోసారి స్పష్టం చేశారు.



## మల్లేశ్వర స్వామి సన్నిధిలో వైభవంగా లక్ష్మీ గణపతి హోమం..

**పూర్ణాహుతితో ముగిసిన 41 రోజుల క్రతువు**

**భక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మంత్రి..**

**ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం!**

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి):

స్థానిక సర్కిల్‌పేటలోని చారిత్రాత్మక శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానంలో గత 41 రోజులుగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న లక్ష్మీ గణపతి హోమ కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకల్లో భాగంగా నిర్వహించిన 'పూర్ణాహుతి' కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.41 రోజుల పాటు నిరంతరాయంగా సాగిన ఈ హోమ క్రతువుతో సర్కిల్‌పేట పరిసర ప్రాంతాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. చివరి రోజు కావడంతో భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చి హోమ గుండం వద్ద పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు.మంత్రికి పూర్ణకుంభ ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్న ఆయన, ఆలయ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. లోక కల్యాణార్థం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు.ఆలయ పునర్నిర్మాణానికి హామీ పురాతనమైన ఈ ఆలయ వైభవాన్ని కాపాడతామని మంత్రి ఈ సందర్భంగా భక్తులకు హామీ ఇచ్చారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించి ప్రభుత్వం తరపున నిధుల కేటాయింపుతో పాటు, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు."సర్కిల్‌పేట మల్లేశ్వర స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఈ ఆలయాన్ని త్వరలోనే పునర్నిర్మించి, పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తాం అని మంత్రి తెలిపారు.

## అభివృద్ధికి చిరునామాగా మచిలీపట్నం : మంత్రి కొల్లు రవీంద్ర

**శారదానగర్‌లో వార్డు సందర్శన.. సమస్యల పరిష్కారమే పరమావధి**

**డిసెంబరు నాటికి బందరు పోర్టు పూర్తి - యువతకు భారీగా ఉపాధి అవకాశాలు**



మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి):

నియోజకవర్గాన్ని అభివృద్ధి కేంద్రంగా, సంక్షేమానికి నెలవుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. గ్రామ పరిశీలన, వార్డు సందర్శన కార్యక్ర మంలో భాగంగా బుధవారం ఆయన నాలుగో రోజు శారదానగర్‌లో విస్తృతంగా పర్యటించారు. ఇంటిం టికీ తిరుగుతూ ప్రజల నుండి వినతు లు స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ కీలక వ్యాఖ్యలు చేశారుప్రజల చెంతకే పాలన "ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసు కుని, వాటిని పరిష్కరించడంలోనే ప్రజాప్రతినిధిగా నాకు నిజమైన సంతృప్తి ఉంది. ప్రతి సమస్యను పరిష్కరించే వరకు విశ్రమించం."మౌలిక వసతులపై దృష్టి మచిలీపట్నం మున్సిపాలిటీలో ప్రధానంగా ఉన్న మురుగు నీటి సమస్య, తాగునీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్ర త్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.బందరు పోర్టు - యువతకు వరం అత్యంత ప్రతిష్ఠాత్మకమైన బందరు పోర్టు పనులను డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. దీని ద్వారా స్థానిక యువతకు భారీ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం: గోవా షిప్పింగ్ కంపెనీ ఏర్పాటుతో పాటు, నేషనల్ కాలేజీలో ఏర్పాటు చేయనున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా యువతకు అత్యాధునిక శిక్షణ అందిస్తామని తెలిపారు."పర్యాటకాభివృద్ధికి పెద్దపీట వేస్తూ, మచిలీపట్నాన్ని దేశానికే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం. ఇది నా బందరు ప్రజలకు ఇస్తున్న హామీ అని మంత్రి తెలిపారుఈ కార్యక్రమంలో మచిలీపట్నం తెలుగుదేశం టౌన్ పార్టీ అధ్యక్షులు లోగిశెట్టి స్వామి, మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, వార్డు ఇంచార్జ్,స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులపై మంత్రి తక్షణమే స్పందిస్తూ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

## తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షునిగా తొండపు దశరథ జనార్ధన్

జగ్గయ్యపేట,ప్రజాభూమి ప్రతినిధి



తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా జగ్గయ్యపేటకు చెందిన తొండపు దశరథ జనార్ధన్ నియమితులయ్యారు. తొండపు దశరథ జనార్ధన్ తెలుగుదేశం పార్టీ హయాం లో పలు కీలక పదవులను నిర్వహించారు. సొసైటీ అధ్యక్షునిగా, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ గా, ఆప్కాబ్ చైర్మన్ గా, నాప్ క్యాబ్ ఉప అధ్యక్షునిగా సేవలను అందించారు .అలానే తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన పొలిట్ బ్యూరో సభ్యునిగా, పార్టీ కార్యాలయ కార్యదర్శిగా సేవలను అందించారు. చంద్రబాబుకు అత్యంత సన్నిహితమైన వ్యక్తిగా తొండెపు దశరథ జనార్ధన్ పేరుపొందారు. బుధ వారం ప్రకటించిన తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా తొండపు దశరథ జనార్ధన్ నియమితులు కావడం పట్ల జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.2029లో తెలుగుదేశం పార్టీని మరల అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యం జాతీయ ఉపాధ్యక్షులు టీ డి జనార్ధన్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ సారథ్యంలో 20 29 లో రాష్ట్రంలో మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన తొండపు దశరథ జనార్ధన్ తెలిపారు. జాతీయ ఉపాధ్యక్షునిగా నియమితులైన సందర్భంగా ప్రజాభూమి ప్రతినిధితో ఫోన్లో మాట్లాడుతూ పార్టీ అప్పచెప్పిన ఏ పనినైనా తూచా తప్పకుండా పాటిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ ల ఆధ్వర్యంలో వారి ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీని రాష్ట్రంలో, జాతీయస్థాయిలో మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తామని అన్నారు.

జాతీయ ఉపాధ్యక్షునిగా నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ లకు దశరథ జనార్ధన్ కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ టీడీపీ కోశాధికారిగా కొనకళ్ళ మంత్రి కొల్లు రవీంద్ర హర్షం

**అభివృద్ధి, ప్రజా సేవకు దక్కిన గుర్తింపు..**



కృష్ణాజిల్లా ప్రజా భూమి బ్యూరో

తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారా యణ నియమితులవ్వడం పట్ల రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనకళ్ళ నారాయణ కి ఈ బాధ్యతలు దక్కడం పార్టీకి, జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు.గతంలో ఎంపీగా కొనకళ్ళ నారాయణ ప్రజలకు అందిం చిన సేవలు అమోఘమని మం త్రి కొనియా డారు. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి, నిరంతరం అభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న కట్టుబాటు ఆయనను నేడు జాతీయ స్థాయి పదవికి చేర్చాయని కొనియాడారు.ప్రజల సమస్యల పరిష్కారంలో కొనకళ్ళ చూపిన చొరవ, ఆయనలోని నాయకత్వ లక్షణాలు యువ నాయకులకు ఆదర్శంగా నిలుస్తాయని రవీంద్ర పేర్కొన్నారు. "ఈ కొత్త బాధ్యతల్లో కూడా ఆయన తన సమర్థతను చాటుకుని, పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆకాంక్షిస్తున్నాను. భవిష్యత్తులో ఆయనకు మరిన్ని ఉన్నత పదవులు దక్కాలి" అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మంత్రి కొల్లు రవీంద్ర శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలుగుదేశం పొలిట్ బ్యూరో సభ్యులు గా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి

తెలుగుదేశం పార్టీలో అత్యంత కీలకమైన పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ నియమితులయ్యారు. జగ్గయ్యపేట శాసనసభ్యులుగా మూడుసార్లు విజయ దుందుభి మోగించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా సేవల ను అందించారు. జగ్గయ్యపేట కాంగ్రెస్ పార్టీని ఓడించటం సాధ్యం కాదు అనుకున్న తరుణంలో తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన శ్రీరాం రాజగోపాల్ కాంగ్రెస్ పార్టీ కంచుకోటను బద్దలు కొట్టి తొలిసారి 2009,2014 లలో వరుసగా శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు.2019 ఎన్నికలలో ఓటమి చవిచూసిన మరల 2024 ఎన్నికలలో విజయం సాధించి నియోజకవర్గంలో తన సత్తాను చాటారు. తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా, పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా అలానే పలు కమిటీలలో సభ్యునిగా రాజగోపాల్ సేవలను అందించారు. పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను తూచా తప్పకుండా నిర్వహిస్తూ పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబు, యువనేత నారా లోకేష్ ల మన్ననలను పొందారు. బుధవారం ప్రకటించిన తెలుగుదేశం పార్టీ కమిటీలో పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎమ్మెల్యే రాజగోపాల్ ఎంపిక కావడం పట్ల నియోజకవర్గంలో కార్యకర్తల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. తమ నేత కి పార్టీలో తగిన గుర్తింపు లభించిందని కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏరాజగోపాల్ మాట్లాడుతూ పార్టీలో తనను పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబు యువనేత నారా లోకేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉన్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## మంగినపూడి బీచ్ వద్ద పోలీసుల 'మెరుపు' తనిఖీలు

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తాలూకా ఎస్సై సత్యనారాయణ హెచ్చరిక**



మచిలీపట్నం ( ప్రజాభూమి రూరల్ క్రైమ్ ):

మచిలీపట్నంలోని ప్రసిద్ధ పర్యాటక ప్రాంతమైన మంగినపూడి బీచ్ వద్ద పోలీసులు నిఘా పెంచారు. తాలూకా ఎస్సై సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం భారీ స్థాయిలో వాహన తనిఖీ లు (డ్రైవ్) నిర్వహించారు. బీచ్‌కు వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పత్రాలు లేని వాహనదారులపై చర్యలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా ప్రతి వాహనాన్ని ఆపి డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ (RC), ఇన్సూరెన్స్ వంటి పత్రాలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై సత్యనారాయణ మాట్లాడుతూ.. రోడ్డు భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలని, నిబంధ నలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదంబీచ్ ప్రాంతంలో సాయంత్రం వేళల్లో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక పహారా ఏర్పాటు చేసినట్లు ఎస్సై తెలిపారు. ముఖ్యంగా:నైట్ బీట్స్ రాత్రి సమయంలో పోలీసులు నిరం తరం గస్తీ నిర్వహిస్తున్నామని తెలిపారు రోడ్లపై తాగుతూ కనిపించినా లేదా మద్యం మత్తులో అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పర్యాటకుల రక్షణే ధ్యేయంగా ఈ తనిఖీలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా తాలూకా ఎస్సై సత్యనారాయణ కోరారు.

## కొల్లు రవీంద్ర నియామకంపై కుంచె నాని హర్షం

**మంత్రికి పొలిట్ బ్యూరోలో చోటు దక్కడం గర్వకారణం మార్కెట్ కమిటీ చైర్మన్**



మచిలీపట్నం ( ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):

మచిలీపట్నం నియోజకవర్గ డైనమిక్ లీడర్, రాష్ట్ర మంత్రివర్యులు కొల్లు రవీంద్ర ని తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్య నిగా మరొక్కసారి నియ మిం చడం పట్ల మచిలీపట్నం మార్కె ట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్ర సాద్ (నాని) హృదయపూర్వక ధన్య వాదాలు తెలిపారు. పార్టీ అగ్రనాయకత్వం ఆయనపై ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు.అధినాయకత్వానికి కృతజ్ఞతలుమంత్రి కొల్లు రవీంద్ర కి తిరిగి పొలిట్ బ్యూరోలో కీలక స్థానం కల్పించినందుకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, పార్టీ యువనేత నారా లోకేష్ కి కుంచె నాని ప్రత్యేక కృత జ్ఞ త లు తెలియజేశారు. నిరంతరం ప్రజల కోసం, పార్టీ బలోపేతం కోసం శ్రమిస్తున్న నాయకుడికి తగిన గుర్తింపు లభించిందని ఆయన అన్నారు.మచిలీపట్నం అభివృద్ధికి బాటలుఈ సందర్భంగా కుంచె నాని మాట్లాడుతూ.. కొల్లు రవీంద్ర నాయకత్వంలో మచిలీపట్నం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, ఇప్పుడు పార్టీలో కీలక బాధ్యతలు చేపట్టడం వల్ల ఈ ప్రాంతానికి మరింత మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంత్రి కి తన తరపున, మార్కెట్ కమిటీ సభ్యుల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## నారా లోకేష్ నియామకంపై 'గోపు సత్యనారాయణ' హర్షం

**పార్టీకి కొత్త ఉత్సాహం.. యువ నాయకత్వానికి దక్కిన పట్టం**



(కృష్ణాజిల్లా ప్రజాభూమి బ్యూరో):

తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాష్ట్ర మంత్రివర్యులు, యువనేత నారా లోకేష్ నియమితులవ్వడం పట్ల కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నియామకం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.యువ నాయకత్వానికి గుర్తింపుఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లా డుతూ.. లోకేష్ బాబు తన పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారని, నిరంతరం కార్యకర్తల సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఆయన వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టడం వల్ల పార్టీకి జాతీయ స్థాయిలో మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు."నారా లోకేష్ మార్గదర్శకత్వంలో తెలుగుదేశం పార్టీ రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలను అందుకుంటుంది. యువతకు, కష్టపడే కార్యకర్తలకు ఆయన ఎప్పుడూ అండగా ఉంటారు" అని గోపు సత్యనారాయణ తెలిపారు. లోకేష్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లేడీ యాంప్తుల్ విద్యార్థినుల 'విజయ విహారం

**ఇంటర్ ఫలితాల్లో జిల్లాలోనే టాప్.. ప్రభుత్వ కళాశాలలకే గర్వకారణం**



మచిలీపట్నం ( ప్రజాభూమి కృష్ణాజిల్లా బ్యూరో):

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మచిలీ పట్నం లేడీ యాంప్తుల్ ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు ప్రభంజనం సృష్టించారు. గురువారం విడుదలైన ఫలితాల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల కంటే మిన్నగా నిలిచి తమ సత్తా చాటారు. ఈ ఫలితాలు కళాశాల కీర్తి కిరీటంలో మరో మైలు రా యిగా నిలిచాయి .ఫలితాల్లో రికార్డు స్థాయి ప్రదర్శనజిల్లా స్థాయిలో అగ్రస్థానంలో నిలుస్తూ విద్యా ర్థినులు సాధించిన విజయాలు ఇలా ఉన్నాయిప్రథమ సంవత్సరం: 327 మంది విద్యార్థినులు పరీక్షకు హాజరు కాగా, 269 మంది ఉత్తీర్ణత సాధించి జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచారు.ద్వితీయ సంవత్సరం: 311 మంది హాజరు కాగా, 281 మంది ఉత్తీర్ణత సాధించి జిల్లాలో రెండవ స్థా నంలో నిలిచా రు. అధ్యాపక బృందానికి అభినందనలుగత సంవత్స రాల కంటే అద్భుతమైన ఫలి తాలు సాధించడం పట్ల కళాశాల అభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి కొల్లు శ్రీనివాసరావు, సభ్యులు లంకిశెట్టి బాలాజీ సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో కార్పొరేట్ స్థాయి ఫలి తాలు రావడం వెనుక ప్రిన్సిపాల్ పి. లక్ష్మి,అధ్యాపక బృందం కృషి ఎంతో ఉందని వారు కొని యాడారు.ప్రభుత్వ విద్యార్థినులు చదువులో రాణించడం ద్వారా తమ భవిష్యత్తును బంగారు మ యం చేసుకుంటున్నారని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ ఘనవిజయం సాధించిన విద్యార్థినులకు, వారికి దిశానిర్దేశం చేసిన అధ్యాపకులకు అభివృద్ధి కమిటీ ప్రత్యేక అభినందనలు తెలియజేసింది.

## మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ లో పద్మావతి విద్యార్థినుల రికార్డ్

**500 మార్కులకు గాను 470 సాధించి కాలేజీ ఫస్ట్ గా హనీ గీతిక ప్రభంజనం**

మచిలీపట్నం ( ప్రజాభూమి ప్రతినిధి ):



మచిలీపట్నంలోని ప్రముఖ మహిళా విద్యాసంస్థ పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో తన ప్రత్యేకతను చాటుకుంది. ఇంటర్మీడియట్ వొకేషనల్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ (ఎం.ఎల్.టి) విభాగంలో విద్యార్థినులు అద్భుత మార్కులు సాధించి కళాశాల కీర్తిని దశదిశలా చాటారు.అగ్రస్థానంలో హనీ గీతికఈ విద్యాసంవత్సరం విడుదలైన ఫలితాల్లో సోడా బత్తిన హనీ గీతిక తో పాటు మరో విద్యార్థిని కలిసి అసాధారణ ప్రతిభను కనబరిచారు. మొత్తం 500 మార్కులకు గాను 470 మార్కులు సాధించి కళాశాల స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. వొకేషనల్ కోర్సుల్లో ఇంతటి భారీ మార్కులు సాధించడం పట్ల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తోంది.విజయానికి సూత్రం.. క్రమశిక్షణ...విద్యార్థినుల ప్రతిభ, నిరంతర కృషి మరియు క్రమశిక్షణే ఈ విజయానికి ప్రధాన కారణమని కళాశాల యాజమాన్యం పేర్కొంది. మహిళా విద్యాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఈ కళాశాల, వొకేషనల్ కోర్సుల్లో నాణ్యమైన శిక్షణ అందించడం వల్లే ఇటువంటి ఫలితాలు సాధ్యమయ్యాయని తల్లిదండ్రులు కొనియాడారు.అధ్యాపకుల అభినందనలువిద్యార్థినుల ఘనవిజయంపై కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం స్పందిస్తూ.. లక్ష్యం వైపు పట్టుదలతో శ్రమించి ఈ విజయాన్ని అందుకున్న విద్యార్థినులకు అభినందనలు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని ఆకాంక్షించారు. ఈ విద్యార్థినుల విజయం మిగిలిన వారందరికీ స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు.ఈ విజయంతో పట్టణంలో శ్రీ పద్మావతి మహిళా హిందూ జూనియర్ కళాశాల పేరు మరోసారి మారుమోగింది. ప్రతిభ చాటిన విద్యార్థినులకు పట్టణ ప్రముఖులు, స్థానికులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1220.cell:9502116677.

# పాదయాత్రను జయప్రదం చేయండి

## సిపిఐ నేత బాడిశ రాము.

**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు కుక్కునూరు మండలాల్లో వేలాది ఎకరాలకు సాగునీరు అందించే పెద్దవాగు ప్రాజెక్ట్ పునర్నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేస్తూ, ఈ నెల 17న సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి బాడిస రాము విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం పలు గ్రామాలలో పంచారు. పెద్దవాగు ప్రాజెక్ట్ కుకునూరు, వేలేరుపాడు మండలాల్లోని వేల మంది రైతులకు పట్టెడన్నం ప్రసాదించిన జల ప్రదాయిని అని అటువంటి ప్రాజెక్టును మరమ్మతులు చేపట్టకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరమన్నారు. 2024 సంవత్సరం జూలై 18వ తేదీన సంభవించిన వరద బీభత్సానికి ఆ ప్రాజెక్ట్ తెగిపోయి వేలాదిమంది గిరిజనులను నిరాశ్రయులను చేసిందన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం తెలంగాణలో ఉండగా ఆయకట్టు విస్తీర్ణం 85 శాతం ఆంధ్రాలో ఉందన్నారు. పెద్దవాగు పై ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి గిరిజనులకు సాగు, తాగునీటి అవసరాలు తీర్చాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 1970వ దశకంలో అనేక ఆందోళనలు ఫలితంగా 1977 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఆ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారన్నారు. ఈ ప్రాజెక్టు ఆయకట్టుగా 16,000 ఎకరాలలో ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతమైన అశ్వరావు పేట మండలంలో 2360 ఎకరాలు ఆయకట్టుగా, ఆంధ్రాలోని కుక్కునూరు ,వేలేరుపాడు మండలాలో 13640 ఎకరాలు ఆయకట్టు విస్తీర్ణం ఉందన్నారు . ఈ ప్రాజెక్టు సామర్థ్యానికి మించి 20 వేల ఎకరాలకు పైన సాగు నీరు, 25 గ్రామాలకు పైగా త్రాగునీరు అందిస్తున్న పటికి ప్రభుత్వానికి పట్టనట్లు ఉందన్నారు. రాష్ట్ర విభజన ప్రాజెక్టు ఉనికి కే ప్రమాదం తెచ్చిపెట్టిందన్నారు. ప్రాజెక్ట్ మెయింటెనెన్స్ కు ఏ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంమే ప్రాజెక్టు గండి పడటానికి ,గిరిజన రైతాంగం నష్టపోవడానికి ప్రధాన కారణమన్నారు. తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల ప్రభుత్వాలు ఒకరు పై ఒకరు వంతులు వేసుకోవటమే కానీ నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయకట్టు గిరిజన రైతాంగం సాగునీరు లేక తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రెండు పంటలతో



నిత్యం పచ్చగా కలకలలాడే ఏజెన్సీ ప్రాంతం అంతా నేడు ఎడారిగా మారిందన్నారు. ప్రాజెక్ట్ గండిపడిన తర్వాత దిగువ ప్రాంతంలోని గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటి పోవటంతో సాగునీటితో పాటు త్రాగునీటికి కూడా ఇబ్బందులు ఏర్పడినవి. 2025 సంవత్సరం మార్చి 17వ తేదీన మాజీ మంత్రి జలగం ప్రసాద్ రావు, ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి, రెండు ప్రభుత్వాలతో మాట్లాడి వ్యవసాయ సీజన్ ఆరంభానికి ముందే ప్రాజెక్ట్ పునర్నిర్మాణం పూర్తిచేసే బాధ్యత తీసుకుంటామని, వేలాదిమంది గిరిజనులకు హామీ ఇవ్వడం జరిగిందని, అదే సభలో సిపిఐ పార్టీ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో సిపిఐ నాయకత్వం ఎస్టీ కమిషన్ సభ్యులకు ప్రాజెక్టు పునర్నిర్మాణం చేపట్టాలని వినతిపత్రం సమర్పించారని తెలిపారు. ఆ విధంగా ప్రాజెక్ట్ పునర్నిర్మాణం చేసి గిరిజన రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ నాయకత్వం పలుసార్లు తాహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు, మంత్రులకు విన్నవించుకున్న ఫలితం శూన్యం. ప్రాజెక్ట్ నిర్మాణం ఆవశ్యకత తెలిపేందుకు, పాలకుల కళ్ళు తెరిపించేందుకు ఈనెల 17వ తేదీన సిపిఐ ఆధ్వర్యంలో పాదయాత్ర ద్వారా నిరసన చేపట్టామన్నారు. అప్పటికి పాలకులు కళ్ళు తెరవకపోతే చలో అమరావతి కార్యక్రమానికి పిలుపునివ్వడం జరుగుతుందని ఆ కరపత్రంలో సిపిఐ పేర్కొంది.ఈ పాదయాత్రలో కామ్రేడ్ గుజ్జుల ఈశ్వరయ్య, , అక్కినేని వనజ , సాబీర్ పాషా ,, పిట్టా ప్రసాద్, సన్నేపల్లి సాయిబాబు, కుక్కునూరు మండల కార్యదర్శి కొన్నె లక్ష్మయ్య, రాష్ట్ర జిల్లా నాయకులు, ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఆయుకట్టు రైతాంగం అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు.

## గ్రామాభివృద్ధికి గ్రామసభలే దారి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలంలోని సూరవరం, కొమ్మూరు గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ శిలారపు హేబేలు అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించబడినాయి. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, గ్రామస్థులతో కలిసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన గ్రామసభలో గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరంగా ప్రస్తావించారు. ముఖ్యంగా మంచినీటి సరఫరా లోపం, వీధి లైట్ల సమస్యలను ప్రస్తావించగా, వాటిని అత్యవసరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ హేబేలు పంచాయతీ కార్యదర్శికి సూచించారు. సమస్యల పరిష్కారంపై అధికారులు స్పందించడంతో గ్రామస్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

## పంచాయతీలలో ఫైనల్ ఓటర్ జాబితాల ప్రచురణ



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ ఆదేశాల మేరకు, ఏలూరు జిల్లా పంచాయతీ అధికారి ఆమోదంతో ఫైనల్ ఓటర్ జాబితాలను బుధవారం ఆగిరిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ప్రచురించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఈవో పి ఆర్ డి ఆనంద్ మాట్లాడుతూ, ప్రతి పంచాయతీ అభివృద్ధి అధికారి తమ తమ గ్రామ పంచాయతీల పరిధిలో ఓటర్ జాబితాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓటర్ జాబితాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే, సంబంధిత రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించి, పంచాయతీ కార్యాలయంలో ఉన్న వీఆర్వో లేదా బీఎల్ఓలను సంప్రదించాలని తెలిపారు. మండల పరిధిలోని చొప్పరమెట్ల, ఆగిరిపల్లి గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో ఓటర్ జాబితాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో అబ్దుల్ సలాం, ఈవోపీఆర్డీ ఆనంద్ బాబు, కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈ హెల్త్ సెంటర్ కి ఏమైంది బాబు?

- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు!
- మామూళ్ల జిల్లా అధికారులు ఇస్తే అన్ని సద్దుమణుగుతాయని ధీమా!
- అడమిల్లి హెల్త్ సెంటర్ బంద్.. ఎండలో మందుల ప్యాకెట్లు!

**ప్రజాభూమి ప్రతినిధి-కామవరపుకోట**

అడమిల్లి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ నిర్లక్ష్యానికి నిలయంగా మారింది. ఈ హెల్త్ సెంటర్ కి ఏమైంది బాబు అంటూ ప్రజలు మొత్తుకుంటున్నారు. ఓ పక్కనే మండే తీవ్రమైన ఎండలు. పై అధికారులకు మామూలు ఇస్తే ఏమైనా చేయుచున్నటువంటి ధీమా. బుధవారం ఉదయం 11:30 గంటలు దాటినా కేంద్రం తలుపులు తీయకపోవడంతో వైద్యం కోసం వచ్చిన రోగులు ఇబ్బందులు పడ్డారు. కనీసం సిబ్బంది కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెనుదిరి ఓగారు. కేంద్రం వెలుపల మందుల







నిల్వ ఉంచిన తీరు విస్మయానికి గురిచేస్తోంది. అత్యంత జాగ్రత్తగా దాచాల్సిన మందుల ప్యాకెట్లు, సిరంజీలు, ఇతర వైద్య సామాగ్రిని గాలికి, ఎండకు వదిలేశారు. వర్షానికి తడిసి, ఎండకు ఎండిన మందులు రోగులకు వికటించే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రం ఆవరణలో మందుల పెట్టెలు అస్తవ్యస్తంగా, కుప్పలుగా పడి ఉండటం అధికారుల పర్యవేక్షణ లోపాన్ని ఎత్తి చూపుతోంది. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, వెంటనే కేంద్రం సక్రమంగా పనిచేసేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు. కేంద్రం లోపల ఎలుకలు బెడద ఎక్కువగా ఉండడంతో బయటే ఉంచవలసిన పరిస్థితి ఉందని సిబ్బంది తెలుపుతున్నారు. ఎలుకలు కురికేసిన మందులను ఉద్యానికి ఉపయోగిస్తే మరింత ప్రాణాంతకంగా మారే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఈ హెల్త్ సెంటర్కు చికిత్స నిర్వయించి ప్రజలకు అందుబాటులో ఉంచాలని ముక్తకంఠంతో కోరుతున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ విశ్వ జూనియర్ కళాశాల విద్యార్థులు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఈ ఏడాదిలో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో బుధవారం విడుదలైన ఫలితాలలో పాలకొల్లు శ్రీ విశ్వ జూనియర్ కాలేజీ ప్రథమ సంవత్సరం విద్యార్థులు పాలకొల్లు పట్టణ స్థాయిలో వరుసగా ముచ్చర్ల దీపిక గౌరీ ఎం .పి .సి విభాగంలో 470 మార్కులకు గాను 467 మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా,466 మార్కులు సాధించిన వారు ముగ్గురు మరియు 465 పైన మార్కులు సాధించిన వారు 9 మంది, మరియు బై .పి .సి విభాగంలో మేడపాటి నేహా రెడ్డి 455 మార్కులకు గాను 451 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా,ఎం .ఈ .సి విభాగంలో చిత్రాడ రేణుక 500 మార్కులకు గాను 493 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అదే విధంగా ద్వితీయ సంవత్సరం ఫలితాలలో






కూడా ఎం .పి .సి విభాగంలో గుండు కృష్ణ లహరి 1000 మార్కులకు గాను 991 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా,985 మార్కులు సాధించిన వారు ఎనిమిది మంది మరియు బై .పి .సి విభాగంలో సలాది పూజా కృష్ణవేణి 1000 మార్కులకు గాను 988 మార్కులతో, ఎం .ఈ .సి విభాగంలో వేరుకొండ దాత్రి శ్రీ 965 మార్కులతో పట్టణంలో ప్రథమ స్థానంలో తమ ప్రతిభను ప్రదర్శించడం పై సంస్థ యాజమాన్యం హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ విశ్వ విద్యాసంస్థల చైర్మన్ కర్రి ధర్మరాజు , డైరెక్టర్ పేర్నిడి సూర్యనారాయణ , డీన్ రావిపాటి రాజాబాబు మరియు కళాశాలల ప్రిన్సిపాల్స్ గొట్టుముక్కల శ్రీనివాసరాజు ,ఏలూరి శేషగిరి రావు మరియు అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విజేతలకు శుభాభినందనలు తెలియజేశారు..

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో దయాల ప్రణీత ప్రతిభ

**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

బుధవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ తొలి ఏడాది ఫలితాల్లో ఆగిరిపల్లి మండలానికి చెందిన దయాల ప్రణీత 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి ప్రతిభ చూపింది. ఆమె వెలుగు ఏపీఎం దయాల రాజశేఖర్ కుమార్తె కాగా, శ్రీ చైతన్య కళాశాల ఆర్యాభవన్ బ్రాంచ్‌లో చదువుతోంది. గతంలో పదో తరగతిలో కూడా 593 మార్కులు సాధించింది. ఈ విజయంపై కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ సురేష్ అభినందించారు.





## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో కొత్త లైన్ల ఏర్పాటు పనుల నేపథ్యంలో గురువారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఉపకేంద్రం ఏఈ ఎం. రామారావు తెలిపారు. ఈ నిలిపివేత అడవి నెక్కలం, నెక్కలం గొల్లగూడెం, కనసానపల్లి, గోపాలపురం, ఎస్‌ఏ పేట, రాజవరం, నూగొండపల్లి, పిన్న మరెడ్డిపల్లి గ్రామాల్లో అమలులో ఉంటుందని పేర్కొన్నారు.

## మొక్కజొన్న వ్యాపారం మొత్తం రోడ్డు మీద

- ఆర్ అండ్ బి అధికారులు మామూలు వసూల్ లో బిజీ
- పోలీస్ అధికారులు చూసి చూడనట్టుగా ఉంటున్నారు
- అవును నిత్యం రోడ్ సేఫ్టీ గురించి చెప్తున్నారు తప్ప ఆక్రమణ గురించి పట్టించుకోరు
- ఎన్ని ప్రాణాలు పోయినా మాకేం సంబంధం లేదు

**ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట**

ప్రతినిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అధికారులు చలనం లేదు. ప్రజా ప్రతినిధులు పట్టించుకోరు. ఏ అధికారైన ఏ ప్రజా ప్రతినిధినైనా ఎవరికి వారి యమునా తీరందా ఉంది. కామవరపుకోట మండల కేంద్రంలోని ఆడమిల్లి సెంటర్ నుండి దేవులపల్లి అడ్డరోడ్డు వరకు అడ్డగోలుగా ఆక్రములు జరుగుతున్నాయి. యధా చేదుగా వ్యాపారం సాగిస్తున్నారు. వడ్లపల్లి గ్రామ ప్రాంతంలో ఏలూరు జంగారెడ్డిగూడెం బైపాస్ లోని డిగ్రీ కాలేజీ నుండి ప్రారంభమై తౌడ్ ఫ్యాక్టరీ వద్ద అనునిత్యం వందలాది లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. తౌడు ఫ్యాక్టరీలో కు ఏ సమయంలో లారీలు వస్తాయో ఏ సమయంలో బయటకు వెళతాయో తెలియని పరిస్థితి. దాని తప్పుకొని పర్లాంగ్ ప్రాంతంలో మొక్కజొన్న గింజల తయారు ఫ్యాక్టరీ ఉంది. ఈ సీజన్లో అయితే వందలాది లారీలు రోడ్డుపైనే తిష్ట వేస్తున్నాయి. దుమ్ము, దోగారా తో ప్రజలు ప్రాణాలు పోతున్నాయి. ఎదురుగా వచ్చే వాహనాలు తప్పించిపోయి అనునిత్యం ప్రమాదాలు జరుగుతూ ఉన్నాయి. ఆగి ఉన్న వాహనాలను కూడా ప్రమాదాలకు గురవుతున్నాయి. మెట్ట దిగు ప్రాంతంలో ఉండడంతో ఆ మలుపులు ఏం జరుగుతుందో ఎవరికి తెలియని పరిస్థితి. ఇక్కడే అనేక ప్రమాదాలు జరిగాయి. పలు ప్రాణాలు గాల్లో కలిసి అయినా పట్టించుకున్న



పాపాలు పోలేదు. ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు అనేకమంది ప్రమాదాలకు గురయ్యారు. పోలీసులు మాత్రం అప్పుడప్పుడు నాలుగు డ్రమ్ములు పెట్టి మామ అంటున్నారే తప్ప ప్రమాదానికి కారణమైన వారి పైన చర్యలు శూన్యం.కొత్తూరు మార్కెట్ యార్డ్ రోడ్డు పక్కన మొక్కజొన్న లారీలు వరుసగా నిలిపి ఉంచుతున్నారు. దీంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు తప్పుకోవటానికి ఇబ్బంది అవుతుంది అలాగే వడ్లపల్లి అడ్డరోడ్డు వద్ద కూడా ఇదే పరిస్థితి నిన్న సూర్యనారాయణ గారి అబ్బాయి సురేష్ సైతం యాక్సిడెంట్ కు గురయ్యారు రోడ్డు పక్కన ఇలా మొక్కజొన్న లోడు వాహనాలు ఉంచడం ప్రయాణికులకు చాలా ఇబ్బందిగా మారింది. రహదారి బంగ్లాలో, రోడ్డుపైన కూడా మొక్కజొన్నలు అన్లోడ్ చేసి ఉంచడం, లోడ్ చేయడం యధావిధిగా కొనసాగుతూనే ఉంది. అక్కడి నుంచి చెక్ పోస్ట్ కి వచ్చేటప్పటికి వాహనదారులకు తల ప్రాణం తోక్కు వస్తుంది. రావికంపాడు అడ్డరోడ్డు వద్దవే బ్రిడ్జికి ఇరువైపులా మొక్కజొన్న లోడులు పొందుడులతో ప్రమాదాలు ఎక్కువయ్యాయి. సంబంధిత శాఖలకు మామూలు అందిస్తే అన్ని యద విధిగా జరుగుతాయి. మామూలు మత్తు వదిలి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ ప్రాంతపు ప్రజలు కోరుతున్నారు.

## మెరుగైన ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



2024 25 విద్యా సంవత్సరం, ఇంటర్మీడియట్ మొదటి రెండవ సంవత్సర పరీక్షా ఫలితాలలో బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెరుగైన ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.కుసుమ తెలిపారు. స్థానిక పత్రికలకు బుధవారం ఇంటర్మీడియట్ ఫలితాలపై విడుదల చేసిన ఒక పత్రిక ప్రకటనలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ జనరల్ కోర్సులలో 68 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 40 మంది విద్యార్థులు(59 శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ కోర్సులలో 80 మంది విద్యార్థులు హాజరు కాగా 73 మంది( 86% ) ఉత్తీర్ణత పొందారని, ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సులకు 96 మంది విద్యార్థులు హాజరు కాగా 63 మంది ( 66 శాతం ), ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ కోర్సులకు 72 మంది హాజరు కాగా 66 మంది( 92 శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో వట్లూరు గురుకులం విజయభేరి

**ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు.**





పి.ఎమ్. శ్రీ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం జూనియర్ కళాశాల, వట్లూరు విద్యార్థులు విజయభేరి మోగించారు.ఎం పీ సీ మొదటి సంవత్సరం ఫలితాలలో 40 మంది విద్యార్థులకు 38 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 98%. జె. కుసుమాకు విద్యార్థి 470 మార్కులకు 464 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. జి.సుష్మ కు విద్యార్థి 452 మార్కులతో ద్వితీయ స్థానం, ఆర్.మానసకు విద్యార్థి 449 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. బై పీ సీ సంవత్సరం ఫలితాల్లో 34 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైతే 34 మంది విజయం సాధించారు ఉత్తీర్ణత శాతం 100%. యు. అనూష కు విద్యార్థి 455 మార్కులకు 443 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. పి. నవీనకు విద్యార్థి 440 మార్కులు తో ద్వితీయ స్థానం, కె.సుజనికు 438 మార్కులుతో తృతీయ స్థానం సాధించారు. బై పీ సీ ద్వితీయ సంవత్సరంలో 35 మందికి 34 మంది విజయం సాధించారు. ఉత్తీర్ణ తా శాతం 99%. ఫలితా ల్లో 1000 మార్కులకుగాను 967 మార్కులతో పి.లీనా ప్రథమ స్థానంలో నిలిచింది. 960 మార్కులుతో సిహెచ్. స్వాతి ద్వితీయ స్థానం 959 మార్కులతో యు.తేజస్వి తృతీయ స్థానం లో నిలిచారు. ఎం పీ సీ. ద్వితీయ సంవత్సరంలో 36 మంది విద్యార్థులకు 36 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 100%. కే.షర్మిల కు 1000 మార్కులకు 950 మార్కులు సాధిం చి ప్రథమ స్థానంలో నిలిచింది. పి.రామశరణ్య కు 936 మార్కులతో ద్వితీయ స్థానం జి నక్షత్రా కు 935 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులను ప్రిన్సిపల్ దాసరి మేరీ ఝాన్సీ రాణి అభినందించారు.

## చందనోత్సవ విజయవంతానికి అంకితభావంతో పనిచేయాలి

**తుది విడత సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**

**సెక్టార్ అధికారులు సమన్వయంతో.. సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచన**

**ప్రయివేటు వాహనాలను అనుమతించం.. ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతిస్తాం : సీపీ**





**ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం**

సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక చందనోత్సవ వేడుకను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగు హాలులో నిర్వహించిన తుది విడత సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఉత్సవ ప్రాంతాన్ని మొత్తం 12 సెక్టార్లుగా విభజించి, ప్రతి సెక్టార్‌కు దేవస్థానం, రెవెన్యూ, పోలీస్ శాఖల నుంచి ముగ్గురు సీనియర్ అధికారులను ఇన్‌ఛార్జ్‌లుగా నియమించినట్లు తెలిపారు. వీరు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ సమన్వయంతో పని చేసి, తక్షణ నిర్ణయాలు తీసుకుంటూ పరిస్థితులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్‌ల నిర్వహణ అత్యంత కీలకమని పేర్కొన్నారు. కొండ దిగువన ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి భక్తుల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైతే హోల్డింగ్ ఏరియాలను వినియోగించాలని సూచించారు. ఆర్టీసీ బస్సుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేసి పరిష్కరించాలని ఆదేశించారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాలను పకడ్బందీగా కల్పించాలని ఆదేశించారు. డ్యూటీలో ఉన్న అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని, కమ్యూనికేషన్ లోపాలు తలెత్తిన పక్షంలో ప్రత్యక్షంగా సమన్వయం చేసుకునే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో సెక్టార్ అధికారులుగా పనిచేసిన అనుభవాన్ని ఈ ఉత్సవాల్లో వినియోగించాలన్నారు. చందనోత్సవం రోజున సుమారు 2 లక్షల మంది భక్తులు విచ్చేసే అవకాశమున్నందున, ప్రతి భక్తుడు ప్రశాంతంగా స్వామివారి దర్శనం పొందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, దేవస్థానం అధికారులు బృంద స్ఫూర్తితో పని చేయాలని సూచించారు. ప్రతి టెక్కెట్టూ క్యూ.ఆర్. కోడ్ ద్వారా స్కాన్ చేయాలని, డూప్లికేట్ లేకుండా చూడాలని చెప్పారు. క్యూలైన్ల నిర్వహణ పక్కాగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. టికెట్లను బ్యాంకులు లేదా ఆన్లైన్ ద్వారానే కొనుగోలు చేయాలని, నకిలీవి తెచ్చినా.. కొనుగోలు చేసినా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారు.

ఒక పాస్ పై ఒక వాహనాన్నే అనుమతించేలా నిబంధనలు అమలు చేస్తామని, దీనికి అందరూ సహకరించాలని పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ పేర్కొన్నారు. వి.ఐ.పి.ల జాబితాను ముందుగానే సిద్ధం చేసి వారికి నిబంధనలను స్పష్టంగా తెలియజేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దర్శనానికి ఒక్క వి.ఐ.పి.తో పాటు గరిష్ఠంగా ఆరుగురు సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుందని, దీనికి మించి అనుమతించబోమని స్పష్టం చేశారు. పాస్ ఉన్న వాహనానికి మించి ఎవరైనా వస్తే దేవదాయ శాఖ ప్రత్యేక వాహనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రయివేటు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, స్పష్టమైన కమ్యూనికేషన్ ద్వారా నియంత్రణ చర్యలు అమలు చేయాలన్నారు. నిబంధనల అమలులో పోలీస్ యంత్రాంగం, దేవదాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో సమన్వయం వహించాలని సూచించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీసీపీలు మేరీ ప్రశాంతి, మణికంఠ, డీఆర్వో ఎం. విశ్వేశ్వర నాయుడు, దేవస్థానం ఈవో జె. వెంకటరావు, ఆర్డీవోలు సంగీత్ మాధుర్, శేషశైలజ, ఇతర విభాగాల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు..!

